నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
శుక్రవారం | 13 డిసెంబర్ 2024 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 52
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi










ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
సత్యమేవ జయతే






## స్వర్ణాంధ్ర@2047
**సంపన్నమైన, ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన ఆంధ్ర**

# పది సూత్రాలు ఒక విజన్

## స్వర్ణాంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తు
## ఆవిష్కరణలో మాతో చేరండి



- పేదరిక నిర్మూలన
- ఉపాధి కల్పన
- నైపుణ్యం & మానవ వనరుల అభివృద్ధి
- ఇంటింటికీ నీటి భద్రత
- రైతు – వ్యవసాయ సాంకేతికత
- ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్)
- శక్తి మరియు ఇంధనాల వ్యయ నియంత్రణ
- అన్ని రంగాలలో పరిపూర్ణ ఉత్పాదన
- సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర
- అన్ని దశలలో సమగ్ర సాంకేతికత

**తేదీ : 13-12-2024**
**వేదిక : ఇందిరా గాంధీ స్టేడియం, విజయవాడ**

# అందుబాటులోకి రాజమండ్రి-ఢిల్లీ ఎయిర్ లైన్స్



● బుధవారం నుంచి ప్రారంభమైన సర్వీసులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాజమండ్రి నుంచి ఢిల్లీకి వెళ్లాలనుకునే వారికి గుడ్ న్యూస్. ఇండిగో ఎయిర్ లైన్స్ ఇకాక రాజమండ్రి నుంచి ఢిల్లీకి డైరెక్ట్ విమాన సర్వీసును ప్రారంభించింది. రాజమండ్రి మధురపూడి ఎయిర్ పోర్టు నుంచి ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఎయిర్ పోర్టుకు ఇకపై నేరుగా విమానాలు నడవబోతున్నాయి. ఇక నేటి ఉదయం ఢిల్లీ నుంచి రాజమండ్రికి వచ్చిన మొదటి ఇండిగో డైరెక్ట్ ఫ్లైట్ లో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీ పురందేశ్వరి వేంచేశారు. రన్‌వే పై ల్యాండ్ అయిన ఇండిగో ఎయిర్ బస్‌కు వాటర్ కెనాల్స్‌తో సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం రాజమండ్రి నుంచి ఢిల్లీ డైరెక్ట్ ఫ్లైట్ ఇక్కడి నుంచి బయలుదేరి వెళ్లింది. కాగా రోజూ రెండు సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి.. ఉదయం తొమ్మిది గంటలకు, రాత్రి 7 గంటలకు ఈ విమానాలు రాజమండ్రి విమానాశ్రయం నుంచి బయలుదేరనున్నాయి.. రాజమండ్రి నుంచి ఢిల్లీకి టికెట్ ధర రూ. 5500గా నిర్ణయించారు. ఇదిలా ఉంటే రాజమండ్రి ఎంపీగా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరి కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సహకారంతో ఇండిగో సంస్థతో మాట్లాడి ఈ డైరెక్ట్ సర్వీస్ ను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో ప్రస్తుతం రాజమండ్రి నుంచి ఢిల్లీ వెళ్లాలంటే విశాఖ, విజయవాడకో వెళ్లి ఎక్కుతున్న వారంతా ఇకపై నగరం నుంచే రాకపోకలు సాగించనున్నారు.

## రెవెన్యూ వ్యవస్థల పట్ల ప్రజల్లో
# నమ్మకాన్ని పునర్నిర్మించాలి




● అన్ని వ్యవస్థలను గాడిన పెట్టడం ఒక ఎత్తు.. రెవెన్యూ శాఖను గాడిలో పెట్టడం మరో ఎత్తు ● గత ప్రభుత్వంలో భూ అక్రమాలు అనేకం జరిగాయి.. వాటన్నింటినీ సరిచేయాలి ● దీన్ని నేను సైతం ఛాలెంజ్‌గా తీసుకుంటున్నా ● జిల్లా కలెక్టరు, ఎస్పీ, ఆర్డీఓ, డీఎస్పీలతో టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేస్తాం ● గత పాలకులు చేసిన తప్పులు సరిచేయడానికి రూ.37 కోట్లు ప్రజాధనం ఖర్చు చేశాం ● తప్పు చేస్తే శిక్ష తప్పదనే భయం వచ్చేలా అధికారులు పని చేయాలి ● కలెక్టర్లకు సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రెవెన్యూ వ్యవస్థల పట్ల ప్రజల్లో మళ్లీ నమ్మకాన్ని పునర్ నిర్మించాలని జిల్లా కలెక్టర్లకు, అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. కలెక్టర్ల సదస్సులో రెవెన్యూ శాఖపై ఇచ్చిన ప్రజెంటేషన్ పై ఆయన స్పందిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని, ఇప్పుడు ప్రభుత్వం వ్యవస్థలన్నింటినీ గాడిలో పెడుతూ వస్తున్నామని చెప్పారు. అయితే అన్ని వ్యవస్థలను గాడిన పెట్టడం ఒక ఎత్తు అయితే, ఒక్క రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టడం మరో ఎత్తని అన్నారు. ప్రభుత్వంలో అత్యంత కీలకమైన శాఖ రెవెన్యూ శాఖ అని అలాంటి శాఖలో జరిగిన తప్పులు, అవకతవకలు అన్నీ ఇన్నీ కావని అన్నారు. పాలకులు వస్తుంటారు, వెళుతుంటారు. కానీ భూమి, ప్రజల ఆస్తి శాశ్వతమని, అది వారి భవిష్యత్తు తరాలకు కూడా ఆధారమన్నారు. అలాంటి భూమి పత్రాలపై, సర్వే రాళ్లపై గత ప్రభుత్వ పాలకుడు బొమ్మలు వేసుకున్నారన్నారు. వాటిని తొలగించడానికి ఇప్పుడు ప్రజలు పన్నులు రూపంలో చెల్లించిన ప్రజాధనం రూ.37 కోట్లు ఖర్చు చేయాల్సి వచ్చిందన్నారు .ఫ్రీ హోల్డ్ భూములను కాజేశారు. ఎన్ఆర్ఐ లకు వారి తల్లిదండ్రులు ఇచ్చిన ఆస్తులు కూడా కాజేశారు. వారిని భయభ్రాంతులకు గురి చేశారు. లోపభూయిష్టమైన ల్యాండ్ టైట్లింగ్ యాక్టు తెచ్చి పట్టాదారు పాసు పుస్తకాలపై వాళ్ల బొమ్మలు వేసుకున్నారు. ఇప్పుడు మనం వీటన్నిటినీ చక్కదిద్ది, భూమిని పోగొట్టుకున్న అభాగ్యులకు న్యాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రభుత్వానికి వచ్చిన ఫిర్యాదుల్లో దాదాపు 70 శాతం ఫిర్యాదులు రెవెన్యూ శాఖకు సంబంధించినవే ఉన్నాయన్నారు. ప్రధానంగా కడప, తిరుపతి, ప్రకాశం, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అక్రమాలు ఎక్కువగా జరిగాయని తెలిపారు. ఇప్పుడు ఈ తప్పులన్నీ సరిచేసి తప్పు చేసినవారికి చట్ట ప్రకారం శిక్షపడేలా చేయాలని, బాధితుల్లో ఒక నమ్మకం కల్పించాలన్నారు.

పోలీసులకు అందుతున్న ఫిర్యాదుల్లో సైతం 50 శాతం ఫిర్యాదులు రెవెన్యూ విభాగానికి సంబంధించినవే ఉన్నాయని, వీటిని పరిష్కరించడానికి జిల్లా కలెక్టరు, ఎస్పీ, ఆర్డీఓ, డీఎస్పీ లతో ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి పరిష్కరించాలన్నారు. రికార్డులన్నీ పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ వ్యవస్థ అత్యుత్తమమైందని, బ్రిటిష వారు ఎంతో పగడ్బంధీగా ఈ వ్యవస్థను నిర్వహించారని సీఎం తెలిపారు. అలాంటి ఈ వ్యవస్థపై మనం మళ్లీ నమ్మకాన్ని రీబిల్డ్ చేయాలన్నారు. రెవెన్యూ సమస్యలు, వచ్చిన ఫిర్యాదులపై ఒక కాలపరిమితి పెట్టుకుని అధికారులు ఒక లాజికల్ ముగింపుకు రావాలన్నారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును విచారించి అందులో వాస్తవాన్ని నిర్ధారించాలన్నారు. కట్టుదిట్టమైన చట్టాలు తెచ్చాం, వాటిని సమర్థంగా వినియోగించుకుని తప్పు చేసిన వారికి శిక్ష తప్పదనే భావన కల్పించి భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి తప్పు చేయకుండా భయపడేలా చేయాలన్నారు. అంతిమంగా బాధితులకు న్యాయం జరిగేలా చూడలన్నారు.

**మీ శక్తి ఏంటో చూపించండి:ఆర్పీ సిసోడియా :** రెవెన్యూ శాఖ పట్ల ప్రజల్లో సన్నగిల్లిన నమ్మకాన్ని మళ్లీ నిలబెట్టడానికి రెవెన్యూ సదస్సులు ఒక మంచి అవకాశమని, రెవెన్యూ, సీసీఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా అన్నారు. రెవెన్యూ శాఖపై ఆయన కలెక్టర్ల సదససులో మాట్లాడారు. రెవెన్యూ శాఖకు వచ్చిన ప్రతి ఫిర్యాదును కలెక్టర్లు పరిష్కరించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్లకు విశేష అధికారాలున్నాయని, ఆ అధికారాలకు ఉన్న పవర్ ఏంటో చూపించాల్సిన తరుణం వచ్చిందన్నారు.

హనుమంతుడి శక్తి ఏంటో హనుమంతుడికి తెలీదన్నట్లు చాలా మంది కలెక్టర్లకు తాము ఎంత శక్తిమంతులో తెలీదనే రీతిలో ఉన్నారని చమత్కరించారు. తల్లిదండ్రుల నుంచి భూములు రాయించుకుని వీధుల్లో వదిలేసిన బిడ్డలను విచారించి వారిని నెల రోజుల జైల్లో పెట్టగల అధికారం కూడా కేంద్ర ప్రభుత్వం కల్పించిందని గుర్తుచేశారు. ఇలాంటి చట్టాలను అధికారులు సమర్థంగా వినియోగిస్తే వీధుల్లో అనాధలుగా తిరిగే తల్లిదండ్రులు కనిపించరని అన్నారు.

**డిజిటల్ లాక్ వేరొకరికి ఇవ్వొద్దు...**

జిల్లాల్లో ఎమ్మార్వోలు ఎవ్వరూ కూడా తమ డిజిటల్ లాకర్ ఇంకెవరికీ ఇవ్వకూడదని స్పష్టం చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఎమ్మార్వోలు తమ డిజిటల్ కీ ని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చి వారిపైన ఆధారపడి పనిచేయించిన దాఖలాలు ఉన్నాయని చెప్పారు. అలా ఎవరైనా చేస్తే వారికి కఠిన శిక్ష తప్పదన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్లు పరిశీలన జరపాలన్నారు. అన్ని ఎమ్మార్వో, ఆర్డీఓ కార్యాలయాల వద్ద సర్వేలియన్స్ కెమెరాలు పెట్టామన్నారు. జిల్లా కలెక్టర్లు ఫేస్ ఆఫ్ ది గవర్నమెంటు లాంటి వారని కలెక్టర్లు ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. మీ అధికారాలన్నీ ఉపయోగించి మళ్లీ రెవెన్యూ శాఖ ప్రతిష్ఠకు ప్రాణం పోయాలని కలెక్టర్లను కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత

● ప్రజల ఆశలను, ఆకాంక్షలను తీర్చేందుకు కృషి చేస్తున్నాం
● ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం
● 'రాష్ట్రమే ఫస్ట్... ప్రజలే ఫైనల్' నినాదంతో ముందుకు వెళుతున్నాం




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆరు నెలల పాలనలో అనేక అడుగులు వేశామని, ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరుస్తున్నామని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. "రాష్ట్ర ప్రజల బలమైన కోరికతో ఆవిర్భవించిన ప్రజా ప్రభుత్వ పాలనలో ఆరు నెలలు గడిచింది. విధ్వంసంలో, సంక్షోభంలో, అభద్రతలో గడిపిన ఐదేళ్ల కాలాన్ని ఒక పీడకలగా భావించి తమ అభివృద్ధి కోసం, తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారు.. బాధ్యతలు చేపట్టిన తొలి క్షణం నుంచి ప్రజల ఆశలను, ఆకాంక్షలను తీర్చేందుకు నేను, నా మంత్రివర్గ సహచరులు కృషి చేస్తున్నాం.. ఈ ఆరు నెలల్లో గాడి తప్పిన వ్యవస్థల్ని సరిదిద్దాం. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టాం. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సుపరిపాలనతో వేగవంతమైన నిర్ణయాలతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాం.. 'రాష్ట్రమే ఫస్ట్... ప్రజలే ఫైనల్' అనే నినాదంతో ప్రతిక్షణం ప్రజలకు మంచి చేసేందుకు పనిచేస్తున్నాం.. చేయాల్సింది ఎంతో ఉందనే విషయం గుర్తెరిగి.. ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం.. మా ఆశయాలు, భాగస్వాములతో... స్వర్ణాంధ్ర - 2047 విజన్‌తో ఆంధ్రప్రదేశ్‌ను నెంబర్ 1 గా నిలబెడతాం.." అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. కాగా వెలగపూడి సచివాలయంలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండో రోజు గురువారం ప్రారంభమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 26 జిల్లాల కలెక్టర్లు, 40 శాఖల అధిపతులతో ఈ సమావేశం జరుగుతోంది. ఈ సందర్భంగా పీపంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణపేదరిక నిర్మూలన శాఖలపై ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషన్ కుమార్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పెన్షన్‌లు అర్హత లేనివారికి వస్తున్నాయనే ఫిర్యాదులు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నిర్వహించిన సర్వేలో ప్రతీ పదివేలకూ 500 మంది వరకూ అనర్హులని తేలినట్టు శశిభూషన్ కుమార్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నికలకు ముందు 6 లక్షల మందికి హడావుడిగా పెన్షన్లు ఇచ్చారని... ఇందులో చాలా మంది అనర్హులే ఉన్నారని వ్యాఖ్యానించిన మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

**కలెక్టర్లపై సీఎం ఆగ్రహం :** గ్రామీణ ఉపాధి హామీ పథకం డిమాండ్‌కు అనుగుణంగా నిర్వహించాల్సిన కార్యక్రమం అని పేర్కొన్నారు. వందరోజులు పనిదినాలను సరిగా నిర్వహిస్తే మెటీరియల్ కాంపోనెంట్ వస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. పని దినాలు, మెటీరియల్ కాంపోనెంట్‌ను పూర్తి చేయలేక పోతున్నారని సీఎం వ్యాఖ్యానించారు. పల్లె పండుగలో 14.8 పర్సెంట్ మాత్రమే పనులు చేశారని ఇంకా నెలన్నర సమయం మాత్రమే ఉందన్నారు. అల్లూరి జిల్లాలో 54 శాతం పూర్తైతే మరో జిల్లాలో 1.6 శాతం మాత్రమే పనులు జరగటంపై చంద్రబాబు ప్రశ్నించారు. పని పూర్తైన వెంటనే బిల్లులు ఎందుకు చెల్లించటం లేదని అడిగారు. కలెక్టర్‌లు ఎందుకు నిర్లిప్తంగా ఉంటున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ల వద్ద ఉపాధి హామీ డబ్బులు ఉన్నా బిల్లులు ఎందుకు చెల్లించటం లేదని ఆగ్రహించారు. జలజీవన్ మిషన్‌ను గత ప్రభుత్వం మొత్తం దెబ్బ తీసిందని వ్యాఖ్యలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం తిరిగి ప్రారంభించామన్నారు. గ్రామాల్లో కనీసమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉందన్నారు.

## ఏపి మోడల్ విద్యావ్యవస్థకు
# అధికారులు నడుం బిగించాలి



● జీరో డ్రాపవుట్స్, ఎన్ రోల్ మెంట్‌పై దృష్టి సారించాలి ● మధ్యాహ్న భోజనం, హాస్టల్ మెస్ నాణ్యతకు చర్యలు తీసుకోండి ● కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి లోకేష్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: గత అయిదేళ్లలో విద్యారంగాన్ని పట్టించుకోలేదు...రాబోయే 5ఏళ్లలో మౌలిక సదుపాయాలు, ఫలితాలపై దృష్టిసారించి ఎపి మోడల్ విద్యావ్యవస్థ రూపకల్పనకు అధికారులంతా నడుంబిగించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సచివాలయంలో కలెక్టర్ల సమావేశంలో మానవవనరుల శాఖపై సమీక్షలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ రోల్ మెంట్ పెరగాలి... జీరో డ్రాపవుట్స్ ప్రభుత్వ లక్ష్యం.ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు, ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు, పారదర్శకమైన విధానాలతో మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలి. మౌలిక సదుపాయాలు, ఎకడమిక్ పెర్ఫార్మెన్స్ ను పొందుపరుస్తూ జిల్లాలవారీగా ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డులను అందజేస్తున్నాం. రాబోయే వందరోజుల యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా అధికారులు దృష్టిసారించాలి.

ముఖ్యంగా జిల్లా కలెక్టర్లు చిన్నారులకు అందించే మధ్యాహ్న భోజనంపై దృష్టి సారించాలి. పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారం అందజేసేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇందుకోసం లోకల్ మెనూతో మధ్యాహ్న భోజనం అందించే వెసలుబాటును కలెక్టర్లకు కల్పించాం. ఉన్నత విద్యలో కూడా హాస్టల్, భోజన సౌకర్యాలపై దృష్టిపెట్టాలి. ఇటీవల కాలంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. హాస్టళ్లలో శానిటేషన్ నిర్వహణ, కనీస మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. ఇందుకోసం ప్రతివారం విద్యార్థులనుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునే విధానాన్ని చేపట్టాం. ఫీడ్ బ్యాక్ ఆధారంగా మెస్, సౌకర్యాల మెరుగుదలకు చర్యలు చేపట్టాలి. పాఠశాలలు, కళాశాలల్లో మత్తుపదార్థాల నివారణకు డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో పెద్దఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నాం.

అన్ని స్కూళ్లు, కాలేజిల్లో ఈగల్ టీమ్స్, క్లబ్స్ ఏర్పాటుచేసి పెద్దఎత్తున విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలి. కెజి టు పిజి కరిక్యులమ్ ప్రక్షాళనను చర్యలు చేపడుతున్నాం. అపార్ ఐడి విషయంలో కొన్ని సమస్యలు తలెత్తాయి. దీనివల్ల తల్లిదండ్రుల ఇబ్బంది పడ్డారు. సాంకేతిక సమస్యలు అధిగమించి పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులంతా కృషిచేయాలని మంత్రి లోకేష్ కోరారు.

## ఏపీ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు

● ట్రాఫిక్ చలాన్ కట్టకపోతే ఇళ్లకు విద్యుత్, నీళ్ల సరఫరా ఆపేయాలని ఆదేశాలు
● హెల్మెట్ ధరించక పోవడం వల్ల మూడు నెలల్లో 667 మంది మృతి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వాహనదారుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఏపీ హైకోర్టు ఆదేశించింది. ముఖ్యంగా ట్రాఫిక్ చలాన్ కట్టకపోతే ఇళ్లకు విద్యుత్, నీళ్ల సరఫరా ఆపేయాలని ఆదేశాలు హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఏపీ నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాల డ్రైవర్లు తెలంగాణ సరిహద్దుకు వెళ్లగానే సీట్ బెల్ట్ పెట్టుకుంటున్నారని వ్యాఖ్యలు చేసింది. పోలీసులు, అధికారులు కఠినంగా వ్యవహరించడం లేదని నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏపీలో హెల్మెట్ ధరించక పోవడం వల్ల మూడు నెలల్లో 667 మంది మృత్యువాత పడ్డారని.. నిబంధనలు సరిగ్గా అమలు చేయకపోవడం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయని దాఖలైన పిటిషన్‌పై విచారణ చేస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది.

# వికసిత్ భారత్ ఆకాంక్షకు జమిలి ఎన్నికల బిల్లు నిదర్శనం

● జమిలి ఎన్నికల బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదంపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హర్షం ● నిరంతర అభివృద్ధిని ఆకాంక్షించే భారత్ చేసిన ప్రకటన ఇది ● పెద్ద సంస్కరణల గురించి ఆలోచించే ప్రధాని ధైర్యానికి చిహ్నం ● ఏడాది పొడవునా ఎన్నికలతో భారీ వ్యయం, అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం ● ఒక దేశం-ఒకే ఎన్నికలు ● ఎక్స్‌లో మంత్రి సత్యకుమార్ యాదవ్ ట్వీట్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: జమిలి ఎన్నికల బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదించడం నిరంతర అభివృద్ధిని ఆకాంక్షించే భారత్ తరపున వచ్చిన ప్రధాన ప్రకటనగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభివర్ణించారు. ఇదొక చారిత్రక బిల్లు అని, చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. జమిలి ఎన్నికల కోసం మరో ముందడుగు వేస్తూ, 'ఒక దేశం-ఒకే ఎన్నికలు' బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదించడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. మన దేశం విదేశీ పరిపాలన నుంచి స్వాతంత్ర్యం పొందిన వందేళ్ల సందర్భాన్ని ఘనంగా జరుపుకునేందుకు నిర్ణయించిన తరుణంలో వచ్చిన ఇలాంటి ప్రకటన భారత అభివృద్ధి ఆకాంక్షను ఘనంగా చాటుతుందన్నారు. బిల్లు రూపకల్పనకు స్ఫూర్తిగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీని సత్యకుమార్ యాదవ్ ప్రశంసలతో ముంచెత్తారు. ఈ చారిత్రాత్మక బిల్లు అభివృద్ధికి నిలువెత్తు రూపంగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతకు గుర్తు అని వివరించారు. భారతదేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లే భారీ సంస్కరణల గురించి ఆలోచించే ప్రధాని మోదీ ధైర్యం ఈ బిల్లులో స్పష్టంగా కనబడుతోందని సత్యకుమార్ మెచ్చుకున్నారు. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలు, స్థానిక సంస్థలకు దేశవ్యాప్తంగా ఏడాది పొడవునా ఎన్నికలు జరుగుతుండడం వల్ల భారీ వ్యయం కావడంతో పాటు, అభివృద్ధి ప్రయత్నాలపైనా ప్రతికూల ప్రభావం పడుతోందని వివరించారు.

'ఒక దేశం–ఒకే ఎన్నికల' సంకల్పం మన దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చడానికి 145 కోట్ల మంది భారతీయులను ఐక్యంగా ఉంచుతుందని మంత్రి చెప్పారు. ఎన్నికల ప్రక్రియను క్రమబద్ధీకరించడం వల్ల దేశ నిర్మాణం కోసం ప్రజల ఉత్పాదక శక్తి పెరుగుతుందని వెల్లడిస్తూ మంత్రి వేదికగా ట్వీట్ చేశారు. జై హో మోదీ– జై హో ఇండియా అని ట్వీట్‌లో నినదించిన సత్యకుమార్ యాదవ్, మోదీ అంటే 'మేకింగ్ ఆఫ్ డెవలప్డ్ ఇండియా' అని వివరించారు. గురువారం, ఒక దేశం–ఒకే ఎన్నికలు' బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఈ బిల్లు ఆమోదం పొందుతుందని భావిస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.



## సరస్వతి భూములు స్వాధీనం

● మొత్తం 17.69 ఎకరాల భూమి ప్రభుత్వ స్వాధీనం
● కూటమి ప్రభుత్వం షాక్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు కూటమి ప్రభుత్వం బిగ్ షాక్ ఇచ్చింది. సరస్వతి పవర్ అసైన్డ్ భూములను వెనక్కి తీసుకుంటూ ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. మాచవరం మండలంలోని 17.69 ఎకరాల భూములను వెనక్కి తీసుకుంటున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది.

**అసలేం జరిగిందంటే :** ఇటీవల వైఎస్ జగన్, ఆయన సోదరి షర్మిల, తల్లి విజయమ్మ ఆస్తుల వివాదం కోర్టుకు చేరింది. దాంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు అధికారులు జగన్ తాలూకు మాచవరానికి చెందిన సరస్వతి పవర్ అసైన్డ్ భూములను పరిశీలించారు. ఈ సంస్థకు చెందిన భూములపై ఆరా తీయాల్సిందిగా అధికారులను పవన్ ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు అధికారులు ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ రికార్డులను అధికారులు చెక్ చేశారు. మాచవరం ఎంఆర్ఓ క్షమారాణి, వీఆర్ఓ అఖిల్, ఆర్ఐ కోటేశ్వరరావు, సర్వేయర్ సాల్మన్ రాజు, దాచేపల్లి అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి కే విజయలక్ష్మి, బీట్ ఆఫీసర్లు వెంకటేశ్వర్లు, మనోజ్.. సరస్వతి సిమెంట్, పవర్ భూములను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. ఆ నివేదిక ఆధారంగా మాచవరం మండలంలోని 17.69 ఎకరాల భూములను వెనక్కి తీసుకుంటున్నట్లు సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది.

# శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి నిధులివ్వండి



**కేంద్ర మంత్రికి విజయవాడ ఎంపీ వినతి**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: అమరావతి రాజధాని ప్రాంతంలోని అతిపెద్ద, ప్రాచీన దేవాలయం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి ప్రసాద్ పథకం కింద రూ.100 కోట్లు మంజూరు విషయంపై కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆయన నివాసంలో గురువారం కలిశారు. కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ కి ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించడంతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుకరించారు. అనంతరం కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ తో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అభివృద్ధి అంశంపై మరోసారి చర్చించారు. ఈ దేవాలయం అభివృద్ధి కోసం ప్రసాద్ పథకం కింద రూ.100 కోట్లు విడుదల చేయాలని ఆగస్టులో చేసిన విజ్ఞప్తిపై త్వరితగతిన చర్యలు తీసుకుని..ఆ నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరారు. అలాగే ఆంధ్రప్రదేశ్ లో రెండవ అతిపెద్ద దేవాలయంగా ప్రసిద్ధి గాంచిన విజయవాడలోని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంకు అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తుల తాకిడి బాగా పెరిగిందని, అందుకోసం ప్రసాద్ పథకం కింద రూ.100కోట్లు మంజూరు చేయిస్తే భవిష్యత్తు కాలంలో భక్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని వారి అవసరాలు తీర్చే విధంగా మెరుగైన సౌకర్యాలు, సదుపాయాలు కల్పించడంతో పాటు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. ఈ మేరకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ సానుకూలంగా స్పందించటమే కాకుండా సంబంధిత అధికారులకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీచేశారు.

## డ్రోన్, మ్యారిటైమ్ పాలసీలకు కేంద్రం ప్రశంస

● పోర్టుల ఏర్పాటుకు అవసరమైన భూ సేకరణకు కలెక్టర్లు పనిచేయాలి
● పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన డ్రోన్, మ్యారిటైమ్ పాలసీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రశంసలొచ్చాయని ఇలాంటి పాలసీలు ఆర్థికాభివృద్ధికి, వృద్ధి గమనానికి ఎంతగానో తోడ్పడతాయని కేంద్రం పేర్కొన్నట్లు పెట్టుబడులు, మౌలికసదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ అన్నారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా ఆయన పెట్టుబడులు, మౌలికసదుపాయాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో పోర్టుల నిర్మాణం చాలా ముఖ్యమని వీటికి అవసరమైన భూ సేకరణకు జిల్లా కలెక్టర్లు అత్యంత ప్రాధాన్యమివ్వాలన్నారు. పోర్టులు అనేవి గ్రోత్ ఇంజిన్ కు ఎంతో కీలకమైనవన్నారు. రామాయపట్నం, కృష్ణపట్నం, మచిలీపట్నం, కాకినాడ గేట్ వే పోర్టు, మూలపేట పోర్టులు చాలా కీలకమైనవన్నారు. వీటికి సంబంధించిన భూ సేకరణకు సంబంధించి ఉన్న సమస్యలపైన ఆయా కలెక్టర్లు దృష్టి సారించాలన్నారు. జిల్లాలోలో విమానాశ్రయాల ఏర్పాటుకు అనువైన స్థలాలను కూడా గుర్తించాలన్నారు. ఇప్పటికే చేపడుతున్న విమానాశ్రయాల నిర్మాణానికి అవసరమైన భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. వాటర్ డ్రోన్, సీప్లేన్లు ఏర్పాటు చేయడానికి పది ప్రాంతాలను గుర్తించామని, ప్రకాశం బ్యారేజీ, శ్రీశైలం, అరకు, లంబసింగి, రుషికొండ, కోనసీమ, కాకినాడ, తిరుపతి, గండికోట, నరసాపురంలో వీటిని ఏర్పాటు చేయడానికి కలెక్టర్లు సహకారం అందించాలన్నారు. డ్రోన్ కార్పొరేషన్ ద్వారా శిక్షణా కార్యక్రమాలను చేపడుతున్నామని, ఆయా జిల్లాల్లో డ్రోన్ శిక్షణ కొరకు ఔత్సాహికులైన విద్యార్థులు, యువతను గుర్తించి పంపాలన్నారు. కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కూడా ఇప్పటికే గుర్తించామన్నారు. భారత్ నెట్2 కింత పంచాయతీలకు కూడా బ్రాడ్ బ్యాండ్ కల్పించిన ఏకైక రాష్ట్రం మనదేనన్నారు. జిల్లా ఆర్టీజీఎస్ కేంద్రాల నిర్మాణాలను కూడా పూర్తి చేస్తామన్నారు. పైపులైను గ్యాస్ నిర్మాణాలకు కూడా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు సహకరించాలని కోరారు.

## యువతకు ఉపాధి కల్పించే దిశగా రాజధాని

● ప్రజారాజధాని అమరావతి ● అమరావతికి పలు నాలెడ్జి ఎకానమీ యూనివర్శిటీలు ● ముఖ్యమంత్రి చంద్రబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: అమరావతి అనేది ప్రజా రాజధాని అని అలాగే యువతకు ఉపాధి కల్పించే రాజధానిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రెండోరోజు కలక్టర్ల సదస్సుల్లో ఆయన మాట్లాడుతూ... విశాఖ, తిరుపతి, అమరావతి నగరాలపై ప్రత్యేక ఫోకస్ ఉంటుందని చెప్పారు. కలెక్టర్లు నైపుణ్యాభివృద్ధి శిక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్నామని, ఒక కుటుంబం ఒక ఎంట్రప్రెన్యూర్ అనేది అమలు కావాలన్నారు. పలు నాలెడ్జీ ఎకానమీ యూనివర్శిటీలు ఇక్కడకు వస్తున్నాయని, ప్రపంచం లోని టాప్ 10 విశ్వ విద్యాలయాలు, టాప్ 10 ఆసుపత్రులు ఇక్కడకు రానున్నాయని తెలిపారు.

**అమరావతి రాజధాని నిర్మాణ పనులపై ప్రెజెంటేషన్ఆ : కె. భాస్కర్ – సిఆర్డిఏ కమీషనర్**

అమరావతి రాజధాని పనులు పున:ప్రారంభానికి రూ. 20,500 కోట్ల సీఆర్డీఏ అథారిటీ ద్వారా పరిపాలనా ఆమోదం తీసుకోవడం జరిగిందని సీఆర్డీయే కమిషనర్ కె. భాస్కర్ తెలిపారు. ఇప్పటి వరకు అమరావతి రాజధాని నిర్మాణ పనులకు సంబంధించి రూ. 31వేల కోట్ల టైఅప్ చేశామని, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఎడిబి) నిన్న జరిగిన ఆ బ్యాంకు బోర్డు సమావేశంలో అమరావతి రాజధానికి రూ. 15000 కోట్ల రుణం మంజూరుకు ఆమోదం తెలిపిందన్నారు. అమరావతి రాజధాని పరిధిలోని ఆర్–5 జోన్లో గత ప్రభుత్వం 50,793 మంది లబ్ధిదారులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టగా వారికి సంబంధిత జిల్లాల్లోనే ఇళ్ళు ఇచ్చేందుకు వీలుగా అనువైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్లను కోరారు.

# కొత్త మారిటైమ్ పాలసీ తీసుకువచ్చిన ఏపీ ప్రభుత్వం

● 2024-29 ఏపీ మారిటైమ్ పాలసీ విడుదల
● మారిటైమ్ పాలసీ అమలుకు నోడల్ ఏజన్సీగా మారిటైమ్ బోర్డు ● ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపీ మారిటైమ్ పాలసీ 2024 – 29ని కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రంలో పోర్టు ఆధారిత అభివృద్ధి, పారిశ్రామిక ప్రాజెక్టులు, షిప్ బిల్డింగ్ క్లస్టర్లు, లాజిస్టిక్స్, ఇతర మారిటైమ్ సేవలు అందించేలా నూతన పాలసీని రూపొందించారు. ఏపీ మారిటైమ్ విజన్‌ను ఆవిష్కరించటంతో పాటు భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేలా కొత్త విధానాన్ని ప్రభుత్వం రూపొందించింది. సుదీర్ఘమైన తీర ప్రాంతం, పోర్టులు, ఇతర ప్రాజెక్టుల అభివృద్ధికి వినియోగించేలా విధాన రూపకల్పన చేసింది. 2030 నాటికి భారత మారిటైమ్ గేట్ వేగా ఏపీని మార్చేందుకు వీలుగా కార్యాచరణ చేపట్టింది. కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యాలను పెంపొందించేలా మౌలిక సదుపాయాలు కల్పించాలని నిర్ణయించింది. ప్రపంచంలోని 20 భారీ పోర్టుల్లో ఒకటి ఏపీలో ఉండే విధంగా సామర్థ్యం పెంపు లక్ష్యంగా ఈ పాలసీ రూపొందించింది. 2047 నాటికి దేశంలోని పోర్టుల్లో నిర్వహిస్తున్న మొత్తం కార్గోలో 20 శాతం ఏపీలోనే నిర్వహించేలా కార్యాచరణ చేపట్టింది. అలానే పోర్టుకు సంబంధిత వ్యవహారాల్లో 5 వేల మంది నిపుణులను 2028 నాటికల్లా తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మారిటైమ్ పాలసీ అమలుకు ఏపీ మారిటైమ్ బోర్డును నోడల్ ఏజన్సీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఈ వారంలోనే నాగబాబు ప్రమాణ స్వీకారం ?



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోవాలని చంద్రబాబు నిర్ణయించారు. నాగబాబు విజయవాడ చేరుకున్నారు. ప్రమాణ స్వీకారం ఎప్పుడు అన్నది మాత్రం ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. ఈ వారంలోనే ఉంటుందని చెబుతున్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్ తో పాటు పదమూడో తేదీన విజన్ డాక్యుమెంట్ ను ప్రకటించాలని చంద్రబాబు నిర్ణయించారు. అంటే .. ఈ రెండు రోజులు కష్టమేనని ఆ తర్వాత రోజు ప్రమాణ స్వీకారం ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. అయితే ఒక్క మంత్రి ప్రమాణ స్వీకారానికి పెద్ద సమయం పట్టదని కలెక్టర్ల కాన్ఫరెన్స్ ఉన్నా అనుకుంటే రేపైనా పూర్తి చేస్తారని అంటున్నారు. ముహర్తం చూసుకోవాల్సింది నాగబాబేనని ఆయన ఎప్పుడు అంటే అప్పుడు ప్రమాణ స్వీకారం తేదీని ఖరారు చేస్తారని జనసేన వర్గాలు చెబుతున్నాయి. మరో మంత్రి ప్రమాణ స్వీకారంపై ముఖ్యమంత్రి నుంచి రాజ్ భవన్ కు అధికారిక సమాచారం వెళ్లలేదని తెలుస్తోంది. అధికారికంగా సమాచారం పంపితే రాజ్ భవన్ వర్గాలు ఏర్పాట్లు చేస్తాయి. ఇప్పటికే నాగబాబుకు సినిమాటోగ్రఫీ శాఖ ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఈ శాఖ జనసేన మంత్రి కందుల దుర్గేష్ వద్దే ఉంది. సినీ నేపథ్యం ఉన్న వారికి ఇస్తే మంచి ప్రయోజనం అన్న కారణంగా నాగబాబుకు ఆ శాఖ కేటాయిస్తున్నారని అంటున్నారు.

సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం | 13 డిసెంబర్ 2024 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 52
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


☞APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞కరెంట్ అఫైర్స్
☞నమూనా ప్రశ్నాపత్రాలు
☞విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మార్గశిర మాసం త్రయోదశి రా.6.15 వరకు, భరణి ఉ.6.50, వర్జ్యం రా.6.05 నుంచి 7.35 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.39 నుంచి 9.26 వరకు తిరిగి మ.12.19 నుంచి 1.03 వరకు

# నేడు ప్రయాగ్ రాజ్‌కు ప్రధాని

## రూ.6670 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం



- సంగమ్ స్థలంలో పూజ, దర్శనం
- వీటిలో 10 కొత్త రోడ్ ఓవర్ బ్రిడ్జ్, శాశ్వత స్నాన ఘట్టాలు
- 'స్వచ్ఛ గంగ', 'నిర్మల గంగ' భావన కలిగేలా చర్యలు
- 2025కు మహాకుంభ్ మేళా భక్తులకు కుంభ్ సహాయ క్ మార్గ దర్శనం

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు ఉత్తరప్రదేశ్‌ను సందర్శించనున్నారు. ఆయన ప్రయాగ్‌రాజ్‌కు వెళ్ళి, మధ్యాహ్నం సుమారు 12 గంటల 15 నిమిషాలకు సంగమ్ స్థలానికి చేరుకొని పూజ, దర్శనం కార్యక్రమాల్లో పాలుపంచుకొంటారు. మధ్యాహ్నం దాదాపు 12 గంటల 40 నిమిషాలకు అక్షయ వట వృక్షానికి పూజచేసి, ఆ తరువాత హనుమాన్ మందిర్, సరస్వతీ కూప్లో దర్శనం, పూజాది కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం ఇంచుమించు ఒంటిగంటన్నరకు ఆయన మహాకుంభ్ ప్రదర్శన స్థలాన్ని చేరుకొని, ఆ ప్రదేశమంతా కలియతిరుగుతారు. ఈ కార్యక్రమం పూర్తయిన తరువాత, మధ్యాహ్నం సుమారు 2 గంటలకు రూ.6670 కోట్లకు పైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రయాగ్‌రాజ్‌లో ప్రారంభిస్తారు.మహాకుంభ్ 2025ను దృష్టిలో పెట్టుకొని పూర్తి చేసిన వివిధ ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించనున్నారు.

6 లో

## డొనాల్డ్ ట్రంప్‌కు అరుదైన అవకాశం



ఇటీవలే ముగిసిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఘన విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్.. ఇక ప్రమాణ స్వీకారానికి సమాయాత్తమౌతోన్నారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా జనవరి 20వ తేదీన అధ్యక్షుడిగా ప్రమాణం చేయనున్నారు. ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ ప్రమాణం చేస్తారు. మొన్నటి ఎన్నికల్లో 312 ఎలక్టోరల్ ఓట్లతో సునామీ సృష్టించారు డొనాల్డ్ ట్రంప్. 49.9 శాతం ఓట్లతో అధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకున్నారు.

6 లో

### రెవెన్యూ వ్యవస్థల పట్ల ప్రజల్లో

# నమ్మకాన్ని పునర్నిర్మించాలి




- అన్ని వ్యవస్థలను గాడిన పెట్టడం ఒక ఎత్తు..రెవెన్యూ శాఖను గాడిలో పెట్టడం మరో ఎత్తు
- గత ప్రభుత్వంలో భూ అక్రమాలు అనేకం జరిగాయి.. వాటన్నింటినీ సరిచేయాలి
- దీన్ని నేను సైతం ఛాలెంజ్‌గా తీసుకుంటున్నా
- జిల్లా కలెక్టరు, ఎస్పీ, ఆర్డీఓ, డీఎస్పీలతో టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేస్తాం
- గత పాలకులు చేసిన తప్పులు సరిచేయడానికి రూ.37 కోట్లు ప్రజాధనం ఖర్చు చేశాం
- తప్పు చేస్తే శిక్ష తప్పదనే భయం వచ్చేలా అధికారులు పని చేయాలి
- కలెక్టర్లకు సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశం

రెవెన్యూ వ్యవస్థల పట్ల ప్రజల్లో మళ్లీ నమ్మకాన్ని పునర్ నిర్మించాలని జిల్లా కలెక్టర్లకు, అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. కలెక్టర్ల సదస్సులో రెవెన్యూ శాఖపై ఇచ్చిన ప్రజెంటేషన్ పై ఆయన స్పందిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని, ఇప్పుడు ప్రభుత్వం వ్యవస్థలన్నింటినీ గాడిలో పెడుతూ వస్తున్నామని చెప్పారు. అయితే అన్ని వ్యవస్థలను గాడిన పెట్టడం ఒక ఎత్తు అయితే, ఒక్క రెవెన్యూ వ్యవస్థను గాడిలో పెట్టడం మరో ఎత్తని అన్నారు. ప్రభుత్వంలో అత్యంత కీలకమైన శాఖ రెవెన్యూ శాఖ అని అలాంటి శాఖలో జరిగిన తప్పులు, అవకతవకలు అన్నీ ఇన్నీ కావని అన్నారు. పాలకులు వస్తుంటారు, వెళుతుంటారు. కానీ భూమి, ప్రజల ఆస్తి శాశ్వతమని, అది వారి భవిష్యత్తు తరాలకు కూడా ఆధారమన్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### ఎపి మోడల్ విద్యావ్యవస్థకు

# అధికారులు నడుం బిగించాలి

- జీరో డ్రాపవుట్స్, ఎన్ రోల్ మెంట్‌పై దృష్టి సారించాలి
- మధ్యాహ్న భోజనం, హాస్టల్ మెస్ నాణ్యతకు చర్యలు తీసుకోండి
- కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి లోకేష్



గత అయిదేళ్లలో విద్యారంగాన్ని పట్టించుకోలేదు...రాబోయే 5ఏళ్లలో మౌలిక సదుపాయాలు, ఫలితాలపై దృష్టిసారించి ఎపి మోడల్ విద్యావ్యవస్థ రూపకల్పనకు అధికారులంతా నడుంబిగించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సచివాలయంలో కలెక్టర్ల సమావేశంలో మానవవనరుల శాఖపై సమీక్షలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ రోల్ మెంట్ పెరగాలి... జీరో డ్రాపవుట్స్ ప్రభుత్వ లక్ష్యం.ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు, ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు, పారదర్శకమైన విధానాలతో మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలి. మౌలిక సదుపాయాలు, ఎకడమిక్ పెర్ఫార్మెన్స్ ను పొందుపరుస్తూ జిల్లాలవారీగా ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డులను అందజేస్తున్నాం. రాబోయే వందరోజుల యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా అధికారులు దృష్టిసారించాలి.

2 లో

# మా దుర్గమ్మకు నిధులివ్వండి

### కేంద్ర మంత్రికి విజయవాడ ఎంపీ వినతి



అమరావతి రాజధాని ప్రాంతంలోని అతిపెద్ద, ప్రాచీన దేవాలయం శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి ప్రసాద్ పథకం కింద రూ.100 కోట్లు మంజూరు విషయంపై కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆయన నివాసంలో గురువారం కలిశారు. కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ కి ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించడంతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుకరించారు.

2 లో

## అంతా ఇంతే!



వైనాట్ 175 అంటూ నేతలందరూ వెళ్లిపోతున్నారు సార్

## నష్టాల్లో ముగిసిన సూచీలు

### సెన్సెక్స్ 236, నిఫ్టీ 84 పాయింట్లు చొప్పున నష్టం




5 లో

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నా.. మన మార్కెట్లు మాత్రం ఒడుదొడుకులకు లోనై తర్వాత నష్టాల్లో స్థిరపడ్డాయి. ఐటీ స్టాక్స్ రాణిం చినప్పటికీ.. మిగిలిన రంగాల షేర్లలో మాత్రం స్తబ్ధత నెలకొంది. నవంబర్ నెలకు సంబంధించిన రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలు నేటి సాయంత్రం వెలువడనున్న వేళ మదుపర్లు అప్రమత్తత పాటించడం గమనార్హం. సెన్సెక్స్ ఈ ఉదయం 81,476.76 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,526.14) నష్టాల్లో ప్రారంభమైనప్పటికీ.. కాసేపు లాభాల్లో కదలాడింది.

# సరస్వతి భూములు స్వాధీనం

- మొత్తం 17.69 ఎకరాల భూమి ప్రభుత్వ స్వాధీనం
- కూటమి ప్రభుత్వం షాక్



ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు కూటమి ప్రభుత్వం బిగ్ షాక్ ఇచ్చింది. సరస్వతి పవర్ అసైన్డ్ భూములను వెనక్కి తీసుకుంటూ ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసు కుంది. మాచవరం మండలంలోని 17. 69 ఎకరాల భూములను వెనక్కి తీసుకుంటున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల వైఎస్ జగన్, ఆయన సోదరి షర్మిల, తల్లి విజయమ్మ ఆస్తుల వివాదం కోర్టుకు చేరింది. దాంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు అధికారులు జగన్ తాలూకు మాచవరానికి చెందిన సరస్వతి పవర్ అసైన్డ్ భూములను పరిశీలించారు. ఈ సంస్థకు చెందిన భూములపై ఆరా తీయాల్సిందిగా అధికారులను పవన్ ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు అధికారులు ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ రికార్డులను అధికారులు చెక్ చేశారు.

## 17న విజయవాడలో పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు

- రెండవ రోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- నూతన పర్యాటక పాలసీ, పీపీపీ విధానంలో ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై కాన్ క్లేవ్‌లో చర్చిస్తాం
- అందరి ఆలోచనలతోనే పర్యాటకం అభివృద్ధి
- కాన్ క్లేవ్‌కు జిల్లాల కలెక్టర్లను ప్రత్యేకంగా ఆహ్వానిస్తాం



పెట్టుబడిదారుల కోరిక మేరకు డిశెంబర్ 17న విజయవాడలో పర్యాటక పెట్టుబడి దారుల సదస్సు నిర్వహిస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

# సంపాదకీయం

editpage@suryaa.com

పౌర సమాజ శ్రేయస్సు, స్థిర జీవనం, ఉత్పాదకత, సంపాదన లాంటి అంశాలకు వ్యక్తిగత ఆరోగ్యాలు ఆధారపడి ఉన్నాయి. ఐరాస గుర్తించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు–2030 సాధనకు ఆరోగ్యకర ప్రపంచ జనాభా అత్యవసరం. గత రెండు దశాబ్దాలుగా కుటుంబాల వైద్య ఆరోగ్య ఖర్చులు విపరీతంగా పెరగడం గమనించారు. ప్రపంచ జనాభాలో 2 బిలియన్ల ప్రజలు వైద్య ఖర్చులతో నలిగి పోతున్నారని, అనారోగ్య కారణాలతో 1.3 బిలియన్ల ప్రజలు ఆర్థికంగా చితికిపోయి నిరు పేదలుగా మారారని గణాంకాలు వివరిస్తున్నాయి. ముఖ్యంగా తల్లులు, పిల్లల ఆరోగ్య సమస్యలు కుటుంబాల ఆర్థిక స్థితిని దిగజార్చడం, రోగ నిర్ధా రణతో పాటు వైద్య ఖర్చులు భరించలేక కొన్ని సందర్భాల్లో ప్రాణాలు సహితం కోల్పోవడం కనిపిస్తున్నది.

వైద్య ఆరోగ్య అభద్రత కారణంగా ప్రపంచ మానవాళి ఆర్థిక స్థితులు తీవ్రంగా ప్రభావితం కావడాన్ని గమనించిన ఐరాసతో కూడిన అంతర్జాతీయ సమాజం ఈ విషయం పట్ల అవగాహన కల్పించటానికి ప్రతి ఏట 12 డిసెంబర్‌న "సార్వత్రిక ఆరోగ్య భద్రత దినం (యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే)" పాటించుట 2006 నుంచి ఆనవాయితీగా మారింది. సార్వత్రిక ఆరోగ్య భద్రత దినం–2024 థీమ్‌గా "ఆరోగ్యం – ప్రభుత్వ కనీస బాధ్యత" అనబడే అంశాన్ని తీసు కొని ప్రచారం చేయడం కొనసాగుతున్నది. సార్వత్రిక ఆరోగ్య భద్రతలో భాగంగా నాణ్యమైన అత్యవసర వైద్య సదుపాయాల కల్పన, దీర్ఘకాలిక ఆరోగ్య భద్రత

## పేదలను నిరుపేదలుగా మార్చుతున్న ఆరోగ్య అభద్రత !

కల్పన, ఔషధాల అందుబాటు, సకాలంలో టీకాలను వేయించడం ప్రపంచ జనా భా ముంగిట ఉచితంగా అందించాలి. పేదరికం, పోషకాహార లోపాలతో ఆరోగ్య సమస్యలు నేరుగా సంబంధాలను కలిగి ఉంటాయని, ఈ ప్రాథమిక సమస్యలకు సమాధానాలను వెతకడం మన కనీస ధర్మమని ప్రభుత్వాలుతెలుసుకోవాలి.

సార్వత్రిక ఆరోగ్య అభద్రతకు కారణాలుగా అరకొర వైద్య సిబ్బంది, వైద్య వసతుల లేమి, వైద్య ఆరోగ్య శాఖల్లో నిధుల కొరత, విపరీతంగా పెరుగుతున్న ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రభుత్వ పని తీరు నిరాశాజనకంగా ఉండడం లాంటివి పేర్కొనబడ్డాయి. 2015లో ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే వివరాల ప్రకారం 38 శాతం ప్రపంచ జనాభాకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలతో పాటు సురక్షిత నీటి వనరులు అందుబాటులో లేవని, 35 శాతం జనాభా తమ చేతు లను శుభ్రంగా కడుక్కోవడానికి అవసర సబ్బు లాంటి పదార్థాలు లేదని తెలు స్తున్నది. ఇలాంటి దయనీయ దుస్థితిలో అంటువ్యాధులు కమ్ముకోవడం, అనా రోగ్యాలు ముసురుకోవడం జరుగుతుంది. నేటి అభాగ్య పేదరిక ప్రపంచ జనాభా కు ఆరోగ్య భద్రత కల్పించడం ప్రభుత్వాల కనీస బాధ్యత. సార్వత్రిక ఆరోగ్య భద్రత కల్పనకు ప్రభుత్వాలు రోగ నిర్ధారణ కేంద్రాలు, వైద్య ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పి నిరు పేదల వైద్య ఖర్చులను తగ్గించడంతో ద్వారా పేదరికం కూడా తగ్గి పోవడం, ఆర్థికంగా బలోపేతం కావడం, కుటుంబంలో సంతోషాల జల్లులు కురవడం, మొత్తంగా ప్రపంచ శాంతి నెలకొనడం ఫలిస్తుంది.

అందరికీ సమానంగా వైద్య ఆరోగ్య వసతులు కల్పించిన సమాజంలో సార్వత్రిక ఆరోగ్య భద్రత సకల్పించినట్లు అవుతుంది. వ్యక్తిగత, కుటుంబ వైద్య ఆరోగ్య ఖర్చులను తగ్గించినా సమాజంలో పేదరిక నిర్మూలన వేగం పుంజుకుంటుంది. ప్రపంచవ్యాప్తంగా నలుమూలల వైద్య సదుపాయాలు, అవసరమైన వైద్య సిబ్బం ది నియామకాలు, ఔషధాల అందుబాటు, చవకైన ఆరోగ్య భీమా అవకాశాలు లాంటి సకారాత్మక చర్యలు తీసుకున్న సమాజంలో ప్రజారోగ్య భద్రత వర్థిల్లుతుం దని గమనించాలి. ఆరోగ్యకర కుటుంబాల నెలవుగా ప్రపంచం మారాలి. ఆసుపత్రులు అందుబాటులో ఉండాలి. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉండ డానికి ప్రతి ఒక్కరు కనీస పరిశుభ్రతను పాటించాలి.

## సమయం చూపని గమ్యం యాప్

రాష్ట్రం లో సగటు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే ఏకైక రవాణా సాధనం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారి బస్సు మాత్రమే, ప్రజలు సురక్షిత ప్రయాణం చేసేందుకు దేశంలో ప్రతిష్టాత్మకంగా,ఎన్నో నూతన పథకాలతో ప్రజలకు సౌకర్యం అందించే తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుంది.ఎన్నో అవార్డులు సొంతం చేసుకొని దేదీప్యమానంగా ప్రగతి రథ చక్రాలు పరుగెడుతున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వలన సంస్థ మహిళల మన్నన పొందుతుంది. ప్రతి రోజు లక్షలాది మహిళలు ఉచిత ప్రయాణం కొనసాగిస్తున్నారు. సంస్థ లాభాలు గడించేందుకు ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, రవాణా శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ అభినందనీయులు. టి.జి.ఆర్.టి.సి వారు బస్సు రాక పోకల వివరాలు,బస్సు ఎక్కడ ఉందో ప్రజలు మొబైల్ ఫోన్లో చూసుకునేందుకు"గమ్యం"అనే మొబైల్ యాప్ ప్రవేశపెట్టినారు.చాలా మంది నగర ప్రజలు ఈ యాప్ ఉపయోగించుకొని బస్సుల రాక,పోకల వివరాలు చూసుకొని సమయానికి బస్సు స్టాప్ వద్దకు చేరుకోవడం వలన రోడ్ల పై రద్దీ తగ్గుతుంది.కానీ ఈ యాప్ లో నగర శివారు ప్రాంతాల బస్సు వివరాలు యాప్‌లో చూపిన సమయానికి రాకపోవడంతో రైల్వే స్టేషన్లకు వెళ్లే ప్రయాణికులు కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, కాలేజ్ వెళ్లే విద్యార్థులు, వయోధికులు,మహిళలు ఎదురు చూసి ఉసురుమంటూ వేరే ప్రైవేట్ ప్రయాణ సాధనాలలో పయనించడం వలన సంస్థకు నష్టం కలుగుతుంది.ఒక వేళ సిటీ బస్సులు ట్రాఫిక్ అంతరాయం వలన కానీ లేదా సాంకేతిక సమస్యల వలన బస్సులు రద్దు కాబడినచో అట్టి వివరాలు రద్దు కాబడినదని లేదా ట్రాఫిక్ లో ఉందని యాప్ లో పొందుపరిస్తే ప్రయాణికులకు సంస్థపై విశ్వాసం పెరుగుతుంది.

ఆళవందార్ వేణు మాధవ్
868605175200

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది
చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్
మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H.
NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# కాలం తాకిడిలో సోషలిజం స్ఫూర్తి

- సెక్యులర్, సోషలిస్ట్ పదాలను తొలగించాలనటం సరికాదు
- మాజీ రాజ్యసభ సభ్యులు సుబ్రమణ్యస్వామి పిటీషన్
- సరైన సమయంలో సరైన తీర్పు నిచ్చిన సుప్రీం కోర్టు ధర్మాసనం
- సంక్షేమ రాజ్యానికి కట్టుబడి ఉండటం సోషలిజం విధానం
- సమాన అవకాశాలకు భరోసా ఇవ్వడం దాని తత్వం





సి.రామచంద్రయ్య, ఎమ్మెల్సీ
ఏపీ శాసనమండలి

దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు రాజ్యాంగ వజ్రోత్సవం ముందు–రోజైన నవంబర్ 25న ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని చెప్పాలి. రాజ్యాంగం అవతారిక (ప్రియాంబుల్)లో 42వ సవరణ ద్వారా చేర్చిన సెక్యులర్, సోషలిస్ట్ పదాలను తొలగించాలంటూ దాఖలైన కేసును కొట్టివేస్తూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజయ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ల ధర్మాసనం ఇచ్చిన తీర్పుతో.. ఆ రెండు పదాల స్ఫూర్తిపై గత కొంత కాలంగా కొందరు చేస్తున్న అసంబద్ధ వాదనలను, వారు వ్యాప్తి చేసిన అయోమయాన్ని పటాపంచలు చేసినట్లయింది.

దేశంలో పెట్టుబడిదారీ విధానాన్ని అనుసరిస్తూ రాజ్యాంగ పీఠికలో 'సోషలిజం' అని, కొన్ని మతాలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ 'సెక్యులర్' అని పేర్కొనడం హిపోక్రసీ (కపటత్వం) అని కొందరి వాదన. అందువల్ల ఆ రెండు పదాలను తొలగించాలంటూ 2020లో సుప్రీం కోర్టులో ఓ వ్యక్తి రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దానికి అనుబంధంగా మాజీ రాజ్యసభ సభ్యులు సుబ్రమణ్యస్వామి కూడా మరొక దావా వేశారు. ఈ రెండింటిని కలిపి విచారించిన సుప్రీం కోర్టు ధర్మాసనం సరైన సమయంలో సరైన తీర్పును ఇచ్చింది.

తెలుగులో స్వామ్యవాదంగా పేర్కొనే సోషలిజం పెట్టుబడిదారీ విధానానికి పూర్తి వ్యతిరేకమని చాలామంది భావన. పెట్టుబడిదారీ విధానం లో సామాన్యులు నష్టపోతారని, సంపన్నులకే లాభం అని, అదే సోషలిస్ట్ సమాజంలో అయితే వర్గ విభేధాలు లేకుండా ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవిస్తారని అనేక సంవత్సరాలపాటు ప్రచారం జరిగిన మాట నిజం. నిజానికి 'సోషలిజం' కు విస్తృతార్థం ఉంది. దానిని గ్రహించలేనివారు దానిని తప్పుగా అన్వయించుకొని ఆ పదాన్ని, అదేవిధంగా సెక్యులర్ అనే పదాన్ని రాజ్యాంగ పీఠిక నుంచి తొలగించాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై తీర్పు వెలువరించిన న్యాయమూర్తులు సోషలిజం లేదా సోషలిస్ట్ అనే పదాల విస్తృతార్థాన్ని చక్కగా విడమర్చి వివరిస్తూ.. "సంక్షేమ రాజ్యానికి కట్టుబడి ఉండటం, సమాన అవకాశాలకు భరోసా ఇవ్వడం సోషలిజం విధానంగా చూడాలి. రాజ్యాంగ పీఠికలో 'సోషలిస్ట్' అనే పదం ఉన్నంత మాత్రాన ఏదో ఒక ప్రత్యేక ఆర్థిక విధానాన్ని అనుసరించాలని నిర్దేశించడం కాదు" అని చెప్పారు.

సోషలిజం అనే భావనను చాలామంది పొరపాటుగా అర్థం చేసుకోవడం వెనుక చారిత్రక నేపథ్యం ఉంది. ముఖ్యంగా, బ్రిటన్, అమెరికాలు అనుసరించిన ఆర్థిక విధానాన్ని పెట్టుబడిదారీ విధానంగా, సోవియట్ రష్యా అనుసరించిన విధానాన్ని సోషలిస్ట్ విధానంగా పిలుచుకోవడం జరిగింది. 20 శతాబ్ది ప్రథమార్ధంలో, అంటే భారత దేశానికి స్వాతంత్ర్యం రాకముందు, బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారత్తోసహా ప్రపంచంలోని అనేక దేశాలు పలు పోరాటాలు చేశాయి. వర్ణవివక్ష, అణచివేత, హక్కుల ఉల్లంఘన, ఆర్థిక దోపిడీకి పాల్పడిన బ్రిటీష్ పాలకుల విధానాలను ఒక్క భారత్లోనే కాదు.. లాటిన్ అమెరికా, ఆఫ్రికా, ఆసియా దేశాలు అనేకం తీవ్రంగా వ్యతిరేకించాయి. అదే సమయంలో సోవియట్ రష్యాలో కార్మికవర్గం సంఘటితమై జరిగిన విప్లవం ఈ దేశాలకు స్ఫూర్తి నందించాయి. పేదరికం, పీడన, బానిసత్వం వదిలించుకోవడానికి ఉద్యమాలే మార్గంగా భావించి ఆ బాటనే పట్టాయి. రెండవ ప్రపంచయుద్ధంలో 'ఫాసిజం' ఓటమి చెందడంతో సోవియట్ రష్యా అనుసరించే సోషలిస్ట్ నమూనాకు తృతీయ ప్రపంచ దేశాలలో సానుకూలత వ్యక్తం అయింది. అదొక ఆదర్శవాద విధానంగా చూడబడింది. ఆ సమయంలోనే దేశంలో ఉవ్వెత్తున ఎగసిన జాతీయోద్యమంలో పాల్గొన్న వ్యక్తులు, పార్టీల కారణంగా పలు రకాల విధానాలు, పద్ధతులు కలగలిసినప్పటికీ ప్రధానంగా స్వామ్యవాద భావనలు, స్వామ్యవాద విలువలే ప్రజల్ని ఎక్కువగా ఆకర్షించాయి. జాతీయతా భావన అందరిలో పెల్లుబుకింది. స్వాతంత్రోద్యమంలో ప్రధాన భూమిక వహించిన కాంగ్రెస్ పార్టీ 1931లో చేసిన కరాచీ రిజల్యూషన్లో చాలా స్పష్టంగా తమ విధానాన్ని ప్రకటించింది. దేశానికి స్వాతంత్ర్యం సాధించిన తర్వాత దేశ ప్రజల సామాజిక, ఆర్థిక సమానత్వా ని కి కట్టుబడి పని చేస్తామని తీర్మానించింది.

స్వతహాగా సోషలిస్ట్ భావాలు గలిగిన డా॥ బి. ఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించే బాధ్యత స్వీకరించిన సందర్భంలో "దేశ ప్రజలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యల పరిష్కారానికి సోషలిజం నిజమైన ఔషదాన్ని అందించగలదు" అని అన్నారు. రాజ్యాంగ సభలో జరిగిన వాడివేడీ చర్చల సందర్భంగా డా॥ బి.ఆర్. అంబేద్కర్ తన వాదన వినిపిస్తూ "ఆర్థిక విధానం ఎంచుకొనే స్వేచ్ఛను ఇవ్వకుండా భవిష్యత్ తరాల చేతులు కట్టేయడం సరికాదు" అని అన్నారు. దేశ ప్రజలకు ఆర్థిక, సామాజిక న్యాయం చేయడం అనే లక్ష్యం సామాజిక, ఆర్థిక రాజకీయ న్యాయం ద్వారానే నెరవేరుతుంది కనుక ప్రత్యేకంగా 'సోషలిస్ట్' పదాన్ని రాజ్యాంగ పీఠికలో చేర్చలేదు. అయితే, ఎమర్జెన్సీ సమయంలో నాటి దేశ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చొరవతో పార్లమెంట్ రాజ్యాంగానికి 42వ సవరణ చేసి రాజ్యాంగ పీఠికలో సెక్యులర్, సోషలిస్ట్ అనే పదాలు చేర్చారు. ఆ సవరణ జరిగిన 44 సంవత్సరాల తర్వాత రాజ్యాంగ పీఠికలో సెక్యులర్, సోషలిజం పదాలను చేర్చడాన్ని తప్పుపడుతూ 2020లో సుప్రీం కోర్టులో కేసు వేయడంతోనే మళ్లీ 'సోషలిజం' స్ఫూర్తిపై గత 4 ఏళ్లుగా చర్చలు, వాదోపవాదాలు చోటు చేసుకొన్నాయి.

ప్రముఖ న్యాయవాది నానీఫాల్కివాలా మన దేశంలో 'సోషలిజం' తప్పుగా బ్రాండ్ అయింది అని అన్నారు 1972లో. దేశంలోని పేదరికాన్ని సమానంగా పెంచడమే 'సోషలిజం'గా చెలామణి అవుతోందని వెటకారంగా అన్నారు. 'గరీబీ హటావో' (పేదరికాన్ని పారద్రోలాలి) అని ఇందిరాగాంధీ పిలుపునిస్తే.. కొందరు అమీరీ హటావో (సంపదను పారద్రోలాలీ) అని అర్థం చేసుకొంటున్నారని నానీఫాల్కీవాలా చమత్కరించారు.


దేశ స్వాతంత్ర్యానంతరం తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రు దేశంలో 'మిశ్రమ ఆర్థిక వ్యవస్థ'కు బాటలు పర్చినప్పటికీ దశాబ్దాలపాటు దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి నామమాత్రంగానే పెరిగింది. నెహ్రూ అనుసరించిన విధానాన్ని కమ్యూనిస్టు పార్టీలు వ్యతిరేకించాయి. కమ్యూనిస్టు పార్టీ రెండుగా విడిపోయిన తర్వాత ఒకరు చైనా నమూనాను, మరొ కరు సోవియట్ రష్యా నమూనాను సమర్థించారు. సోషలిజం విధా నమే ఆదర్శప్రాయమైందన్న అభిప్రాయాన్ని కమ్యూనిస్టులు ప్రచారం చేశారు. 'సోషలిజం' పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకమని.. పెట్టుబడిదారీ వ్యవస్థలో పేదవాళ్ల శ్రమ దోపిడీకి గురవుతుందని బలమైన ప్రచారం జరిగింది. పరిశ్రమలన్నీ పెట్టుబడిదారీ యాజమా న్యం నుంచి కార్మికుల యాజమాన్యం క్రిందికి రావడమే సంపూర్ణ సోషలిజం లక్ష్యం అనే నినాదాలు దేశంలో చాలా కాలం విన్పించా యి. పరిశ్రమల్ని జాతీయం చేయాలని కొందరు కమ్యూనిస్టులు తరచుగా పిలుపునిచ్చేవారు. పెట్టుబడిదారీ వ్యవస్థను వ్యతిరేకించే వారందరూ అభ్యుదయ వాదులుగా పిలవబడ్డారు. సంపన్నులంతా దుర్మార్గులని, సామాన్యులు మంచివారనే నెరేటివ్లతో మెజార్టీ నవ లలు, సినిమాలు కూడా వచ్చాయి. దీంతో సామాన్య ప్రజల్లో అనేక అపోహలు ఏర్పడ్డాయి.

అయితే, ఒక్క తూటా పేలకుండా, ఏ ఒక్క వ్యక్తి మరణించకుండా ఎప్పుడైతే సోషలిస్ట్ సోవియట్ యూనియన్ తనకుతానుగా కుప్పకూలిందో, అప్పట్నుంచీ సోవియట్ రష్యాలో అమలైన 'సోషలిజం' విధానాలకు నిజమైన అర్థమేమిటన్న అంతర్మథనం భారత్తో సహా చాలా దేశాలలో మొదలయింది. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కావడంతో ఆ దేశాల ఆర్థిక వ్యవస్థల్లోని లోపాలు అంతర్జాతీయ సమాజానికి వెల్లడయ్యాయి. దాంతో, ఏ దేశమూ తనకున్న పరిమిత ఆర్థిక వనరులతో పైకెదగలేదనీబీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలతో అనుసంధానం కావడం అనివార్యం అని చాలా దేశాలు గ్రహించాయి. భారత్కు సంబంధించినంతవరకు 1991లో మొదలైన మొదటి దశ ఆర్థిక సంస్కరణలు దేశ ఆర్థికాభివృద్ధికి కీలకంగా పని చేశాయి. అప్పటివరకు దేశంలో రాజ్యమేలిన లైసెన్స్ రాజ్కు మంగళం పాడి.. ప్రజలందరికీ సమాన అవకాశాలను పొందే విధంగా అనేక రంగాల ద్వారాలను తెరవడం జరిగింది. దాంతో ప్రజలకు నిత్యావసరాలుగా మారిన వంటగ్యాస్, టెలిఫోన్ సౌకర్యం వంటివి సామాన్యులకు సైతం దక్కాయి. అదే సమయంలో అందుబాటులోకి వచ్చిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం తోడు కావడంతో ఆర్థిక వ్యవస్థ గాడిలో పడి పరుగుపెట్టింది. దేశంలోకి పెట్టుబడులు రావాలని, పరిశ్రమల స్థాపన జరగాలని, దేశ సంపద పెరగాలని, పెరిగిన సంపద అన్ని వర్గాలకు చేరాలని.. అదే భారత రాజ్యాంగం ప్రవచించిన ఆర్థిక,సామాజిక న్యాయం అని పాలకులకు అర్థం అయింది. కనుకనే, దాదాపుగా అన్ని రాజకీయ పార్టీలు తమకు అధికారం ఇస్తే ఆ పంథానే అనుసరిస్తామని ఎన్నికలలో హామీలిస్తున్నాయి. అధికారంలోకి వచ్చాక ఆ పార్టీలు హామీ ఇచ్చిన విధంగానే సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నప్పటికీ.. అన్ని వర్గాలకు సమాన అవకాశాలు ఇవ్వడంలో ఇంకా తాత్సారం చేస్తున్నాయి.

నానా ఫాల్కీవాలా చెప్పినట్లు 'సోషలిజం' 4 ప్రధాన లక్ష్యాలను అందిస్తుంది. అవి దేశ స్థూల జాతీయోత్పత్తిలో పెరుగుదల, ప్రతి ఒక్క పౌరుడికి పని లభించడం, ఆదాయాల పంపిణీలో తగిన న్యాయం జరగడం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడడం. భారత రాజ్యాంగ స్ఫూర్తి ఇదే. ఈ స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పనిచేసినప్పుడు దేశంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ న్యాయం జరిగి సంపూర్ణ సోషలిజం అమలవుతుంది.

# జన్మించిన ప్రదేశాన్ని బట్టే పౌరసత్వం

- విశ్వ శాంతికి ట్రంప్ శ్రీకారం చుట్టాలి
- దేశాల మధ్య మైత్రి, సహకారం సాగాలి.
- ఎప్పటికీ సహకార ధోరణినే పాటించాలి
- భారతీయుల పట్ల సానుకూల ప్రదర్శన కొనసాగాలి
- విదేశీయులకు ఏ పదవీ ఇవ్వననటం సరికాదు



కనుమ ఎల్లారెడ్డి
93915 23027

జనవరి 20 2025 న అమెరికా నూతన అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ అధికార పగ్గాలు చేపడుతున్నారు. అమెరికా చరిత్రలో ఓ నూతన అధ్యాయం ప్రారంభిస్తామని ఆయనఆలోచనగా ఉంది. ట్రంప్ ముందు చేయాల్సిన పని విశ్వ శాంతికి శ్రీకారం చుట్టాలి.రష్యా, ఉక్రైన్ యుద్ధం ముగిస్తానని చెప్పడం, పశ్చిమ ఆసియాలో శాంతి నెలకొల్పడం చేయాలి. అమెరికా ఆర్థిక వ్యవస్థను పరి పుష్టం చేయాలి. ప్రపంచలో నెంబర్ వన్ కంట్రీ గా అమెరికాను నిలబెట్టాలి. ఇవన్నీ ట్రంప్ కే సాధ్యం. అయితే దేశాల మధ్య మైత్రి, సహకారం సాగాలి. అమెరికాలో ప్రస్తుతం ఉద్యోగాలు చేస్తున్న భారతీయుల పట్ల సానుకూల ప్రదర్శన కొనసాగించాలి. చదువు కొనడానికి వస్తున్న భారతీయులకు ఓ మంచి సందేశం ఇవ్వాలి. వారికి భరోసా కల్పించాలి. భారత్, అమెరికా దేశాలు ఎప్పటికి సహకార ధోరణినే పాటించాలి. అంతే కాని అమెరికా లో జన్మించిన విదేశీ పిల్లల విషయం పై పునరాలోచన చేస్తానని, వారికి అమెరికా పౌరసత్వం కల్పించడం వల్ల ఇక్కడి పౌరులుగా గుర్తించబడుతున్నారని ఇది సమూలంగా మార్చాలనే తలంపుతో ఉన్నారు. ట్రంప్ కు పౌరసత్వ విషయం ప్రధానం కాకూడదు. ఇది అనసరంగా గెలికితే న్యాయ పరమైన చిక్కులు వస్తాయి. అప్పుడు మళ్ళీ వ్యవహారం ముందుకు వస్తుంది. అమెరికా రాజ్యాంగాన్ని మార్చడం చాలా కష్ట సాధ్యం. అధ్యక్షునికి విశేషమైన అధికారాలు వున్నప్పటికి ఫెడరల్ కోర్ట్ సమీక్షిస్తూ ఉంటుంది.ఇంకా కొన్ని అనాలోచిత చర్యలు విడనాడాలి. రెండోసారి పగ్గాలు చేపడుతున్నారు కనుక అమెరికా పౌరులు అయితేనేం, విదేశీ పౌరులు అయితే నేం వారికి భద్రతా కల్పించాలి అక్రమ వలసలు ఏ మాత్రం ఉండరాదు. అమెరికా రావాలంటే గుర్తింపు పాస్ పోర్ట్ చాలా అవసరం. అమెరికా విదేశీ పర్యాటకు ల ద్వారా గణనీయమైన ఆదాయం సమకూరుతోంది. అంతేందుకు ఎక్కువగా టాక్స్ కట్టేది విదేశీయులే. అందులో భారత్ వాటా హెచ్చు. ఇవన్నీ మాములే. అయితే అమెరికా పౌరసత్వ విషయం తీసుకుంటే అమెరికా గడ్డ పై జన్మించిన ఎవరికైనా విదేశీయులు, స్వదేశీయులు కావొచ్చు వారికి అమెరికా పౌరసత్వం వస్తుంది. విదేశీ యుల కు అటువంటి పౌరసత్వం ఇవ్వం అనడం సబబు కాదు. ఇది పునః పరిశీలించుకోవాలి.

అమెరికాలో జన్మించిన వారికే చట్ట సభలలో పోటీ చేసే అవకాశం కల్పిస్తున్నపుడు, పౌరసత్వ విషయం ఆలోచించవలసిన అవసరం లేదు. ప్రస్తుతం భారత మూ లాలువున్న వారు వివిధ పదవులలో రా ణిస్తున్నారు. పౌరసత్వం అంశం పరిగణలోకి తీసుకున్నప్పుడు విదేశీయులకు ఏ పదవీ ఇవ్వరాదు, అసలు ఎన్నికలలో పోటీ చేయరాదు కూడా. కనుక ట్రంప్ ఈ విషయం ఆలోచించాలి. స్వచ్ఛమైన అమెరికా పౌరులకే పోటీ చేసే అవకాశం, పదవులు అని ప్రకటిస్తే అది అమెరికా మనుగడకే ప్రమాదం. కనుక అమెరికాలో జన్మించిన విదేశీ పిల్లలకు ఉజ్వల భవిష్యత్ కల్పించాలి. ట్రంప్ చేయాల్సిన పని ఇది కాదు. పరిపాలనలో సంస్కరణలు, విదేశాలతో చక్కని దౌత్యం, ఎగుమతులు, దిగుమతులు విషయంలో సరళికరణ, చిన్న దేశాలను ఆదు కోవడం చేయాలి.

# పిల్లల్లో నేర ప్రవృత్తి పెరిగిపోతోంది

ఈ మధ్యకాలంలో పిల్లల్లో నేర ప్రవృత్తి విపరీతంగా పెరిగిపోయింది అనే దానికి నిదర్శనంగా ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా కొంతమంది పిల్లలు చేసిన ఆకృత్యాలు, వారు హింసాత్మక,అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడటం వంటి చర్యలు అందుకు ఓ సాక్షిభూతంగా మన కళ్ళ ముందు నిలుస్తున్నాయి అనే మాట సత్య దూరం కాదు. ముఖ్యంగా పిల్లలు తెలిసో తెలియకో,క్రమశిక్షణ లోపం నుంచో లేక సోషల్ మీడియా ప్రభావం వల్లనో లేక మత్తు పదార్థాలు సేవించడం వల్లనో కాని, తమకు మంచి చెప్పేందుకు ప్రయత్నించిన ఉపాధ్యాయులపై సైతం విచక్షణ రహితంగా దాడులకు పాల్పడటం,మత్తు మందులు సేవించి క్లాస్ రూమ్ లోకి అడుగుపెట్టడం, ఆడపిల్లలపై లైంగిక దాడులకు పాల్పడటం, ఉపాధ్యాయులు మందలించారు అనే నెపంతో వారి ముందే ఆత్మహత్య ప్రయత్నాలు చేయడం వంటి అనేక హింసాత్మక,చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడటం కొంతమంది పిల్లల్లో శృతిమించి పోవడం ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి అత్యంత ఆందోళనకరం.అదే మాదిరి కొంతలో కొంత స్మార్ట్ ఫోన్ల ప్రభావం,తల్లిదండ్రుల నిర్లక్ష్యం, ఉపాధ్యాయుల అలసత్వం వెరసి నేటి పిల్లలు ఇలా చెడు పంథాలో వెళుతూ ఆకతాయి పనులు చేయడం అనేది వారికి నిత్య కృత్యంగా మారడం ఇటీవల కాలంలో మరీ మితిమీరిపోయింది అనే మాట అక్షర సత్యం.అలాగే తమ పిల్లలు ఏదైనా తప్పు చేస్తే వారిని ఉపాధ్యాయులు దండించడం అనేది వారి విధి,బాధ్యత.అయితే బొత్తిగా విచక్షణ కోల్పోయిన కొంతమంది పిల్లల తల్లిదండ్రులు తప్పు చేసిన తమ పిల్లలకు నచ్చ జెప్పాల్సింది పోయి తమ పిల్లల్ని దండించిన ఉపాధ్యాయుల మీదకే దండేత్తు తుండటం ఏ మాత్రం బావ్యమో, సమంజసమో విద్యార్థుల తల్లిదండ్రుల వివేకానికే మనం వదిలేయాలి.అంతేగాకుండా ఒక్కొక్కసారి ఉపాధ్యాయులు సైతం తమ గురుతర



బాధ్యతను మరచి కొంతమంది పిల్లలపై చీటికీ మాటికీ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడటం మూలాన కూడా ఆ పిల్లల హృదయాలు గాయపడి వారు నేరస్థులుగా మారే ప్రమాదం సైతం పొంచి వుంది అనే మాటలో ఎంతో కొంత వాస్తవం ఉంది.ఇంకా చెప్పుకుంటూ పోతే తల్లిదండ్రులు సైతం తమ పిల్లల ప్రవర్తనను నిత్యం గమనిస్తూ, పర్యవేక్షిస్తూ ఉండాలి,ఏవైనా తమ పిల్లల వ్యవహారశైలిలో మార్పులు చోటు చేసుకుంటే తక్షణమే వారిని సైకాలజిస్టుల దగ్గరకు తీసుకెళ్లి వారి చెడు ప్రవర్తనలో మార్పు తెచ్చేందుకు తీవ్ర కృషి సల్పాలి.

ఏదిఎమైన ఈ సందర్భంగా కొంతమంది మేధావి వర్గాల వారు సెలవిచ్చినట్లు పిల్లలకు మద్యం,సిగరెట్లు,బీడీలు అమ్మకుండా చర్యలు తీసుకోవడంతో పాటు,బాగా అభివృద్ధి చెందిన చైనా, ఆస్ట్రేలియా దేశాల మాదిరిగా చిన్న పిల్లలకు అశ్లీల సైట్స్,సోషల్ మీడియా, స్మార్ట్ ఫోన్స్ వంటివి అందుబాటులో లేకుండా చాలా కఠినమైన చట్టాల అమలులోకి తేయాల్సిన తక్షణ కర్తవ్యం గురుతర బాధ్యత మన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పెద్దల భుజస్కందాలపై ఎంతైనా వుంది.ఏమైనా పిల్లల్లో రోజు రోజుకు అడుగంటిపోతున్న మానవతా విలువలను తిరిగి వారిలో పెంపొందింపజేసేలా, అదేమాదిరి తమ పిల్లలకు ఏమైనా చెడు స్నేహాలు,వ్యసనాలు ఉంటే సత్వరమే,తక్షణమే వాటిని వారు వదిలించుకునేలా వారి మనస్సులను ప్రక్షాళన చేయాల్సిన కర్తవ్యం,బాధ్యత ప్రతి యొక్క విద్యార్థుల తల్లిదండ్రులపై ఎంతైనా వుంది అనే మాట సత్య దూరం కాదు.అంతకుమించి చెడు పంథాలో వెళుతున్న పిల్లల నడవడికలో మార్పు తెచ్చేందుకు సైతం యుద్ధ ప్రాతిపదికన ఒక వైపు పిల్లల తల్లిదండ్రులు మరో వైపు ఉపాధ్యాయులు తీవ్ర కృషి చేయాల్సిన కాలం,తక్షణ అవసరం అసన్నమైంది.చీకట్లు కమ్ముకున్న పిల్లల జీవితాల్లో మనమంతా వెలుగులు నింపే ప్రయత్నం చేయడమే కాదు,అదేమాదిరి ఓ మానవతావాదులుగా కూడా ప్రతి ఒక్క ప్రజానీకం పిల్లలకు ఓ ఉజ్వల భవిష్యత్ ను ప్రసాదించేందుకు సైతం తమ శక్తి వంచన లేకుండా ప్రయత్నం గావిస్తే మాత్రం ఖచ్చితంగా,తప్పక నూటికి నూరు పాళ్ళు ఓ మంచి ఫలితం దక్కి తీరుతుంది అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు.నేటి పిల్లలు ఓ బాధ్యత గల రేపటి భారత పౌరులుగా ఎదగాలి కాని,ఓ విధ్వంసకర శక్తులుగా అసలు ఏ మాత్రం, ఎలాంటి పరిస్థితుల్లో ఎదగకూడదు! జై హింద్!మేరా భారత్ మహాన్.

– బుగ్గన మధుసూదనరెడ్డి, 9000369660

# నష్టాల్లో ముగిసిన సూచీలు

## సెన్సెక్స్ 236, నిఫ్టీ 84 పాయింట్లు చొప్పున నష్టం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నా.. మన మార్కెట్లు మాత్రం ఒడుదొడుకులకు లోనై తర్వాత నష్టాల్లో స్థిరపడ్డాయి. ఐటీ స్టాక్స్ రాణిం చినప్పటికీ.. మిగిలిన రంగాల షేర్లలో మాత్రం స్తబ్ధత నెలకొంది. నవంబర్ నెలకు సంబంధించిన రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలు నేటి సాయంత్రం వెలువడనున్న వేళ మదుపర్లు అప్రమత్తత పాటించడం గమనార్హం. సెన్సెక్స్ ఈ ఉదయం 81,476.76 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,526.14) నష్టాల్లో ప్రారంభమైనప్పటికీ.. కాసేపు లాభాల్లో కదలాడింది. తర్వాత నష్టాల్లోకి జారుకున్న సూచీ.. ఏ దశలోనూ కోలుకోలేదు. ఇంట్రాడేలో 81,211.64 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ. చివరికి 236.18 పాయింట్ల నష్టంతో 81,289.96 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 93.10 పాయింట్ల నష్టంతో 24,548.70 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.87గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎన్టీపీసీ, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా మోటార్స్, మారుతీ సుజుకీ, ఎల్ అండ్టీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్టెల్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్ షేర్లు లాభాల్లో ముగిశాయి.




అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73.68 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2747 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## 'మిడ్ నైట్ కార్నివాల్' ను ప్రారంభించిన టీవీఎస్ ఐక్యూబ్




బెంగుళూరు : భారతదేశంలో ఎక్కువ మంది ఇష్టపడే కుటుంబ ఈవీ, టీవీఎస్ ఐక్యూబ్ వాహనాలు రోడ్లపై 4,50,000ం కు చేరుకోవటా న్ని పురస్కరించుక నిర్వహి స్తున్న వేడుకలో భాగంగా, కస్టమర్లకు ఉత్తేజకరమైన మరియు రివార్డింగ్ అనుభ వాన్ని అందించడానికి తన తాజా ఇంటిగ్రేటెడ్ మార్కెటింగ్ కార్యక్రమం 'టీవీఎస్ ఐక్యూబ్ మిడ్నైట్ కార్నివాల్'ను దేశవ్యాప్తంగా ప్రారంభించింది. ఈ 10-రోజుల మహోత్సవం, డిసెంబర్ 12వ తేదీ ఉదయం 12:00 గంటల నుండి డిసెంబర్ 22న రాత్రి 11:59 గంటల వరకుజరుగనుంది. టీవీఎస్ ఐక్యూబ్ కొనుగోలుపై 100% క్యాష్బ్యాక్ను గెలుచుకునే అవకాశాన్ని వినియోగదారులకు అందిస్తుంది.

ఈ ప్రచారంలో భాగంగా, ఆఫర్ నడుస్తున్న కాలంలో టీవీఎస్ఐక్యూబ్ ని కొనుగోలు చేసే కస్టమర్ల నుండి ప్రతిరోజూ ఒక విజేతను ర్యాండమ్ గా ఎంపిక చేస్తారు, తద్వారా వారి కొనుగోలును పూర్తి ఉచితంగా మారుస్తారు.

## కంప్లియన్స్ 3.0 ప్రొఫెషనల్స్ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్



హైదరాబాద్ : టీమ్లీజ్ రెగ్టెక్ "కంప్లైయన్స్ 3.0: బియాండ్ యాక్సిడెంటల్ కంప్లియన్స్ " అనే ప్రత్యేక రౌండ్టేబుల్ను హైదరాబాద్లో ముగించింది. ఇండస్ట్రీ నుండి కంప్లియన్స్ ఆఫీసర్లు, లీగల్ కౌన్సెల్, మరియు కంపెనీ సెక్రటరీలు ఈ సమావేశంలో పాల్గొని భారతదేశంలోని విస్తరిస్తున్న రెగ్యులేటరీ భూభాగం, అలాగే స్థిరమైన కంప్లియన్స్ ఫ్రేమ్వర్క్లను అభివృద్ధి చేసే సమస్య మరియు మార్గదర్శకాలు గురించి లోతుగా చర్చించారు. సంక్లిష్టమైన వ్యవస్థను సరళీకరించడం, సంస్థల్లో కంప్లియన్స్ ఆధారిత సంస్కృతిని సృష్టించడం, మరియు సాంకేతిక నవీకరణను ప్రోత్సహించడం వంటి చర్యలు దేశంలో సమర్థవంతమైన రెగ్యులేటరీ వ్యవస్థను నిర్మించడంలో ముఖ్యమైన దశలుగా గుర్తించబడ్డాయి.

"కంప్లైయన్స్ అనేది కేవలం చట్టాన్ని పాటించడం మాత్రమే కాదు, ఒక సంస్థ యొక్క విలువలు మరియు దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా వ్యూహాత్మకమైన మరియు గమనించిన ఎంపికలు. ఈ రౌండ్టేబుల్ సూచించింది ఎలా సంయుక్తంగా, ఆవిష్కరణతో, మరియు నాయకత్వంతో కంప్లియన్స్ను ఒక సవాలుగా కాకుండా పోటీ ప్రయోజనంగా మార్చవచ్చో," టీమ్లీజ్ రెగ్టెక్ సీఈఓ మరియు సహ-ప్రతిష్ఠాపకుడు రిషి అగర్వాల్. అన్నారు.

## జగ్గయ్యపేట వేదికగా జీ తెలుగు పెళ్లిసందడి




హైదరాబాద్ : రెట్టింపు వినోదాన్ని ఎప్పటికప్పుడు ప్రత్యేక కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లే జీ తెలుగు తాజాగా జగ్గయ్యపేట వేదికగా అభిమానులకు అద్భుత అవకాశాన్ని అందించింది. మీ అభిమాన జీ తెలుగు సీరియల్స్ చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి, కలవారి కోడలు కనకమహాలక్ష్మి నటీనటులు తమ అభిమానులను నేరుగా కలిసేందుకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించింది. అభిమాన ప్రేక్షకుల మధ్య ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ ముఖ్యఅతిథిగా కోలాహలంగా జరిగిన కార్యక్రమం 'జీ తెలుగువారి పెళ్లిసందడి' ఈ ఆదివారం, డిసెంబర్ 15న మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం కానుంది

జీ తెలుగు చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సీరియల్ నుంచి లక్ష్మి (మాహి గౌతమి), మిత్ర (రఘు), కలవారి కోడలు కనకమహాలక్ష్మి సీరియల్ నుంచి విష్ణు విహారి (జైధనుష్), కనకమహాలక్ష్మి (యుక్తా మల్నాడ్)తోపాటు ఇతర నటీనటులు ఈ కార్యక్రమంలో పాల్గొని అభిమానులను పలకరించారు. డ్రామా జూనియర్స్ పిల్లలు, సరిగమప గాయనీగాయకులు తమ అద్భుత ప్రదర్శనలతో అలరించారు. జీ తెలుగు నటీనటులు తమ అభిమానులతో సెల్ఫీలు దిగడం, బహుమతులతో సర్ ప్రైజ్ చేయడంతోపాటు వారిని పలకరించి ముచ్చటించారు. అభిమానుల కేరితంలు, చప్పట్లతో సందడిగా సాగిన జీ తెలుగువారి పెళ్లిసందడి కార్యక్రమంలో చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి, కలవారి కోడలు కనకమహాలక్ష్మి సీరియల్స్ నటీనటులు చెరగని అనుభూతులు పంచారు.

# 500వ నెక్సా సర్వీస్ టచ్ పాయింట్ ప్రారంభించిన మారుతి సుజుకి




న్యూఢిల్లీ : మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ ఈరోజు తన 500వ నెక్సా సర్వీస్ టచ్పాయింట్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. 500వ నెక్సా టచ్ పాయింట్ మపుసా గోవాలో ఉంది. మారుతి సుజుకి ఎండీ సిఈఓ. హిసాషి టేకుచి మాట్లాడుతూ, "మారుతి సుజుకిలో, మేము 'కస్టమర్స్ ఫస్ట్' ఫిలాసఫీని గట్టిగా విశ్వసిస్తాము మరియు స్థిరంగా సౌలభ్యం మరియు ఉన్నతమైన కారు యాజమాన్య అనుభవాన్ని అందించడమే మా లక్ష్యం. మా వినియోగదారులకు. ఒక మార్గం ఏమిటంటే, మా కస్టమర్లకు దగ్గరవ్వడం, తద్వారా వారికి సమీపంలో మారుతి సుజుకి సర్వీస్ టచ్పాయింట్ని కనుగొనగలమన్న భరోసా ఉంటుంది.""మా వార్షిక ఉత్పత్తి మరియు అమ్మకాలను గణనీయంగా పెంచాలని మేము ప్లాన్ చేస్తున్నందున, మేము మా సేవా నెట్వర్క్ను ఏకకాలంలో బలోపేతం చేస్తాము. అరీనా మరియు నెక్సా సర్వీస్ టచ్పాయింట్లతో సహా మా సర్వీస్ నెట్వర్క్ను ప్రస్తుత 5,240 నుండి 8,000 ఆర్థిక ఏడాది 2030-31 నాటికి విస్తరించాలనేది మా ప్రణాళిక. మారుతి సుజుకి యొక్క మొట్టమొదటి నెక్సా సర్వీస్ వర్క్షాప్ జూలై 2017లో ప్రారంభించబడింది. దాని ఖరీదైన వర్క్షాప్లు, డిజిటల్ డిస్ప్లేతో కూడిన ప్రీమియం లాంజ్లు, కస్టమర్కి సమాచార ప్రవాహాన్ని మెరుగుపరచడానికి మొబైల్ యాప్ని ఉపయోగించడం మరియు మొదటి నుండి ముగింపు వరకు అంకితమైన సర్వీస్ మేనేజర్తో మారుతి సుజుకి ఒకదాన్ని సృష్టించింది. భారతదేశంలో కార్ సర్వీస్లో కొత్త బెంచ్మార్క్. అప్పటి నుండి, మారుతి సుజుకి తన నెక్సా సర్వీస్ టచ్పాయింట్లను క్రమంగా విస్తరించింది

# పోర్టబుల్ ఎయిర్ కంప్రెసర్ ఆవిష్కరించిన ఎల్జీ



గ్లోబల్ ఎయిర్ కంప్రెసర్ తయారీ రంగంలో ప్రముఖ సంస్థ ఎల్జి తన తాజా ఆవిష్కరణ పిజి 850%వా%-290 పోర్టబుల్ ఎయిర్ కంప్రెసర్ను 7వ బౌమా ఇండియా ఎక్స్పో సెంటర్, ఢిల్లీ లో ఆవిష్కరించింది. ఈవెంట్లో ఎల్జి అవుట్డోర్ బూత్ ఓజి 30 వద్ద ఇలక్ట్రిక్ పవర్డ్ పిజి 110 ఈ, పిజి 132 ఈ, పిజి 22 పిజి మరియు డీజిల్ పవర్డ్ పిజి 550-215 పోర్టబుల్ ఎయిర్ కంప్రెసర్ ప్రదర్శనలో ఉన్నాయి, వీటిని ఖనిజ తవ్వకాలు మరియు నిర్మాణ రంగంలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ఈ ట్రేడ్ షోలో 1000 కంటే ఎక్కువ ఎగ్జిబిటర్లు, 75,000 మంది సందర్శకులు, మరియు నిర్మాణం, మైనింగ్, తయారీ రంగాల తయాదీ దారులు పాల్గొననున్నారు. పిజి 850 ఎస్-290 వినియోగదారులకు సులభతరం చేయడానికి రూపొం దించబడింది, తద్వారా నిర్వహణ పనులు తేలికగాను, ఉత్పత్తి సామర్థ్యం మెరుగుపడగాను ఉంటాయి. సింగిల్-సైడెడ్ సర్వీస్ యాక్సెస్ అన్ని కంట్రోల్ సిస్టమ్ భాగాలకు సులభంగా చేరుకునేలా చేస్తుంది. డస్ట్ప్రూఫ్ కంట్రోలర్ పిడుగుల పరిస్థితుల్లోనూ విశ్వసనీయమైన పనితీరును నిర్ధారిస్తుంది. ఈ పిజి 850 ఎస్-290 విశ్వసనీయత, సమర్థత, మరియు తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారాలను అందించడానికి ఉత్తమ భాగస్వామిగా నిలుస్తుంది. తక్కువ ఇంధ న వినియోగంతో లోతైన డ్రిల్లింగ్ అవసరాల కోసం లేదా ధూళి మరియు కఠిన భూభాగాలలో స్థిరమైన ఆపరేషన్ల కోసం, పిజి 850 ఎస్-290 మైనింగ్ మరియు నిర్మాణ రంగాల్లో పెరుగుతున్న డిమాండ్లను తీర్చడానికి సిద్ధంగా ఉంది. ఎల్జి, కంప్రెస్డ్ ఎయిర్ టెక్నాలజీలో 64 ఏళ్ల అనుభవం, 120 దేశాల్లో కార్యకలాపాలు, మరియు 2 మిలియన్ల ఇన్స్టాలేషన్లు కలిగి ఉంది. ఈ సంస్థ 400ం కంప్రెస్డ్ ఎయిర్ సిస్టమ్ల పోర్ట్ఫోలియోతో విశ్వసనీయత, సమర్థత, మరియు ఖర్చు పరంగా కొత్త ప్రమాణాలను సెట్ చేస్తోంది.

# ఐటీసీ నిమైల్ క్లీన్ ఈక్వల్ మిషన్




భారతదేశంలో విశ్వసనీయ గృహ పరిశుభ్రత బ్రాండ్, వేపతో తయారైన ఐటీసీ నిమైల్ తన క్లీన్ ఈక్వల్ మిషన్ ద్వారా మరింత బాధ్యతాయుతమైన భవిష్యత్తు వైపు ఒక స్పృహతో ముందడుగు వేసింది. పలు నివాసాలలో ఇంటి పనులను, ముఖ్యంగా శుభ్రపరిచే ప్రాథమిక బాధ్యతను మహిళలు తీసుకుంటారు. ఆ పని వారే చేయాలని ఎక్కువ మంది భావిస్తూ ఉంటారు. తదుపరి తరంలో అవగాహన పెంచడం, దీన్ని ప్రేరేపించడం ద్వారా శుభ్రపరచడంలో సమానత్వాన్ని పెంపొందించేందుకు అనువుగా ఈ కార్యక్రమాన్ని సంస్థ రూపొందించింది. క్లీన్ ఈక్వల్ మిషన్ అనేది భాగస్వామ్య బాధ్యతగా శుభ్రపరచడాన్ని ప్రోత్సహించేందుకు, పిల్లల కోసం వినూత్నమైన విద్యా మాడ్యూల్ను కలిగి ఉంది. సమాజంలో మార్పు తీసుకువచ్చే ప్రయత్నంలో భాగంగా, ఇది నేటి తరం బాలలకు శుభ్రంగా ఉండడం, పరిశుభ్రతకు సంబంధించిన ప్రాథమిక అంశాలతో పాటు స్వాతంత్ర్యం, సమానత్వపు లోతైన భావనతో ఎదిగేందుకు వీలు కల్పిస్తుంది.

హైదరాబాద్లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మహిళల డబుల్స్ (టెన్నిస్)లో మాజీ ప్రపంచ నంబర్ 1, సానియా మీర్జా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సానియా మీర్జాతో పాటు ఐటిసి లిమిటెడ్ మార్కెటింగ్, పర్సనల్ కేర్ ప్రొడక్ట్స్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ శ్రీనివాస్, గీతాంజలి దేవ్శాల ప్రిన్సిపల్, గీతాంజలి గ్రూపు విద్యా సంస్థల డైరెక్టర్ మాధవి చంద్ర మరియు గ్లెన్ డొమన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన నిష్ణాతులైన విద్యావేత్త, పేరెంటింగ్ మెంటార్ కిరణ్మయి చౌదరితో కలిసి క్రియాశీలకమైన చర్చాగోష్ఠిని నిర్వహించారు. ది ఇన్స్టిట్యూట్స్ ఫర్ అచీవ్మెంట్ ఆఫ్ హ్యూమన్ పొటెన్షియల్, ఫిలడెల్ఫియా, యూఎస్ఏకు చెందిన కిరణ్మయి చౌదరి క్లీన్ ఈక్వల్ ఇంటరాక్టివ్ వర్క్షాప్లో పాల్గొన్న తల్లిదండ్రులను మరింత మార్గదర్శనం చేశారు. ఈ చొరవను సానియా మీర్జా ప్రశంసిస్తూ, "ఐటిసి నిమైల్ క్లీన్ ఈక్వల్ మిషన్లో భాగంగా ఉండడాన్ని నేను గౌరవంగా భావిస్తున్నాను. ఈ ప్రయత్నం నా విలువలు, బాధ్యతాయుతమైన తల్లిదండ్రుల అవసరాన్ని లోతుగా ప్రతిధ్వనిస్తుంది. ఇది కేవలం శుభ్రపరచడం కన్నా ఎక్కువబీ ఇది భాగస్వామ్య బాధ్యత భావాన్ని పెంపొందించడం, ఆకట్టుకునే విధంగా చిన్న వయస్సు నుంచే సమానత్వం మనస్తత్వాన్ని పెంపొందించడానికి సంబంధించిన అంశం. మనలాంటి తల్లిదండ్రులు, పాఠశాలలు, పిల్లలు మరింత సమానమైన మరియు బాధ్యతాయుతమైన రేపటి కోసం సమిష్టిగా కలిసి పని చేసేలా ప్రోత్సహించే ఈ చర్చాగోష్ఠిని నిర్వహించినందుకు ఐటీసీ నిమైల్ బృందాన్ని నేను తప్పక అభినందించాలి!" అని పేర్కొన్నారు.

# న్యూజిలాండ్లో పెరుగుతున్న అంతర్జాతీయ విద్యార్థులు




న్యూజిలాండ్ అంతర్జాతీయ విద్యా రంగం బలంగా పుంజుకుంటోందని, సంవత్సరానికి 24 శాతం మరియు 2023 మొత్తాల కంటే 6 శాతం పెరిగిందని తృతీయ విద్య మరియు నైపుణ్యాల మంత్రి పెన్నీ సిమండ్స్ చెప్పారు. "జనవరి నుండి ఆగస్ట్ 2024 మధ్య 73,535 నమోదులతో, గత ఏడాదిలో చూసిన దానికంటే ఈ సంవత్సరం కేవలం రెండు టర్మ్లో ఎక్కువ నమోదులు సాధించబడ్డాయి" అని "అంతర్జాతీయ విద్యార్థుల నమోదులో ఈ బలమైన వృద్ధి న్యూజిలాండ్ యొక్క అధిక-నాణ్యత విద్యకు ప్రపంచ ఖ్యాతిని సూచిస్తుంది. ఈ విద్యార్థులు మా క్యాంపస్లను సుసంపన్నం చేయడమే కాకుండా దేశవ్యాప్త ఉద్యోగాలు, స్థానిక వ్యాపారాలు మరియు కమ్యూనిటీలకు దోహదపడే మా ఆర్థిక వ్యవస్థను గణనీయంగా పెంచుతారన్నారు. "ఎన్రోల్మెంట్లు 2023 నుండి జాతీయ పునరుద్ధరణతో పాటు గణనీయమైన ప్రాంతీయ లాభాలను చూపుతున్నాయి. గిస్బోర్న్ 126 శాతం పెరుగుదలతో విశేషమైన వృద్ధిని చవిచూసింది, మార్ల్బరో 45 శాతం పెరుగుదలను కలిగి ఉంది, హాక్స్ బే 28 శాతం పెరిగింది మరియు వైకాటో 26 శాతం పెరిగింది. "విశ్వవిద్యాలయాలు మరియు పాఠశాలలు వృద్ధిని పెంచుతున్నాయి, విశ్వవిద్యాలయాలు 31,345 అంతర్జాతీయ విద్యార్థులను నమోదు చేసుకున్నాయి, 14 శాతం పెరుగుదల మరియు పాఠశాలలు 33 శాతం పెరిగి 16,815 మంది విద్యార్థులకు, ఇందులో 69 శాతం ప్రాథమిక పాఠశాల నమోదులు పెరిగాయి. నిధులతో కూడిన ప్రైవేట్ శిక్షణా సంస్థలు కూడా గతేడాదితో పోలిస్తే 80 శాతం పెరిగాయి. "మూల మార్కెట్లలోని వైవిధ్యం మన విద్యా రంగాన్ని బలపరుస్తుంది. చైనా మరియు భారతదేశం ముందంజలో ఉండగా, యుఎస్, థాయ్లాండ్, జర్మనీ, శ్రీలంక మరియు ఫిలిప్పీన్స్ నుండి నమోదులు పెరిగాయి, ఇప్పుడు ఒక్కొక్కటి అంతర్జాతీయ విద్యార్థులలో 3 శాతం సహకరిస్తోందన్నారు.

## ఒంగోలులో సౌత్ ఇండియా షాపింగ్మాల్ ప్రారంభం!



సౌత్ ఇండియా షాపింగ్ మాల్ 38వ షోరూమ్ను ఒంగోలులో ప్రముఖ నటి కుమారి శ్రీలీల జ్యోతి ప్రజ్వలన చేసి, సరికొత్త షోరూమ్కు శుభారంభం చేశారు 2024 డిసెంబరు 12న వస్త్రప్రియుల కోసం ఆవిష్కరించింది , ఒంగోలు శాసనసభ సభ్యులు దామచర్ల జనార్ధన రావు , సంత నూతల పాడు శాస న సభ సభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ మేయర్, ఒంగోలు , శ్రీమతి గందాడ సుజాత , 48వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి వేమూరి భవాని తదితరులు ముఖ్యఅతిథులు గా విచ్చేసి న ఈ కార్యక్రమ అతిథుల కు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సంస్థ డైరెక్టర్లు సురేశ్ సీర్ణ, అభినయ్, రాకేశ్, కేశవ్ స్వాగతం పలికారు. అదే సమయంలో ఒంగోలు పరిసర ప్రాంత వస్త్రప్రియుల అభిరుచులను దృష్టిలో ఉంచుకుని విశేష సేవలు అందిస్తున్న సౌత్ ఇండియా షాపింగ్మాల్ వారి అంకిత భావాన్ని ప్రశంసిస్తున్న కొనుగోలుదారు లందరి కీ సంస్థ డైరెక్టర్లు తమ హృదయపూర్వక కృతజ్ఞతలను, సంతోషాన్నీ వ్యక్తం చేశారు

## ఆధార్ హౌసింగ్ పిఎమే ఉత్సవ్





హైదరాబాద్ : ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన-అర్బన్ 2.0 ద్వారా హైదరాబాద్లో ఇంటి యాజమాన్యాన్ని మరింత సరసమైనదిగా చేయడానికి ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ కట్టుబడి ఉంది. ఈ ప్రభుత్వ కార్యక్రమం గురించి అవగాహనను పెంపొందించడం మరియు తదనంతరం గృహ రుణాలకు సౌకర్యవంతమైన అవకాశాన్ని అందించే లక్ష్యంతో, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ డిసెంబర్ 12 నుండి 15, 2024 మధ్య తమ శాఖ కార్యాలయంలో స్పాట్ సాంక్షన్ క్యాంప్ను నిర్వహిస్తోంది. ఈ స్పాట్ సాంక్షన్ క్యాంప్ హైదరా బాదులో నివసిస్తున్న కస్టమర్లకు మాత్రమే ప్రయోజనం చేకూర్చడం కాకుండా కూకట్పల్లి, మహబూబ్నగర్, వనపర్తి, షాద్నగర్ వంటి చిన్న నగరాల్లో నివసిం చే జనాభాకు సైతం ప్రయోజనం చేకూర్చనుంది. ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ & సీఈఓ రిషి ఆనంద్ మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ ఇంటికి యజమాని కావటానికి అర్హులని మేము విశ్వసిస్తున్నాము. ఇంటి యాజమాన్యం అనేది సుదూర స్వప్నం కాకూడదు, అది అందరికీ చేరుకోగల లక్ష్యం కావాలి. మరీ ముఖ్యంగా సమాజంలోని ఆర్థికంగా బలహీన వర్గాల వారికి ! పిమే-యు 2.0 పథకం యొక్క ప్రాథమిక రుణ భాగస్వామిగా, మేము వ్యక్తులు కుటుంబాలకు వారి స్వంత ఇంటి కల చేరుకోవడానికి అవసరమైన వనరులను అందించడం ద్వారా ప్రోత్సహించడానికి అంకిత భావంతో ఉన్నాము. మా స్పాట్ సాంక్షన్ క్యాంపులు ఔత్సాహిక గృహయజమానులకు వారి కలల ఇంటిని కొనుగోలు చేసే మొత్తం ప్రక్రియలో అవసరమైన మార్గదర్శకత్వంతో సహాయపడతాయి.." అని అన్నారు. హోమ్ లోన్ లను పొందుతున్న కస్టమర్లు రూ. 1.80 లక్షలు వరకు సబ్సిడీని పొందవచ్చు

## లాపిస్ టెక్నాలజీస్ బిజినెస్ ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం



హైదరాబాద్ : లాపిస్ టెక్నాలజీస్ తన బిజినెస్ ఇన్నోవేషన్ సెంటర్ను తార్బండ్ సమీపంలోని కార్పొరేట్ కార్యాలయంలో ప్రారంభించింది. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ సహకారంతో రూపొందించిన ఈ కేంద్రం.. ఎల్జీ విస్తృత శ్రేణి ఇన్ఫర్మేషన్ డిస్ప్లే ఉత్పత్తులు, సిస్టమ్ఏసీలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రారంభో త్సవంలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బి2బి ఐడి సొల్యూషన్స్ హెడ్ హేమేందు సిన్హా పాల్గొన్నారు. ఈ కేంద్రాన్ని సందర్శించేవారు ఇన్ఫర్మేషన్ డిస్ ప్లేలు, కమర్షియల్ ఎయిర్ కండిషనర్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సొల్యూషన్స్ ప్రొడక్ట్ లతో సహా ఎల్జీ వారి విస్తృత శ్రేణి ఉత్పత్తు లను చూడగలిగే అవకాశం ఉంటుంది. వ్యాపారాలతో పాటు క్లయింట్లు ఇక్కడ ఉన్న ఎల్జీ వారి అత్యాధునిక ఉత్పత్తులను రియల్ టైంలో అన్వేషించడానికి, పరీక్షించడానికి ఇక్కడున్న ఇంటరాక్టివ్ వాతావరణం వీలు కల్పిస్తుంది. ఈ సందర్భంగా హేమేందు సిన్హా మాట్లాడుతూ, "మా విజయానికి భాగస్వాములు కీలకమని మేము విశ్వసిస్తున్నాము. లాపిస్ ఇన్నోవేషన్ సెంటర్ కేవలం ఉత్పత్తులు మాత్రమే కాదు- ఇది సమగ్ర పరిష్కారాలను అందిస్తుంది.

## శామ్సంగ్ గెలాక్సీ ఎస్24 స్మార్ట్ఫోన్ విడుదల




గురుగ్రామ్ : శామ్సంగ్, భారతదేశంలోని ప్రముఖ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, దాని ఫ్లాగ్షిప్ మొబైల్ పరికరాల యొక్క ఎంటర్ప్రైజ్ ఎడిషన్, గ్యాలక్సీ ఎస్24 అల్ట్రా మరియు గ్యాలక్సీ ఎస్24ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. శామ్సంగ్ ఇండియా వైస్ ప్రసిడెంట్ ఆకాష్ సక్సేనా మాట్లాడేతూ "శామ్సంగ్ ఎంటర్ప్రైజ్ ఎడిషన్ గెలాక్సీ 24 అల్ట్రా మరియు గెలాక్సీ %వా%24 భారతదేశం యొక్క వేగంగా డిజిటలైజ్ అవుతున్న వ్యాపార వాతావరణంలో నమ్మదగిన, సురక్షితమైన మరియు నిర్వహించదగిన పరికరాల కోసం పెరుగుతున్న డిమాండును తీర్చాయి. డేటా భద్రత, దీర్ఘకాలిక పరికర మద్దతు మరియు మరియు శీఘ్ర సెటప్ వంటి ఫీచర్లతో, వ్యాపారాలు తమ మొబైల్ కార్యకలాపాలపై నియంత్రణలో మరియు విశ్వసనీయంగా ఉండటానికి ఇవి సహాయపడతాయి.

# సెన్ హైజర్ మరియు క్రెస్ట్రాన్ కాన్ఫరెన్సింగ్ సొల్యూషన్స్




హైదరాబాద్, : ఆడియో టెక్నాలజీలో గ్లోబల్ లీడర్ అయిన సెన్హైజర్ మరియు వీడియో కాన్ఫరెన్సింగ్ సొల్యూషన్స్లో ప్రముఖ క్రెస్ట్రాన్ లు సమావేశాలు నిర్వహించే విధానాన్ని సమూలంగా మార్చే లక్ష్యంతో కాన్ఫరెన్సింగ్ టెక్నాలజీలో తమ అద్భుతమైన పురోగతిని ప్రదర్శించాయి. హైదరాబాద్లోని ఐటిసి కోహినూర్లో జాయింట్ ఎక్స్పీరియన్స్ కార్యక్రమం జరిగింది, ఇది ఆడియో %ఎ% విజువల్ పరిశ్రమ నుండి 150 మంది నిపుణులను ఆకర్షించింది, అందరూ రెండు కంపెనీలు అందించిన లీనమయ్యే కాన్ఫరెన్సింగ్ సొల్యూషన్లను అన్వేషించడానికి ఆసక్తిని ప్రదర్శించారు.

సెన్హైజర్ తమ టీమ్కనెక్ట్ ఫ్యామిలీలో భాగంగా దాని ట్రూ వాయిస్లిఫ్ట్ సొల్యూషన్లను పరిచయం చేసింది, ప్రొఫెషనల్ సెట్టింగ్లలో మెరుగైన కమ్యూనికేషన్ కోసం ఉన్నతమైన ఆడియో స్పష్టత మరియు ఇంటెలిజిబిలిటీని ఇది నొక్కి చెప్పింది. ఇది క్రెస్ట్రాన్ మరియు సెన్హైజర్ ఉత్పత్తుల యొక్క సౌకర్యవంతమైన ఏకీకరణ మరియు అధునాతన సామర్థ్యాలను మరింతగా ప్రదర్శించింది, ఏవి పరిశ్రమకు ఒక కొత్త ప్రమాణాన్ని ఏర్పరచింది మరియు హాజరైన వారిని భవిష్యత్తు ఆవిష్కరణల కోసం సిద్ధమయ్యేలా ఉత్సాహంగా ఉంచింది. ఈ సెటప్ వారు సెన్హైజర్ యొక్క ట్రూ వాయిస్ లిఫ్ట్ సాంకేతికత యొక్క ప్రయోజనాలను ప్రత్యక్షంగా పొందేందుకు అనుమతించింది. అదనపు మైక్రోఫోన్ల అవసరం లేకుండా గది అంతటా స్పష్టమైన ఆడియోను ఇది నిర్ధారిస్తుంది. అదనంగా, ప్రదర్శన ఆటోమేట్ వీఎక్స్ ఆటోమేటిక్ కెమెరా ప్రీసెట్ రీకాల్ ప్లగిన్ను ప్రదర్శించింది. ఈ ఇంటెలిజెంట్ ఫీచర్ మైక్రోఫోన్ల నుండి ఆడియో డేటా ఆధారంగా యాక్టివ్ స్పీకర్ను ఫ్రేమ్ చేయడానికి కెమెరాలను ఆటోమేటిక్ గా మారుస్తుంది, హైబ్రిడ్ సమావేశాలు లేదా ప్రెజెంటేషన్ల సమయంలో ప్రతి ఒక్కరూ స్పష్టంగా కనిపిస్తారని నిర్ధారిస్తుంది. ఈ కార్యక్రమంలో సెన్హైజర్ ఇండియా బిజినెస్ కమ్యూనికేషన్ డైరెక్టర్ ఆఫ్ సేల్స్ నవీన్ శ్రీధర మాట్లాడుతూ, "సెన్హైజర్ వద్ద , ఏకీకృత కమ్యూనికేషన్ల భవిష్యత్తును పునర్నిర్వచించాలనే మా నిబద్ధతకు మేము గర్విస్తున్నాము. టీమ్కనెక్ట్ ఫ్యామిలీలో ట్రూ వాయిస్లిఫ్ట్ సొల్యూషన్ల ఏకీకరణ వ్యాపార కమ్యూనికేషన్ను మార్చాలనే మా దృష్టిని ప్రతిబింబిస్తుంది. మేము గది పరిమాణం, కాన్ఫిగరేషన్ మరియు కమ్యూనికేషన్ అవసరాలతో సహా వివిధ కస్టమర్ అవసరాలను తీర్చగల విస్తృత శ్రేణి అనుకూల పరిష్కారాలను అందిస్తున్నాము.." అని అన్నారు. ఆయన మాట్లాడుతూ " క్రెస్ట్రాన్తో మా భాగస్వామ్యంతో భారతదేశ మార్కెట్లో మా వృద్ధి మరియు విజయాలు గణనీయంగా బలపడ్డాయి, ఈ ప్రాంతంలో మా వ్యాపారానికి మద్దతు ఇవ్వడంలో మరియు విస్తరించడంలో వీరి భాగస్వామ్యం కీలకంగా ఉంది.." అని అన్నారు.

# దద్దరిల్లిన దండకారణ్యం..

## ఏడుగురు మావోయిస్టులు మృతి


రాయ్పూర్ : ఛత్తీస్గఢ్ దండకారణ్యం మళ్లీ తుపాకుల మోతతో దద్దరిల్లింది. నారాయణ్పూర్ జిల్లాలోని అబూజ్మడ్ అటవీ ప్రాంతంలో భద్రతా సిబ్బంది, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్కౌంటర్ లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు.
యాంటీ నక్సల్ ఆపరేషన్లో భాగంగా ఛత్తీస్గఢ్లోని నారాయణ్పూర్, దంతెవాడ, జగదల్పూర్, కొండగావ్ జిల్లాల భద్రతా బలగాలు బస్తర్ పరిధిలోని అబూజ్మడ్ అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. డీఆర్జీ, ఎస్టీఎఫ్, సీఆర్పీఎఫ్ దళాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో దండకారణ్యంలో కూంబింగ్ చేస్తుండగా భద్రతాబలగాలపైకి మావోయిస్టులు కాల్పులకు దిగారు. దీంతో దళాలు ఎదురుకాల్పులు జరిపాయి. తెల్లవారుజామున 3 గంటల నుంచి ఈ ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు ఏడుగురు మావోయిస్టులు మృతిచెందినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ సంఖ్య పెరిగే అవకాశముంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో మావోయిస్టుల కోసం ముమ్మర గాలింపు చేపట్టారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది.



# నేడు ప్రయాగ్ రాజ్‌కు ప్రధాని

- సంగమ్ స్థలంలో పూజ, దర్శనం
- రూ.6670 కోట్ల కు పైగా విలువై న అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం
- వీటిలో 10 కొత్త రోడ్ ఓవర్ బ్రిడ్జు , శాశ్వత స్నాన ఘట్టా లు
- 'స్వచ్ఛ గంగ', 'నిర్మల గంగ' భావన కలిగేలా చర్య లు
- 2025కు మహాకుంభ్ మేళా భక్తుల కు కుంభ్ సహాయ క్ మార్గ దర్శనం

ప్రయాగ్రాజ్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ డిసెంబరు 13న ఉత్తరప్రదేశ్ను సందర్శించనున్నారు. ఆయన ప్రయాగ్రాజ్కు వెళ్ళి, మధ్యాహ్నం సుమారు 12 గంటల 15 నిమిషాలకు సంగమ్ స్థలానికి చేరుకొని పూజ, దర్శనం కార్యక్రమాల్లో పాలుపంచుకొంటారు. మధ్యాహ్నం దాదాపు 12 గంటల 40 నిమిషాలకు అక్షయ వట వృక్షానికి పూజచేసి, ఆ తరువాత హనుమాన్ మందిర్, సరస్వతీ కూప్లో దర్శనం, పూజాది కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం ఇంచుమించు ఒంటిగంటన్నరకు ఆయన మహాకుంభ్ ప్రదర్శన స్థలాన్ని చేరుకొని, ఆ ప్రదేశమంతా కలియతిరుగుతారు. ఈ కార్యక్రమం పూర్తయిన తరువాత, మధ్యాహ్నం సుమారు 2 గంటలకు రూ.6670 కోట్లకు పైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రయాగ్రాజ్లో ప్రారంభిస్తారు. మహాకుంభ్ 2025ను దృష్టిలో పెట్టుకొని పూర్తి చేసిన వివిధ ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించనున్నారు. వీటిలో 10 కొత్త రోడ్ ఓవర్ బ్రిడ్జు (ఆర్ఓబీస్) లేదా ఫ్లైఓవర్లు, శాశ్వత స్నాన ఘట్టాలు, నదీముఖానికి చేర్చే రహదారులు, తదితర ప్రాజెక్టులు భాగంగా ఉన్నాయి. ప్రయాగ్రాజ్కు చేరుకోవడానికి ఎలాంటి ఇబ్బంది ఎదురవకూడదనే ఉద్దేశంతో అక్కడ మౌలిక సదుపాయాలను పెంచడానికి ఉద్దేశించిన వివిధ రహదారి ప్రాజెక్టులివి. 'స్వచ్ఛ గంగ', 'నిర్మల గంగ' భావనకు కట్టుబడ్డ ప్రధానమంత్రి, ఆ దృక్పథంలో భాగంగా గంగానదికి దారితీస్తున్న చిన్న కాలవలను వేరే చోట్లకు మళ్ళించేందుకు, ఆ కాలవల నీటిని శుద్ధి చేసేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టుల్ని కూడా ప్రారంభించనున్నారు. దీనితో, ఇక కలుషిత జలాన్ని నదిలోకి పంపించడానికి ఆస్కారమంటూ ఉండదు. తాగునీటికి, విద్యుత్తుకు సంబంధించిన వివిధ మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను కూడా ప్రధాని ప్రారంభిస్తారు.
భరద్వాజ్ ఆశ్రమ్ కారిడార్, శృంగ్వేర్పూర్ ధామ్ కారిడార్లతోపాటు ఇతర ప్రధాన దేవాలయ కారిడార్లను ప్రధాని ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్టులు భక్తులకు మెరుగైన సంధాన సదుపాయాన్ని సమకూర్చడంతోపాటు ఆధ్యాత్మిక ప్రధాన పర్యటనకు ఊతాన్ని ఇస్తాయి.
కుంభ్ సహాయక్అ నే చాట్బాట్ ను కూడా ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. ఇది మహాకుంభ్ మేళా 2025కు సంబంధించి భక్తులకు మార్గదర్శనం చేయడంతో పాటు కార్యక్రమాలకు సంబంధించిన తాజా సమాచారాన్ని అందిస్తుంటుంది.



**మహిళా సాధికారతను పెంపొందించేలా జల్ జీవన్ మిషన్**
మహిళా సాధికారతను, ప్రత్యేకించి మన గ్రామీణ ప్రాంతాల్లో మహిళల సాధికారతను జల్ జీవన్ మిషన్ పెంపొందింపచేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు స్పష్టంచేశారు. స్వచ్ఛమైన నీరు మహిళలకు వారి ఇంటి ముంగిటే లభిస్తుండడంతో, వారు ఇక నైపుణ్యాభివృద్ధిపైన, స్వయంసమృద్ధిపైన దృష్టిని కేంద్రీకరించగలుగుతారని ఆయన అన్నారు.
సామాజిక మాధ్యమం ఎక్స్లో ఒక దృశ్యప్రధాన సందేశాన్ని ప్రధాని పేర్కొన్నారు: "జల్ జీవన్ మిషన్ మహిళా సాధికారతను, ప్రత్యేకించి మన గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సాధికారతను మరింత మేలైన దృష్టికోణంతో ముందుకు తీసుకుపోతోంది. స్వచ్ఛమైన నీరు మహిళలకు వారి ఇంటి వద్దే అందుబాటులోకి రావడంతో, వారు ఇక నైపుణ్యాభివృద్ధిపైన, స్వయంసమృద్ధిపైన తమ దృష్టిని కేంద్రీకరించగలుగుతారు". అని తెలిపారు

# వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లుకు కేంద్రకేబినెట్ ఓకే



న్యూఢిల్లీః పార్లమెంట్ శీతాకాల సమావేశాల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం కీలక సమావేశం జరిగింది. ఈ క్రమంలో కేంద్ర మంత్రివర్గం 'ఒక దేశం ఒక ఎన్నికల' బిల్లుకు ఆమోదం తెలిపింది. ఇప్పుడు శీతాకాల సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం దీనిని లోక్సభలో ప్రవేశపెట్టనుంది. అంతకుముందు 'ఒకే దేశం, ఒకే ఎన్నికలు'పై కోవింద్ కమిటీ నివేదికను సెప్టెంబర్ 18న కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. 2019లో 73వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఒకే దేశం, ఒకే ఎన్నికలు అనే ఆలోచనను ప్రధాని మోదీ తొలిసారిగా ప్రతిపాదించారు. 2024లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ దీనిపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# మహిళలకు ప్రతినెలా రూ.2,100 ఆర్థికసాయం

## ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అసెంబ్లీ ఎన్నికల హామీ



డిల్లీ: దేశ రాజధాని దిల్లీలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈక్రమంలోనే ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా తాము మళ్లీ అధికారంలోకి వస్తే మహిళలకు ప్రతి నెలా రూ.2,100 ఆర్థికసాయం చేస్తామని ప్రకటించారు. 'నేను ప్రతి మహిళకు రూ.వెయ్యి ఇస్తానని హామీ ఇచ్చాను. ఈ ప్రతిపాదనకు గురువారం ఉదయం మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మరో 10-15 రోజుల్లో ఎన్నికల తేదీలు ప్రకటించే అవకాశం ఉంది. కాబట్టి ఇప్పుడు ఈ డబ్బు అభ్యర్థుల ఖాతాల్లో బదిలీ చేయడం సాధ్యం కాదు. మరోవైపు ద్రవ్యోల్బణం కారణంగా ఆ మొత్తం చాలదని పలువురు మహిళలు నా దృష్టికి తీసుకొచ్చారు. అందుకే నెలకు రూ.2,100 ఇవ్వాలని నిర్ణయించాం. అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన దరఖాస్తులు రేపటినుంచి స్వీకరిస్తాం' అని కేజ్రీవాల్ తెలిపారు. ఇదిలాఉండగా.. ఇటీవల దిల్లీ ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల వరకు లైఫ్ ఇన్సూరెన్స్ ఇస్తామని కేజ్రీవాల్ ప్రకటించారు. దీంతోపాటు రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా అందిస్తామని, వారి కుమార్తెల పెళ్లిళ్లకు రూ.లక్ష ఆర్థికసాయం, ఆటోవాలాలకు యూనిఫాం అలవెన్స్ కింద ఏడాదికి రెండుసార్లు రూ.2,500 చొప్పున ఇస్తామని హామీల వర్షం కురిపించారు.



# డొనాల్డ్ ట్రంప్‌కు అరుదైన అవకాశం

వాషింగ్టన్: ఇటీవలే ముగిసిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఘన విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్.. ఇక ప్రమాణ స్వీకారానికి సమాయాత్తమౌతోన్నారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా జనవరి 20వ తేదీన అధ్యక్షుడిగా ప్రమాణం చేయనున్నారు. ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ ప్రమాణం చేస్తారు. మొన్నటి ఎన్నికల్లో 312 ఎలక్టోరల్ ఓట్లతో సునామీ సృష్టించారు డొనాల్డ్ ట్రంప్. 49.9 శాతం ఓట్లతో అధ్యక్ష పీఠాన్ని కైవసం చేసుకున్నారు. ఆయనకు పోల్ అయిన మొత్తం ఓర్ల సంఖ్య ఏడు కోట్లను దాటింది. 7,72,68,289గా లెక్క తేలింది. ఈ ఎన్నికలను ట్రంప్ ఏకపక్షంగా మార్చివేశారు తన ఛరిష్మాతో. డొనాల్డ్ ట్రంప్ ప్రత్యర్థి, డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హ్యారిస్కు పడ్డ ఓట్ల శాతం 48.4. మొత్తంగా 7,49,82,822 ఓట్లకే ఆమె పరిమితం కావాల్సి వచ్చింది. 2019 నాటి ఎన్నికల్లో డెమొక్రాట్లకు పట్టం కట్టిన కొన్ని కీలక రాష్ట్రాలు ఈ దఫా స్వింగ్ అయ్యాయి. రిపబ్లికన్ల వైపు మొగ్గు చూపాయి. ఈ స్థాయిలో ఘన విజయాన్ని సాధించిన డొనాల్డ్ ట్రంప్ను పర్సన్ ఆఫ్ ది ఇయర్ 2024గా ఎంపిక చేసింది ప్రతిష్ఠాత్మక టైమ్ మేగజైన్. ఈ అరుదైన గుర్తింపును పొందడం ఆయనకు ఇది రెండోసారి. 2016లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించినందుకు అప్పుడు కూడా పర్సన్ ఆఫ్ ది ఇయర్గా ఎంపికయ్యారు. ఈ ఏడాది ఈ అవార్డ్ కోసం 10 మంది పేర్లను షార్ట్ లిస్ట్ చేసింది. డొనాల్డ్ ట్రంప్తో పాటు కమలా హ్యారిస్, కేట్ మిడిల్టన్, ఎలాన్ మస్క్, బెంజమిన్ నెతన్యాహు, మార్క్ జుకర్బర్గ్, యులియా నవాల్నాయా, జెరోమ్ పావెల్, జో రొగాన్, క్లాడియా షెన్బామ్ పేర్లను తుది పరిశీలనకు తీసుకుంది. వారిలో ట్రంప్ను ఎంపిక చేసింది. గత ఏడాది అమెరికన్ పాప్ స్టార్ టేలర్ స్విఫ్ట్.. ఈ ఘనతను సాధించారు. 2020లో అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్, ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ను ఎంపిక చేసింది టైమ్ మేగజైన్. అమెరికా కాలమానం ప్రకారం గురువారం ఉదయం ప్రారంభం అయ్యే న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ట్రేడింగ్ ఓపెనింగ్ బెల్ను సైతం ట్రంప్ మోగించనున్నారు.

# పురుషులకూ గౌరవ మర్యాదలుంటాయి

- మలయాళం సీనియర్ నటుడు, దర్శకుడు బాలచంద్ర మేనను కి ఊరట
- బెయిల్ మంజూరు చేసిన కేరళ హైకోర్ట్

తిరువనంతపురం : సమాజంలో మహిళలకే కాదు, పురుషులకు కూడా గౌరవ మర్యాదలు ఉంటాయని కేరళ హైకోర్ట్ వ్యాఖ్యానించింది. ఓ నటితో అసభ్యంగా ప్రవర్తించారన్న అభియోగాలపై సీనియర్ నటుడు, దర్శకుడు బాలచంద్ర మేనన్పై నమోదైన కేసు విచారణ సందర్భంగా కేరళ హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. అంతేకాదు ఈ కేసులో సదరు నటుడికి ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళల స్థితిగతులపై జస్టిస్ హేమ కమిటీ నివేదిక వెలుగులోకి వచ్చిన అనంతరం, గతంలో తామూ వేధింపులు ఎదుర్కొన్నామంటూ అనేక మంది నటీమణులు బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో 2007లో ఓ సినిమా షూటింగ్లో దర్శకుడు బాలచంద్ర మేనన్ తనతో అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపిస్తూ ఓ నటి ఇటీవల ఫిర్యాదు చేశారు. దీనిపై ఐపీసీలోని పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదయ్యింది.
**అతని వాదనలో బలం ఉంది!** : 2007లో జరిగిన ఘటనకు సంబంధించి 17 ఏళ్ల తర్వాత ఫిర్యాదు చేశారని, కేవలం తన ప్రతిష్ఠను దెబ్బతీయడమే వారి ఉద్దేశమని పేర్కొంటూ మేనన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారించిన జస్టిస్ పీవీ కున్హికృష్ణన్ నటుడి వాదనలో బలం ఉందన్నారు. 40 సినిమాలకు దర్శకత్వం వహించిన ఆయన రెండు జాతీయ అవార్డులు అందుకోవడంతో పాటు ప్రభుత్వం ఆయన్ను పద్మశ్రీతో సత్కరించిందన్నారు. 17 ఏళ్ల తర్వాత ఓ మహిళ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదైందని, దానిపై విచారణ కొనసాగుతోందని న్యాయమూర్తి పేర్కొన్నారు. గౌరవ మర్యాదలు కేవలం మహిళలకే కాకుండా పురుషులకూ ఉంటాయన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. న్యాయ ప్రయోజనాల దృష్ట్యా పిటిషనర్కు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తున్నామని చెప్పారు. మరోవైపు, కేసుకు సంబంధించి విచారణ అధికారి ముందు హాజరు కావాలని మేనన్ను ఆదేశించారు. ఈ కేసు దర్యాప్తు తర్వాత ఒకవేళ మేనన్ను అరెస్టు చేయాలని దర్యాప్తు అధికారి ప్రతిపాదిస్తే రూ.50,000 బాండ్, ఇద్దరు పూచీకత్తుతో అతడిని విడుదల చేయాలని ఆదేశించారు.




# మసీదుల సర్వేకు తొందరొద్దు

## దాఖల య్యే పిటిషన్ల పై . కోర్టులకు సుప్రీం సూచనలు



న్యూఢిల్లీ: హిందూ ఆలయాలపై నిర్మించారనే అభియోగాలతో పలు మసీదులను సర్వే చేయాలంటూ దాఖలవుతున్న పిటిషన్ల విషయంలో నిగ్రహం పాటించాలని దేశంలోని కోర్టులకు సుప్రీంకోర్టు నిర్దేశించింది. అలాంటి పాత, కొత్త పిటిషన్ల ఆధారంగా మసీదుల సర్వేలకు కానీ, ఇతరత్రా చర్యలకు కానీ ఆదేశాలు ఇవ్వొద్దని సూచించింది. 'ప్రార్థనా స్థలాల చట్టం -1991'ను సవాల్ చేస్తూ దాఖలైన ఆరు పిటిషన్లపై గురువారం వాదనలు వింటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తులు జస్టిస్ పి.వి. సంజయ్ కుమార్, కె.వి.విశ్వనాథన్లతో కూడిన ధర్మాసనం ఈమేరకు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం తాము 'ప్రార్థనా స్థలాల చట్టం -1991'లోని లక్ష్యాలు, ఉద్దేశాలపై నిశిత పరిశీలన చేస్తున్నట్లు బెంచ్ వెల్లడించింది. ఈ పిటిషన్లపై నాలుగు వారాల్లోగా స్పందన తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ధర్మాసనం ఆదేశించింది. కేంద్రం స్పందనను తెలియజేసిన నాలుగు వారాల్లోగా.. ఈ పిటిషన్లలోని ఇతర పక్షాలు (ముస్లిం సంస్థలు సహా) స్పందన తెలపాలని దేశ సర్వోన్నత న్యాయస్థానం నిర్దేశించింది. 1947 ఆగస్టు 15 నాటికి దేశంలో ఉన్న ప్రార్థనా స్థలాల ఉనికిని ఎవరూ సవాల్ చేయడానికి వీల్లేదని 'ప్రార్థనా స్థలాల చట్టం -1991' చెబుతోంది. అయితే హిందువులు, జైనులు, బౌద్ధులు, సిక్కులు తమతమ ప్రాచీన ప్రార్థనా స్థలాలను తిరిగి సాధించుకునే హక్కును 'ప్రార్థనా స్థలాల చట్టం -1991' హరించిందని పిటిషనర్లు ఆరోపిస్తున్నారు.

# పదే పదే గందరగోళం లోక్‌సభ వాయిదా!



- జార్జ్ సోరోస్, అదానీ అంశాలపై పార్లమెంటులో వాడీవేడీ చర్చ..
- బీజేపీకి అదానీతో సంబంధాలు ఉన్నాయని ఆరోపించిన కాంగ్రెస్..
- జార్జ్ సోరెస్ తో కాంగ్రెస్ లింకులపై విచారణ చేయాలని బీజేపీ డిమాండ్

న్యూఢిల్లీ : పార్లమెంట్ లో డిసెంబర్ 12న కూడా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. సభ ప్రారంభమైన క్షణం నుంచి అధికార, విపక్ష ఎంపీలు ఆందోళన బాట పట్టారు. దీంతో సభను మధ్యాహ్నం 2 గంటలకు స్పీకర్ వాయిదా వేశారు. అమెరికా వ్యాపార వేత్త జార్జ్ సోరస్ తో కాంగ్రెస్ పార్టీకి సంబంధాలు ఉన్నట్లు అధికార బీజేపీ ఆరోపిస్తుండగా.. అదానీ అంశంపై తక్షణమే చర్చ కొనసాగించాలని విపక్ష కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.
ఇక, ఇరు పక్షాల సభ్యుల నినాదాలతో లోక్ సభ హోరెత్తిపోయింది. ప్రశ్నోత్తరాల సమయం పూర్తి కాగానే.. జీరో అవర్లో గందరగోళం స్టార్ట్ అయింది. ఎంపీ జ్యోతిమణి మాట్లాడుతూ.. ఓ వ్యాపారవేత్తకు, భారతీయ జనతా పార్టీకి లింకులు ఉన్నాయని ఆరోపించింది. అయితే సదరు వ్యాపారవేత్త పేరును రికార్డుల్లో చేర్చడం లేదని స్పీకర్ చెప్పుకొచ్చారు. దీంతో విపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు.. కాంగ్రెస్ నేతలకు, జార్జ్ సోరస్కు ఉన్న సంబంధాలపై చర్చ జరగాలని బీజేపీ నేత నిషికాంత్ దూబే డిమాండ్ చేశారు. భారత్ ను నిర్వీర్యం చేసేందుకు సోరస్, కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేస్తోందని విమర్శలు గుప్పించారు. దూబే వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు వెల్లోకి దూసుకుపోయిన భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

# సారీ.. డీటెయిల్స్ ఇవ్వలేం

- ఖలిస్థానీ ఉగ్రవాది పన్నూన్ బ్యాంక్ వివరాలు అడిగిన భారత్..
- భారత్ అభ్యర్థన ను తోసిపు చ్చి న అమెరికా..
- స్థానిక చట్టాలు అంగీకరించవని వెల్లడి..



వాషింగ్టన్: అమెరికాలోని ఖలిస్థానీ ఉగ్రవాది, సిఖ్స్ ఫర్ జస్టిస్ చీఫ్ గురుపత్వంత్ సింగ్ పన్నూన్ బ్యాంకు వివరాలను భారత్కు ఇవ్వడం కుదరదు అని అక్కడి పోలీసులు తెలిపారు. 2020లో పంజాబ్లోని మోగా డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసుపై ఖలీస్థానీ పతాకం ఎగరేసింది. ఈ కేసుకు సంబంధించి పన్నూన్ ఫోన్ నంబర్, బ్యాంక్ ఖాతా వివరాలు ఇవ్వాలని అమెరికాను జాతీయ దర్యాప్తు సంస్థ అభ్యర్థించింది. అయితే, స్థానిక చట్టాలు అందుకు అంగీకరించని తేల్చి చెప్పారు. భారత్లో పన్నూన్ పై మోపిన అభియోగాలకు శిక్ష ఏడాది లోపే ఉండటంతో.. రూల్స్ ప్రకారం ఇలాంటి డీటెయిల్స్ అడగకూడదని యూఎస్ అధికారులు చెప్పున్నారు. అయితే, 2020 ఆగస్టు 14న ఇద్దరు వ్యక్తులు మోగాలోని డిప్యూటీ కమిషనర్ ఆఫీస్ కి వచ్చి.. అక్కడ ఉన్న జాతీయ పతాకాన్ని తొలగించి ఖలిస్థానీ జెండాను ప్రదర్శించారు. దీనిపై విచారణ చేసిన పోలీసులు.. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను గుర్తించారు. కాగా, వీరు గురుపత్వంత్ సింగ్ పన్నూన్ పన్నిన ఉచ్చులో పడ్డారని ఎస్ఎస్పీ హర్మన్బీర్ సింగ్ గిల్ ప్రకటించారు. ఆ తర్వాత నెలలో ఈ కేసును ఎన్ఐఏకు బదలాయించారు. ఎంక్వైరీలో పన్నూన్ యొక్క బ్యాంక్ అకౌంట్ డీటెయిల్స్, ఫోన్ నంబర్లను కనిపెట్టారు. దీంతో సరిపోల్చడానికి యూఎస్ లో ఉన్న ది మ్యూచువల్ లీగల్ అసిస్టెన్స్ ట్రీటీని భారత్ సమాచారం కోరగా.. దీనిని అమెరికన్ పోలీసులు తిరస్కరించారు

# బ్రిటన్‌కు కొత్త రాజు-రాణి?

- పట్టాభిషేకానికి సిద్ధమవుతున్న విలియం-కేట్..!
- త్వరలో బాధ్యతలు తీసుకునే అవకాశం



లండన్ : బ్రిటన్ సామ్రాజ్యానికి కొత్త రాజు-రాణి రాబోతున్నారా? ప్రస్తుత రాజు కింగ్ ఛార్లెస్ 3 తనయుడు, వేల్స్ యువరాజు విలియం కు త్వరలోనే పట్టాభిషేకం జరగనుందా? తాజా మీడియా కథనాలతో ఇలాంటి ఊహాగానాలు జోరందుకున్నాయి. ప్రిన్స్ విలియం, ఆయన సతీమణి కేట్ మిడిల్టన్ రాజు-రాణిగా బాధ్యతలు నిర్వర్తించేందుకు ముందుగానే సిద్ధమవుతున్నట్లు యూకే మీడియాలో వార్తలు వస్తున్నాయి. క్యాన్సర్ కారణంగా కింగ్ ఛార్లెస్ 3 ఆరోగ్యం క్షీణిస్తున్న నేపథ్యంలో ఈ ప్రచారం ఊపందుకుంది.
రాజ కిరీటాన్ని ధరించేందుకు విలియం సిద్ధమవుతున్నారని రాయల్ బయోగ్రాఫర్ బెడెల్ స్మిత్ చెప్పినట్లుగా పీపుల్ మ్యాగజీన్లో ఓ కథనం వెలువడింది. "ప్రస్తుతం రాజు తన విధులను పూర్తి సంకల్పంతోనే నిర్వహిస్తున్నప్పటికీ.. క్యాన్సర్ చికిత్స కారణంగా కొన్ని పరిమితులను అంగీకరించాల్సి వస్తోంది. దాంతో యువరాజు విలియం మరిన్ని అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ పరిణామాలు చూస్తుంటే ఊహించిన దానికంటే ముందుగానే విలియం-కేట్ బ్రిటన్ రాజు-రాణిగా బాధ్యత లు చేపట్టే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనికి వారు కూడా ఇప్పటినుంచే సిద్ధమవుతున్నారు" అని స్మిత్ తెలిపారు. రాణి ఎలిజబెత్ మరణం తర్వాత ఆమె కుమారుడు ఛార్లెస్ 3 రాజుగా బాధ్యతలు చేపట్టారు. గతేడాది మే నెలలో ఆయన పట్టాభిషేకం అంగరం గ వైభవంగా జరిగింది. అయితే, 76 ఏళ్ల ఛార్లెస్-3 ఈ మధ్య తరచూ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. మరోవైపు క్యాన్సర్కు చికిత్స తీసుకుంటుండడంతో ఆయన ఆరోగ్యంపై రాజకుటుంబంలో ఆందోళనలు నెలకొన్నాయి. ఇటీవల పలు అధికారిక కార్యక్రమాలకు రాజుకు బదులుగా యువరాజు విలియం హాజరవ్వాల్సి వచ్చింది. వాస్తవానికి 2023 మే నెలలో ఛార్లెస్ 3 పట్టాభిషేకం జరిగిన తర్వాత నుంచే వారసత్వ ప్రణాళికలను కూడా అధికారికంగా మొదలుపెట్టారు. అయితే, ఈ ఏడాది ఆరంభం నుంచి రాజు అనారోగ్య కారణాల వల్ల వారసత్వ ప్రణాళికలను మరింత వేగవంతం చేసినట్లు రాజ కుటుంబవర్గాలు చెబుతున్నాయి.
కాగా.. ప్రిన్స్ విలియం దంపతులు ఇటీవల కొంత కఠిన సమయాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. సతీమణి కేట్ మిడిల్టన్ క్యాన్సర్ బారినపడ్డారు. దీంతో యువరాజు ఎక్కువ సమయం కుటుంబానికే కేటాయించాల్సి వచ్చింది. ప్రస్తుతం కేట్ క్యాన్సర్ నుంచి కోలుకొని ఇప్పుడిప్పుడే మళ్లీ ప్రజాజీవితంలోకి వస్తున్నారు.


# వినూత్న ఆవిష్కరణలకు భారత్ నెలవు

- అంతా భారత ప్రధాని మోడీ క్రెడిట్
- సాంకేతికత, మౌలిక సదుపాయాలు, డిజిటల్ ఆవిష్కరణలు
- తో సహా అనేక రంగాలలో గణనీయమైన పురోగతిని సాధన
- ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా.. భారత్
- భారత ప్రధానిపై రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసలు



మాస్కో: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో.. భారతదేశం సాంకేతికత, మౌలిక సదుపాయాలు, డిజిటల్ ఆవిష్కరణలతో సహా అనేక రంగాలలో గణనీయమైన పురోగతిని సాధించింది. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా.. భారత్ తన స్థానాన్ని పటిష్టం చేసుకుంది.. దీనంతటికీ.. మోదీ సర్కార్ తీసుకున్న నిర్ణయాలు కారణమని.. అందుకే భారత్ ప్రపంచంలోని శక్తివంతమైన దేశాల్లో ఒకటిగా నిలుస్తుందంటూ పలువురు విదేశీ నేతలు ప్రశంసలు కురిపిస్తున్నారు.. ఇదే విషయాన్ని స్వయంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ .. పలు వేదికలపై మాట్లాడటం ఆసక్తి రేపుతోంది.. ఇటీవల రష్యాలో జరిగిన కార్యక్రమంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం.. దార్శనికతను ప్రశంసించారు.. ఆయన మార్గదర్శకత్వంలో భారతదేశం తీసుకున్న ముఖ్యమైన అభివృద్ధి చర్యలను హైలైట్ చేయడంతోపాటు.. అదంతా మోదీ క్రెడిట్ అంటూ పేర్కొన్నారు.. తాను పిఎం మోదీ తరచూ మాట్లాడుతానని పేర్కొన్న పుతిన్.. 'మేక్ ఇన్ ఇండియా', ఆత్మ నిర్భర్ భారత్ వంటి ప్రధాని కార్యక్రమాల పట్ల ప్రశంసలు కురిపించారు.. దేశ అభివృద్ధికి అతని ముందున్న ఆలోచనా విధానాన్ని అభినందించారు.
భారతదేశాన్ని సాంకేతికంగా అభివృద్ధి చెందిన భవిష్యత్తు వైపు నడిపించడంలో ప్రధాని మోదీ అంకితభావాన్ని నొక్కిచెప్పిన రష్యా అధ్యక్షుడు పుతిన్.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు.. యాదృచ్ఛికంగా, తను ప్రధానమంత్రి మోడీతో తరచుగా సంప్రదింపులు జరుపుతానని.. మేము అనేక విషయాలపై మాట్లాడుకుంటామని తెలిపారు.. వాస్తవానికి, మేక్ ఇన్ ఇండియా.. ఆయన చొరవ గొప్పది%‰% అంటూ పేర్కొన్నారు. మోదీ భవిష్యత్తును చూసే వ్యక్తి.. మేము అతనితో ఈ అవకాశాల గురించి ఎల్లప్పుడూ మాట్లాడుతాము.. అలా ఉంటేనే సమగ్ర అభివృద్ధి సాధ్యం అంటూ పేర్కొన్నారు.
ప్రపంచంలో భారతదేశం అద్భుతమైన వృద్ధిని గుర్తిస్తూ.. ప్రధాని మోదీ ఆర్థిక విధానాలను కూడా రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసించారు. "భారత్ను ఈ అభివృద్ధి వైపు, అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించే దిశగా ప్రధాని ఎల్లవేళలా కృషి చేస్తున్నారు.. ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి" అంటూ పేర్కొన్నారు.
"అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారతదేశం అత్యధిక వృద్ధి రేటును ప్రదర్శిస్తోంది.. ఇది మిమ్మల్ని అభినందించాల్సిన విషయం" అని పుతిన్ నొక్కిచెప్పారు.. ఆర్థిక విస్తరణ, సాంకేతిక ఆవిష్కరణలను నడపడంలో భారతదేశం సాధించిన విజయాన్ని ఎత్తిచూపారు. భారతదేశం డైనమిక్ గ్రోత్ మరియు హైటెక్ పరిశ్రమలపై వ్యూహాత్మకంగా దృష్టి సారించడం కోసం ఎక్కువగా గుర్తింపు పొందుతున్న తరుణంలో రష్యా అధ్యక్షుడి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అదనంగా, పుతిన్ నుంచి ఈ ప్రశంసలు రష్యా %-% భారతదేశం మధ్య పెరుగుతున్న ద్వైపాక్షిక బలాన్ని కూడా నొక్కి చెబుతున్నాయి.
ముఖ్యంగా, 2014లో ప్రధాని మోదీ ప్రారంభించిన 'మేక్ ఇన్ ఇండియా' ప్రచారం.. భారత్ను గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్గా మార్చడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాకుండా, ఈ చొరవ భారతదేశాన్ని స్వయం-ఆధారిత దేశంగా (ఆత్మనిర్భర్ భారత్) మార్చడంపై దృష్టి సారించింది.. చివరికి దేశం ఎగుమతులను ప్రపంచవ్యాప్తంగా పెంచడంతోపాటు గణనీయమైన వృద్ధిని సాధించింది..

# రష్యా చమురుపై బైడెన్ గురి



మాస్కో: రష్యా కు ప్రధాన ఆదాయ వనరైన చమురు రంగాన్ని కోలుకోలేనివిధంగా దెబ్బతీసేందుకు అమెరికాలోని బైడెన్ కార్యవర్గం చర్యలు చేపట్టింది. రష్యాపై అత్యంత కఠిన ఆంక్షలను విధించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ట్రంప్ కార్యవర్గం బాధ్యతలు స్వీకరించడానికి కొన్నాళ్లముందే ఈ చర్యలు చేపట్టడం గమనార్హం. అధ్యక్షుడు బైడెన్ బృందం రష్యాలోని చమురు ఎగుమతి కంపెనీలను తమ లక్ష్యంగా చేసుకోనేందుకు కసరత్తు మొదలుపెట్టింది. వాస్తవానికి ఈ చర్యలు గతంలోనే తీసుకొనేందుకు ప్రయత్నాలు జరగ్గా.. ప్రపంచ వ్యాప్తంగా ఇంధన ధరలు పెరుగుతాయనే భయంతో బైడెన్ అంగీకరించలేదు. కానీ, గత ఎన్నికల్లో తమ పార్టీ ఓడిపోవడంతో ఇక దూకుడుగా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన భావిస్తున్నారు. కానీ, 2025లో మిగులు ఉత్పత్తితో చమురు ధరలు తగ్గొచ్చని, ట్రంప్ కార్యవర్గం ఉక్రెయిన్పై రాజీ కోసం ఒత్తిడి తీసుకొస్తుందనే ఊహాగానాల నేపథ్యంలో బైడెన్ వైఖరి మారింది. ఇప్పటికే ఉక్రెయిన్ను బలోపేతం చేసేందుకు భారీగా ఆయుధాలను కూడా అందించింది. క్రెమ్లిన్కు చమురు నిధులు అందకుండా చేసేందుకు గతంలో అమెరికా ప్రయత్నించినా.. అది పెద్దగా ఫలితాన్నివ్వలేదు. కానీ, ఈసారి మాత్రం రష్యా నుంచి చమురును అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేసే ఆ దేశ 'షాడో ట్యాంకర్ల'ను లక్ష్యంగా చేసుకోవాలని భావిస్తున్నారు. గత చమురు ధరలపై నియంత్రణలతో చేసిన ప్రయత్నాలకు ఇది పూర్తిగా భిన్నమైన వ్యూహం. ట్రంప్ పగ్గాలు చేపట్టే నాటికి రష్యాను తీవ్రమైన ఆర్థిక కష్టాల్లోకి నెట్టేలా బైడెన్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

## డిసెంబర్ 14న ఉమ్మడి నల్గొండలో బీసీ రాజ్యాధికార సమితి రౌండ్ టేబుల్ సమావేశం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఉమ్మడి జిల్లా వ్యాప్త తాజా మాజీ బీసీ వార్డ్ మెంబర్లు సర్పంచులు ఎంపిటీసీలు జడ్పిటిసిలు మున్సిపాలిటీ కౌన్సిలర్లు చైర్మన్లు కార్మిక సంఘాల నాయకులు సామాజిక కార్యకర్తలు బీసీ ఉపాధ్యాయులు జర్నలిస్టులు అడ్వకేట్స్ మహిళా సంఘాలు విద్యార్థి సంఘాలు మరియు అన్ని బీసీ కులాల పెద్దలకు ప్రత్యేక ఆహ్వానం.మీడియా సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి గండి వీరేందర్ గౌడ్. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నహకంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్త బిసి ముఖ్య నాయకుల సమావేశాన్ని శనివారం నల్గొండ జిల్లాలో నిర్వహించనున్నామని బీసీ రాజ్యాధికార సమితి నల్గొండ జిల్లా ఇన్చార్జి గండి వీరేందర్ గౌడ్ తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా క్షేత్రస్థాయి బీసీ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఈ నెల 14 శనివారం రోజున ఉదయం 10 గంటలకు. స్థానిక %దీ=% గార్డెన్స్, బోయగూడా ,బస్టాండ్ రోడ్ , నల్గొండ నందు జరుగుతుందని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో బీసీ నాయకులను పెద్ద ఎత్తున గెలిపించుకోవడానికి బీసీ రాజ్యాధికార సమితి క్షేత్రస్థాయిలో గ్రామాల నుండి పార్లమెంట్ నియోజకవర్గాల వరకు ఇన్చార్జిలను రాష్ట్రవ్యాప్త కమిటీలను ఏర్పాటు చేస్తుందని ఈ కార్యక్రమాన్ని ఇప్పటికే 7 ఉమ్మడి జిల్లాలలో దిగ్విజయంగా నిర్వహించి ఆయా జిల్లాల కమిటీలను ఏర్పరచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపు దిశగా బీసీ నాయకులను సిద్ధం చేస్తుందని వీరేందర్ తెలిపారు.తాజా మాజీ బీసీ వార్డ్ మెంబర్లు సర్పంచులు ఎంపిటీసీలు జడ్పిటిసిలు మున్సిపాలిటీ కౌన్సిలర్లు చైర్మన్లు కార్మిక సంఘాల నాయకులు సామాజిక కార్యకర్తలు బీసీ ఉపాధ్యాయులు జర్నలిస్టులు అడ్వకేట్స్ మహిళా సంఘాలు విద్యార్థి సంఘాలు మరియు అన్ని బీసీ కులాల పెద్దలను ఈ సమావేశానికి ఆత్మీయంగా ఆహ్వానిస్తున్నామని,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా బీసీ రాజ్యాధికార సమి తి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ మరియు అనేకమంది ప్రముఖ వక్తలు ,మేధా వులు , జర్నలిస్టులు ,ఉద్యమకారులు హాజరు కానున్నారని తెలిపారు.రౌండ్ టేబుల్ సమావేశానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి పెద్ద ఎత్తున బీసీ నాయకులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.



# బీసీల్లో చైతన్యం పెరగాలి



- రాజకీయాలపై దృష్టి సారించాలి
- రాజ్యాధికారం కోసం ఏకమై ముందుకు సాగాలి
- గ్రామ గ్రామాన బీసీ కమిటీలను ఏర్పాటు చేయాలి
- బీసీల డిమాండ్లు, హక్కులకై పోరాటం చేయాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు,ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః రాష్ట్రంలో బీసీలను బలోపేతం చేసేందుకు, గ్రామ గ్రామాన బీసీ కమిటీలను ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. బీసీల్లో చైతన్యం వచ్చిన నాడే రాజ్యాధికారంలో వాటా దక్కుతుందని అన్నారు. గురువారం బీసీ భవన్‌లో జరిగిన బీసీ సేన సమావేశంలో కృష్ణయ్య మాట్లాడారు. దేశంలో 70 కోట్లకు పైగా ఉన్న బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఉండాలన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచి పోయినా రాజ్యాధికారంలో వాటా దక్కలేదన్నారు. అలాగే తెలంగాణలో ఫీజు బకాయిలు చెల్లంచక పోవడం దుర్మార్గం అన్నారు. రాష్ట్రంలోని ఇంజనీరింగ్/పీజీ/డిగ్రీ తదితర కాలేజీ కోర్సులు చదువుతున్న 16 లక్షల 75వేలమంది బీసీ/ఎస్సీ/ఎస్టీ/మైనారిటీ విద్యార్థుల స్కాలర్‌షిప్లు ఫీజుల బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొందరు విద్యార్థులు రక్తాన్ని-కిడ్నీలను అమ్ముకొని బకాయిలు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలోని కొందరు అధికారులు ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఫీజు రియంబర్స్ మెంట్ పథకం పెట్టిన ఈ 16సంవత్సరాల సమయంలో సమాజంలో పెద్ద ఎత్తున గుణాత్మకమైన పరిణామాలు జరిగాయి అన్నారు. ఒక క్రమ పద్ధతిలో జ్ఞాన సమాజం ఏర్పాటుతుంది. పల్లె సీమలలో ప్రతి ఇంటిలో ఇద్దరు-ముగ్గురు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ లేదా డిగ్రీ/పీజీలు చదివిన వారు ఉన్నారు. ఇటీవల జరిపిన సామాజిక సర్వేలో తెలుస్తుంది. అంతేకాదు విదేశీ విద్యకు - ఉద్యోగాలకు వెళ్లిన వారిలో అమెరికా/ఇంగ్లాండ్/కెనడాలో ఒక సర్వేలో తెలుగువారే ఎక్కువ ఉన్నారని దాదాపు 40 శాతం వరకు ఉన్నారని తెలిసింది. సమాజంలో ఇతర మార్పు తెస్తున్న ఈ స్కీము ప్రభుత్వం నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నట్లు విమర్శించారు.క ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు 4వేల కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ లేని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఫీజులబకాయిలు రాకపోవడం వలన కోర్సు పూర్తి అయినవారికి సర్టిఫికెట్లు ఇవ్వలేదు. సర్టిఫికెట్లు రాకపోవడంతో ఉన్నత కోర్సులలో చేరడం లేదు. అంతే కాదు ఉద్యోగాలు కూడా పొందడం లేకపోతున్నారు. దేశాలలో ఉన్నత కోర్సులలో చేరే వారికి ఉద్యోగాలు వచ్చిన వారు కూడా సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు కోల్పోతున్నారు. బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల మాట్లాడుతూ రాష్ట్ర ప్రబుత్వమ్ ఒక్క పైసా కూడా విద్యార్థులకు ఫీజులు బకాయిలు చెల్లించకుండా ఉన్నత విద్యకు దూరమవుతున్న విద్యార్థులు గోస పడుతుంటే ప్రభుత్వ మాత్రం విజయోత్సవాలు చేసుకోవడం విడ్డూరం అన్నారు. 16లక్షల75వేలమంది విద్యార్థుల ఫీజులు చెల్లించాలని, "కాంట్రాక్టర్ల బిల్లులు వేలకోట్లు చెల్లిస్తున్నారు - విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు వందల కోట్లు కూడా చెల్లించడం లేదు. ఇదేమి న్యాయం - ఇదేమి ప్రభుత్వం అంటూ విమర్శించారు. మూడు సంవత్సరాలుగా విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు చెల్లించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11నెలలు గడుస్తున్నా ఒక్క రూపాయి స్కాలర్ షిప్ లకు కూడా బిల్లులు ఇవ్వడం లేదన్నారు. గత నాలుగు నెలలుగా విద్యార్థులు రోడ్లమీద వచ్చి ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఆర్థిక శాఖ మంత్రికి కాంట్రాక్టర్లు అంటే చాలా ప్రేమ ఉంది. కానీ విద్యార్థులు అంటే పట్టించుకోవడం లేదు. తన వైఖరి మార్చుకోకపోతే తీవ్రంగా తిరుగుబాటు జరుగుతుందని హెచ్చరించారు. గతంలో స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు చెల్లించాలని కాలేజీ యాజమాన్యాలు నాలుగు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా కాలేజీ బంద్ చేస్తే విద్యార్థుల చదువు దెబ్బ తింటుందని కాలేజీ యాజమాన్యాలకు నచ్చజెప్పి పునః ప్రారంభ చేసాము. కానీ ప్రభుత్వానికి బుద్ధి రాలేదు. ఇప్పుడు అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు కలిపి నిరవదికంగా బంద్ చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 12నెలలు నడుస్తున్న ఇంతవరకు బకాయిలు చెల్లించడానికి ముందుకు రావడంలేదని విమర్శించారు. ఈ 12 నెలల కాలంలో ప్రభుత్వం తెచ్చిన అప్పులు 80వేల కోట్లతే ఆదాయం ఒక లక్ష కోట్ల ఆదాయం వచ్చింది. ఇందులో కాంట్రాక్టర్లకు ఎంత చెల్లించారు? జీతాలు ఇతర బిల్లులు ఎన్ని చెల్లించారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## బూత్‌స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బూత్‌స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయాలని ఆ పార్టీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతమ్‌రావు కోరారు. సంస్థాగతంగా బలంగా ఉన్నప్పుడే ఎన్నికలలో ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు.

బూత్‌స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయాలని ఆ పార్టీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతమ్‌రావు కోరారు. సంస్థాగతంగా బలంగా ఉన్నప్పుడే ఎన్నికలలో ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. బర్కత్‌పురలోని బీజేపీ కార్యాలయంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బూత్ కమిటీల నిర్మాణం ఉంటేనే పార్టీ పూర్తి స్థాయిలో బలోపేతమవుతుందన్నారు. బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గ్రేటర్‌పై కమలం జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్‌గౌడ్, నాయకులు ఏడెల్లి అజయ్‌కుమార్, సి. కృష్ణగౌడ్, జె. శ్రీకాంత్, సందీప్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుంది



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల దుర్మార్గంగా ప్రవర్తిస్తుందనడానికి ఉదహారణ ఇవాళ రైతుకు బేడీలు వేయడమేనన్నారు. లగచర్ల రైతులను జైల్లో పెట్టడమే కాకుండా గిరిజన రైతు గుండెనొప్పితో ఆసుపత్రి తీసుకెళ్లమంటే బేడీలు వెళ్లి తీసుకెళ్లిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. ఇది చాలా దుర్మార్గమైన చర్య దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. రైతు రాజ్యం తెస్తామన్న రేవంత్ రెడ్డి.. ఇవాళ్టి ఘటనతో రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని, యావత్ తెలంగాణ సమాజం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోందన్నారు..సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు రేవంత్ రెడ్డి నాటకం ఆడుతున్నారు. నాటకాలు కట్టిపెట్టి ప్రజాపాలన సాగించాలని, రైతులకు బేడీలు వేసి తీసుకువెళ్ళ డానికి వాళ్లేమైన ఉగ్రవాదులా అని ప్రశ్నించారు. ఉగ్రవాదులను, సంఘవిద్రోహ శక్తులను జైలుకు తీసుకుపోయినట్టు మరీ అంత దారుణంగా అన్నదాతలను బేడీలు వేసి తీసుకుపోవడం దుర్మార్గం, ఇది నిరంకుశత్వానికి నిదర్శనం అని ఆ రైతుకు గుండెపోటు వచ్చిందని తెలిసిన కూడా బేడీలు వేసి తీసుకుపోవడం ఏంటి?.కనీసం ఆసుపత్రి కి కూడా బేడీలు వేసి తీసుకువెళ్ళడం ఏంది? దీన్ని చూసి తెలంగాణ సమాజం ఆగ్రహిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండిస్తుందన్నారు. గత బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం కుడా ఖమ్మం జిల్లా రైతులకు బేడీలు వేసి జైల్లో పెట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి, బీ ఆర్ ఎస్ ప్రభుత్వానికి తేడా లేదు. దీనిపై మానవ హక్కుల సంఘాలు స్పందించాలని కోరారు.

## లగచర్ల గిరిజన బాధితులపై ఇంత కోపమెందుకు ముఖ్యమంత్రి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: దౌర్జన్యంగా భూములు లాక్కునే ప్రయత్నం చేసింది చాలక, తప్పుడు కేసులు పెట్టి, ఆఖరికి జైళ్లలో వారికీ గుండె సంబంధిత ఇబ్బంది ఉంటె రాజ్యాంగ వ్యతిరేకంగా సంకెళ్లు వేసి హింసించడం న్యాయమా అని టిఆర్ఎస్ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ ప్రశ్నించారు.వారికీ జైళ్లలో కనీస వైద్యం ఎందుకు ఇవ్వట్లేదు? ఇంకా ఎన్నిరోజులు వారికీ బెయిల్ రాకుండా అడ్డుకుంటారు? మా భూములు మాకే అన్న పాపానికి వారిని చంపుతరా అని ప్రశ్నించారు. హీర్యా నాయక్ కుటుంబ సభ్యులను చూడనివ్వరా? పరామర్శ కూడా చేయనివ్వరా? న్యాయం కోరిన వికారాబాద్ సీనియర్ న్యాయవాది రాంచందర్ పై దురుసుగా ప్రవర్తించడం కూడా హక్కుల ఉల్లంఘనే అవుతుందన్నారు. గుండె సంబంధిత సమస్యలతో బాధ పడుతున్న హీర్యా నాయక్ కు నిమ్స్ ఆస్పత్రి లోచికిత్స చేయాలని డిమాండ్ చేశారు. ఇది ముమ్మాటికీ మానవ హక్కుల ఉల్లంఘనే!! ప్రభుత్వం ఆధిపత్య అహంకారంతో చేస్తున్న నేరం అని దాసోజు శ్రవణ్ స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలకు శిక్షణ

విකారాబాద్ జిల్లా ప్రతినిధి: శాసనసభ కార్య విధానం కార్యక్రమ నిర్వాహణ నియమావళిపై తెలంగాణ రాష్ట్ర శాసనపరిషత్తు మరియు శాసనసభ సభ్యులకు జూబ్లీహిల్స్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల అవగాహన సదస్సు ముగింపు కార్యక్రమం సాయంత్రం జరిగింది. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, లెజిస్లేచర్ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. పాల్గొన్న ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశాంక్ గోయల్, లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, లేజిస్లేచర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. శాసనమండలి సభ్యులు 17 మంది, శాసనసభ సభ్యులు 61 మంది ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారు.ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారి అధికారికంగా శాసన పరిషత్తు, శాసనసభ సభ్యులకు ఇలాంటి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. శాసన వ్యవహారాలు తెలుసుకోవాలనే ఆసక్తితో సభ్యులు హాజరయ్యారు. ఈ రెండు రోజుల ఓరియెంటేషన్ ప్రోగ్రాం ద్వారా శాసన పరిషత్తు, శాసనసభ లలో మీ హక్కులు, బాధ్యతలు తెలుసుకున్నారు. మనం ఎంత థియరీ నేర్చుకున్నా దానిని ప్రాక్టికల్ గా ఇంప్లిమెంట్ చేస్తేనే దానికి విలువ, నిజమైన గుర్తింపు. మీరు తెలుసుకున్న విషయాలను వచ్చే సమావేశాలలో అమలు చేయడం ద్వారా మీకే మంచి పేరు వస్తుంది, గౌరవం పెరుగుతుంది. ఈ అవగాహన కార్యక్రమంలో శిక్షణ ఇచ్చిన కు ధన్యవాదాలు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంకి దేశ వ్యాప్తంగా మంచి పేరు ఉన్నది. సదస్సు నిర్వాహనకు సహకరించిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. లెజిస్లేచర్ మధ్య కోఆర్డినేషన్ చేసి ఈ సదస్సును విజయవంతం చేసిన మా లెజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులుకి అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన సదస్సులు తరచుగా నిర్వహించబడుతాయన్నారు. శాసనసభ్యులకు క్రీడలు నిర్వహించడం, స్టడీ టూర్ లకు పంపడం వంటి కార్యక్రమాలు జరుపుతాం అని తెలిపారు.



## చురుగ్గా 'సమగ్ర కుటుంబ సర్వే' ఆన్‌లైన్ నమోదు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఆన్‌లైన్ చేసే ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. ఖైరతాబాద్ సర్కిల్‌కు చెందిన వివరాలను లక్డీకాపూల్‌లోని ఐఐఎంసీ కళాశాలలో ఆన్‌లైన్ చేస్తుండగా, జూబ్లీహిల్స్ సర్కిల్‌కు సంబంధించి షేక్‌పేటలోని నారాయణమ్మ ఇంజనీరింగ్ కళాశాలలో డేటా ఎంట్రీ చేస్తున్నారు.ఎన్యూమరేటర్లు సర్వే నిర్వహించగా.. వాటిని జంట సర్కిళ్లలో డేటా ఎంట్రీ ద్వారా ఆన్‌లైన్ చేసేందుకు ఏజెన్సీలకు అప్పగించారు. ఖైరతాబాద్ సర్కిల్‌లో 49 వేల ఇళ్లను గుర్తించగా, సొంతూర్లలో వివరాలు ఇచ్చిన వారు, ఇక్కడ ఇవ్వడానికి నిరాకరించిన వారు, తాళాలు వేసి ఉన్న ఇళ్ల వారిని మినహాయిస్తే 43500 ఇళ్లకు చెంది న వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. సర్కిల్ 18 (జూబ్లీహిల్స్) సర్కిల్‌లో మొత్తం 47, 484 ఇళ్లలో సర్వే చేయగా, అందులో ఇప్పటి వరకు 21500 ఇళ్లలోని వారి వివరాలను ఆన్‌లైన్ చేశామని అధికారులు తెలిపారు. ఈ సర్కిల్‌లో ప్రతిరోజూ 5 నుంచి 7 శాతం వరకు డేటా ఎంట్రీ జరుగుతోందన్నారు. కాగా అటు ఐఐఎంసీలో, ఇటు నారాయణమ్మ ఇంజనీరింగ్ కాలేజీలో పనులు తీసుకున్న ఏజెన్సీలు చాలా మంది విద్యార్థులకే పనులను అప్పగించాయి. డేటా ఎంట్రీ పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని, కొంత ఆలస్యమైనా తప్పు లు లేకుండా వాటిని ఎంట్రీ చేయాలని సూచిస్తున్నారు. ఆపరేటర్లపై నిఘా ఉంటోందని, ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే పనులకు అనుమతిస్తున్నామని అధికారులు తెలిపారు. కాగా పరీక్షలు దగ్గరపడుతుండటంతో కొందరు విద్యార్థులు ఈ విధులకు దూరంగా ఉంటున్నట్లు తెలుస్తోంది

# 17న విజయవాడలో పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు

- రెండవ రోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- నూతన పర్యాటక పాలసీ, పీపీపీ విధానంలో ఎలా ముందుకు వెళ్లాలన్న అంశంపై కాన్ క్లేవ్‌లో చర్చిస్తామన్న మంత్రి దుర్గేష్
- అందరి ఆలోచనలతోనే పర్యాటకం అభివృద్ధి
- కాన్ క్లేవ్‌కు జిల్లాల కలెక్టర్లను ప్రత్యేకంగా ఆహ్వానిస్తామన్న మంత్రి కందుల దుర్గేష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: శాసనసభ్యులు, పెట్టుబడిదారుల కోరిక మేరకు డిశంబర్ 17న విజయవాడలో పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. వెలగపూడి సెక్రటేరియట్ 5వ బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రెండవ రోజు జరిగిన కలెక్టర్ల సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి కోసం విజయవాడలోని హోటల్ వివంతలో పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. కాన్ క్లేవ్ లో నూతన పర్యాటక పాలసీ, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ (పీపీపీ) విధానంలో ఎలా ముందుకెళ్లాలి అనే అంశాలను కూలంకషంగా వివరిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారుల ఆసక్తులను తెలుసుకుని భవిష్యత్ లో ఆ దిశగా ముందుకు వెళ్తామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ అడిగిన వెంటనే పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించినందుకుముఖ్యమంత్రి చంద్రబాబునాయుడకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటనలో పలువురు కేంద్ర మంత్రులను కలిసి సాస్కి స్కీమ్ ద్వారా అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు సంబంధించిన నిధులు మంజూరు చేయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ వారి కృషి స్ఫూర్తిదాయకమని తెలిపారు. గడిచిన ఆరు నెలల కాలంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పర్యాటక అభివృద్ధి కోసం పలువురు ఎమ్మెల్యేలు పలు ప్రతిపాదనలు తీసుకొచ్చారని వివరించారు. తమ ప్రాంతాల్లో పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన అంశాలను ఎమ్మెల్యేలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఏ ప్రాంతాల్లో పెట్టుబడి పెట్టాలని భావిస్తున్నారో తెలుసుకునేందుకు విజయవాడలో నిర్వహించే కాన్ క్లేవ్ ఉపయోగపడుతుందని భావిస్తున్నామని మంత్రి అన్నారు. కాన్ క్లేవ్ కు జిల్లా కలెక్టర్లను ప్రత్యేకంగా ఆహ్వానిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ల సలహాలు, సూచనలు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడతాయని తాము భావిస్తున్నామన్నారు. కాన్ క్లేవ్ లో కేంద్ర ప్రభుత్వ సహకారం, పీపీపీ విధానం, అవసరమైతే పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్ నర్ షిప్ (పీ4 విధానం) తదితర అంశాలను క్రోడీకరించి రూట్ మ్యాప్, సమగ్ర నివేదిక తయారు చేసుకొని భవిష్యత్ లో ఆ దిశగా ముందుకు వెళ్తామని మంత్రి కందుల దుర్గేష్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోంది

- దాన్ని అందిపుచ్చుకోవడానికి నాయకులు ప్రయత్నించాలి
- కార్యకర్తల సమావేశంలో వైసీపీ అధినేత జగన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: వైసీపీ అధినేత జగన్ రెడ్డి బుధవారం తన నివాసంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన తమ పార్టీ ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జిలు, ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. భవిష్యత్ కార్యాచరణకు సంబంధించి దిశానిర్దేశం చేయడమే సమావేశ ముఖ్య ఉద్దేశం. అయితే అందులో ఉమ్మడి ప్రకాశంలో భాగంగా, బాపట్ల జిల్లాకు సంబంధించి అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల ఇన్చార్జిలు డుమ్మా కొట్టారు. పర్చూరు నియోజకవర్గ ఇన్చార్జీకి ఉద్వాసన తప్పదనే భావనను వ్యక్తపరిచినట్లు సమాచారం. ఆయన స్థానంలో గాదె మధుసూదనరెడ్డిని నియమించే అవకాశం ఉందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, దాన్ని అందిపుచ్చుకోవాలని చెప్పడమే ప్రధానంగా జగన్ ప్రస్తావించారు.సమావేశానికి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ హాజరుకాగా, అద్దంకి, పర్చూరు నియోజకవర్గాలకు చెందిన పాణెం హనిమిరెడ్డి, యడం బాలాజీ సమావేశానికి గైర్హాజరయ్యారు. ఈ నేపథ్యంలో జగన్ పర్చూరు. నియోజకవర్గ విషయమై మాట్లాడుతూ అతనెక్కడో ఉంటూ, ఇక్కడేం చేస్తాడంటూ యడం బాలాజీ తీరును ప్రస్తావించినట్లు తెలిసింది. అందుకు సంబంధించి పర్చూరు మండలానికి చెందిన ముఖ్య నాయకుడు, బాలాజీకి అనుంగ అనుచరునిగా గత ఎన్నికల్లో కొనసాగిన నేత.. నాలుగు రోజుల్లో బాలాజీ వస్తారని చెప్పినట్లు తెలిసింది. అయితే అక్కడ నాలుగు రోజులు, ఇక్కడ నాలుగు రోజులు అంటే ఎలా? జనాలతో ఉండాలని చెప్పినట్లు తెలిసింది. ఆ క్రమంలో వైసీపీ పర్చూరు నియోజవకర్గ ఇన్చార్జిగా గాదె మధుసూదనరెడ్డి పేరు ఖరారు చేసే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు ఆ పార్టీ శ్రేణుల్లో చర్చించుకుంటున్నారు.

# గ్రేటర్ నగరాలలోని మద్యం ప్రియులకు గుడ్ న్యూస్

- 12 ప్రధాన నగరాల్లో ప్రీమియం మద్యం స్టోర్లు..
- నాన్ రిఫండబుల్ డిపాజిట్ రూ. 15 లక్షలు
- లైసెన్సు ఫీజు: సంవత్సరానికి రూ. కోటి
- ప్రతి ఏడాది 10% పెరుగుదల ఉంటుంది




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆరునెలల కిందట ఏర్పాటైన కూటమి ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన లిక్కర్ పాలసీలో మందుబాబుల కోసం రాష్ట్రంలోని 12 ప్రధాన నగరాల్లో ప్రీమియం మద్యం స్టోర్ల ఏర్పాటుకు తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ స్టోర్ల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయనుంది.ఈ ప్రీమియం మద్యం స్టోర్ల ఏర్పాటు ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెరుగడమే కాకుండా వినియోగదారులకు వివిధ రకాల బ్రాండ్లతో పాటు అధిక సేవలందించాలనే ఉద్దేశ్యంతో ఈ చర్య తీసుకుంది. డిపాజిట్: లైసెన్సుకు నాన్ రిఫండబుల్ డిపాజిట్ రూ. 15 లక్షలు.గా నిర్ణయించింది. లైసెన్సు ఫీజు: సంవత్సరానికి రూ. కోటి, ప్రతి ఏడాది 10% పెరుగుదల ఉంటుంది.

గెజిట్ నోటిఫికేషన్: విజయవాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, కాకినాడ, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, కడప, అనంతపురం వంటి ప్రధాన నగరాల్లో ఈ స్టోర్లను ఏర్పాటు చేయనున్నది. కార్పెట్ ఏరియా: కనీసం 4,000 స్క్వేర్ ఫీట్ ఉండాలి.

ఫ్లోర్ ప్లాన్: దరఖాస్తుతో పాటు ప్రాంగణానికి సంబంధించిన ఫ్లోర్ ప్లాన్ సమర్పణ తప్పనిసరి.ఆర్థిక పత్రాలు: మూడేళ్ల ఐటీ రిటర్న్, బ్యాంకు అధికారుల ధ్రువీకరణతో కూడిన బ్యాంకు స్టేట్‌మెంట్లు, సాల్వెన్సీ సర్టిఫికెట్ సమర్పించాలి..ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తుల పరిశీలన విధానం

మూస అభ్యర్థనల పరిశీలన: ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, సహాయ కమిషనర్, జిల్లా ఎక్సైజ్ అధికారులతో కూడిన కమిటీ ప్రతిపాదిత ప్రాంగణాల పరిశీ లన చేస్తుంది.ప్రయర్ క్లియరెన్స్: కమిటీ నివేదికను పరిశీలించిన తర్వాత, ఎక్సైజ్ కమిషనర్ ప్రభుత్వానికి ముందస్తు అను మతి కోసం ప్రతిపాదనలు పంపుతారు. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృ త్వంలో ఏర్పాటు చేసిన కమిటీ దరఖాస్తుల మదింపు నిర్వహిస్తుంది.మదింపు ప్రక్రియలో ఐఐఎంలు, నిపుణుల సూచనలను తీసుకొని దరఖాస్తుదారుల ఆర్థిక సామర్థ్యాన్ని అంచనా వేస్తారు.ముగింపు ప్రక్రియ: అన్ని పరిశీలనలు పూర్తి చేసిన తర్వాత, దరఖాస్తుదారులు 45 రోజులలోపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ చెల్లించాలి. ఫైనల్ లైసెన్సు: నిబంధనల ప్రకారం అన్ని అంగీకారాలు పొందిన దరఖాస్తుదారులకు లైసెన్సు జారీ చేస్తారు.

ప్రత్యేకతలుజి

ట్రేడ్ మార్జిన్: మద్యం ఇష్యూ ప్రైస్ పై 20% ట్రేడ్ మార్జిన్ చెల్లింపు ఉండనున్నట్లు జీఓలో ఎక్సైజ్ శాఖ పేర్కొంది. నోటిఫికేషన్: ఏ నగరాల్లో ఎన్ని స్టోర్లు ఏర్పాటు చేయనున్నారో త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తారు. దరఖాస్తు సమర్పణ: నోటిఫికేషన్లో దరఖాస్తు సమర్పణ ప్రారంభ, ముగింపు తేదీలను ప్రకటిస్తారు.

అంతిమ లక్ష్యం: ఈ ప్రక్రియ ద్వారా రాష్ట్రంలో మద్యం విక్రయాల్లో పారదర్శకత, అధునాతన మద్యం అందుబాటు వంటి అంశాలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని ఎక్సైజ్ శాఖ ప్రకటించింది.

# అనర్హులకు పింఛన్లా?

- వారి నుంచి పెన్షన్ మొత్తం రికవరీ చేయండి
- తప్పుడు సర్టిఫికెట్లు ఇచ్చిన డాక్టర్లను ప్రాసిక్యూట్ చేయండి..
- పింఛన్ల కోసం మెడికల్ బోర్డుల నుంచి భోగస్ సర్టిఫికెట్స్ ఇస్తున్నారని ఫైర్
- కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు..

అమరావతి: అర్హతలేకున్నా పించన్లు తీసుకున్న వారి నుంచి అప్పటి వరకు తీకున్న పెన్షన్ మొత్తం రికవరీ చేయండి అంటూ ఆదేశాలు జారీ చేశారు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. అయితే, ఏపీలో అనర్హులు కూడా పెన్షన్లు అందుకుంటున్నట్టు స్పష్టం అవుతోంది.. ప్రతీ 10 వేల మందిలో ఏకంగా దాదాపు ఐదు వందల మంది అనర్హులే పెన్షన్లు తీసుకుంటున్నట్టు గుర్తించారు.. రెండో రోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణపేదరిక నిర్మూలన శాఖలపై ప్రజెంటేషన్ ఇచ్చారు ఆ శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్.. పెన్షన్ లు అర్హత లేనివారికి వస్తున్నాయనే ఫిర్యాదులు ఉన్నాయని వెల్లడించిన ఆయన.. తాము నిర్వహించిన సర్వేలో ప్రతీ పదివేలకూ 500 మంది వరకూ అనర్హులని తేలినట్టు స్పష్టం చేశారు.. దీనిపై సీరియస్‌గా స్పందించారు సీఎం చంద్రబాబు. వచ్చే మూడు నెలల్లోగా ప్రతీ పెన్షన్ ను జిల్లా కలెక్టర్లు పరిశీలించాలని ఆదేశించారు.. అర్హతలేకున్నా పించన్లు తీసుకున్న వారి ఆ మొత్తాన్ని రికవరీ చేయాలని స్పష్టం చేశారు.. ఇక, పింఛన్ల కోసం తప్పుడు సర్టిఫికెట్లు ఇచ్చిన డాక్టర్లను ప్రాసిక్యూట్ చేయండి అని ఆదేశించారు సీఎం చంద్రబాబు.. పింఛన్ల కోసం మెడికల్ బోర్డుల నుంచి భోగస్ సర్టిఫికెట్స్ ఇస్తున్నారు.. ప్రత్యేకంగా కొన్ని ఆస్పత్రుల నుంచే ఈ భోగస్ సర్టిఫికెట్స్ ఇస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలంలోని దంతా నియోజకవర్గంలో 484 పింఛన్లు ఉంటే అందులో 78 వికలాంగ పింఛన్లే.. 78 ఫించన్ దారులను పరిశీలిస్తే అందులో 22 మందే అర్హులుగా తేలింది.. అనర్హులైన 56 మందిలో 27 మంది విచారణకు కూడా రాలేదని ఆ జిల్లా కలెక్టర్ వివరించారు..



# వడివడిగా జమిలీ వైపు

## ఇప్పటికే కేంద్రం ముందు కోవింద్ కమిటీ సిఫార్సులు

## బిల్లు ఆమోదించిన కేంద్ర మంత్రి వర్గం

## శీతాకాల సమావేశాలలో పార్లమెంటు ముందుకు

**బీజేపీ కోర్ అంశాల్లో కీలకమైన జమిలి ఎన్నికలు తీసుకువచ్చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పట్టుదలతో ఉంది. ఈ క్రమంలోనే దేశం మొత్తం ఒకేసారి అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికలు నిర్వహించేలా పావులు కదుపుతోంది. ఈ నేపథ్యంలోనే ఒకే దేశం ఒకే ఎన్నికకు విధివిధానాలు,ాధ్యాసాధ్యాల కోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఒక కమిటీని కూడా కేంద్రం ఏర్పాటు చేసింది. ఇక ఆ కమిటీ కొన్ని నెలల పాటు విశ్లేషణలు, అభిప్రాయాలు సేకరించి ఒక రిపోర్ట్‌ను కేంద్ర ప్రభుత్వానికి అందించింది. అయితే ఆ కోవింద్ కమిటీ సిఫార్సులకు తాజాగా గురువారం నరేంద్ర మోదీ అధ్యక్షత భేటీ అయిన కేంద్ర మంత్రివర్గం.. ఆమోదముద్ర వేసింది.**

ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లోనే ఈ వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును లోక్‌సభ, రాజ్యసభల ముందుకు తీసుకురావాలని నరేంద్ర మోదీ సర్కార్ యోచిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా జమిలి ఎన్నికల సిఫార్సులకు కేంద్ర కేబినెట్ పచ్చజెండా ఊపింది. దీంతో జమిలి ఎన్నికలకు సంబంధించిన సమగ్ర బిల్లు పార్లమెంట్ ముందుకు చర్చకు రానుంది. దేశంలో లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించడం వల్ల దేశ ప్రగతికి ఆటంకం కలుగుతోందని బీజేపీ వాదిస్తోంది.

### రాజ్యాంగ సవరణ

భారతదేశం మొత్తం ఒకేసారి 2027 ఫిబ్రవరిలో ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో ఎన్నికలు (జమిలీ) నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ జమిలి ఎన్నికలు జరగాలి అంటే రాజ్యాంగంలో 5 ఆర్టికల్స్(ఆర్టికల్ 83,85,172,174,356) లు రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా చేయాలని సూచించింది అందుకు సగం రాష్ట్రాల ఆమోదం పొందాల్సి ఉంటుంది. ప్రస్తుతం లోక్‌సభ, రాజ్యసభల్లో ఎన్డీయే ప్రభుత్వానికి ఉన్న సొంత బలం ఏమాత్రం సరిపోదు. జమిలి ఎన్నికల కోసం అదనపు ఎంపీల సపోర్టు కూడగట్టాల్సి ఉంది.

ఈ బిల్లు ఆమోదం పొందాలంటే లోక్ సభ,రాజ్య సభ లో 67% మంది సపోర్ట్ చెయ్యాలి ,14 రాష్ట్ర అసెంబ్లీలు మద్దతి ఇవ్వాల్సి ఉంటుంది. అలా మద్దతు ఇస్తే బిల్లు ఆమోదం పొంది జమిలి ఎన్నికలు సాధ్యం అవుతాయి. ఈ బిల్లు 2024 ఈ శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. ఈ బిల్లుకు పార్లమెంట్ లో మద్దతు లభిస్తే 2027 ఫిబ్రవరిలో ఉత్తర ప్రదేశ్ ఎన్నికలతో పాటు దేశం మొత్తం అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలు నిర్వహిస్తుంది. ఈ ఎన్నికలు జరిగిన 100 రోజుల తర్వాత మున్సిపల్,గ్రామ పంచాయితి ఎన్నికలు నిర్వహిస్తుంది.

కాగా, జమిలి అంటే పార్లమెంటుతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకూ ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. 1951 నుంచి 1967 వరకు దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు కొనసాగాయి. తర్వాత వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పడిపోవడంతో మధ్యంతర ఎన్నికలు వచ్చి జమిలి మాయమై ఆయా రాష్ట్రాల అసెంబ్లీల గడువులు మారిపోయాయి. ప్రస్తుత పరిస్థితుల్లో వీటన్నింటినీ రానున్న సార్వత్రిక ఎన్నికలతో చేర్చాలంటే కొన్ని రాష్ట్రాల అసెంబ్లీల గడువును పెంచడంతో పాటు మరికొన్నింటిని తగ్గించాల్సి ఉంటుంది. లోక్‌సభ ముందస్తు ఎన్నికలకు వెళ్లినా ఈ మార్పులు తప్పవు అన్నమాట. ఇందుకు రాజ్యాంగ పరంగా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. కాగా, దేశంలో వివిధ ఎన్నికల నిర్వహణ తీరు తెన్నులు, మార్గదర్శకాలకు సంబంధించి 1951 ప్రజాప్రాతినిధ్య చట్టానికి సవరణలు చేయాల్సిన పరిస్థితి ఉంది. దీంతో పాటు పలు కీలక రాజ్యాంగ సవరణలకు పార్లమెంటు ఆమోదం తెలపాల్సి ఉంటుంది.

### రెండేళ్ల పరిపాలనను రద్దు చేసుకుంటాయా?

దేశం మొత్తం పరిపాలన సౌలభ్యం కొరకు ఈ జమిలి ఎన్నికలు జరపనున్నట్లు కేంద్ర చెపుతున్నా ఏపీ, ఒడిస్సా వంటి రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు 2029 వరకు పాలించే హక్కు ఉంది. రెండేళ్ల పరిపాలనను రద్దు చేసుకుని ఎన్నికలు వెళ్తాయా అన్నది ఇక్కడ అసలు ప్రశ్న. మెజార్టీ రాష్ట్రాల్లో బీజేపీ కూటమి అధికారంలో ఉండటం, అటు ప్రధాన ప్రతిపక్షం అయిన కాంగ్రెస్ పార్టీ సైతం జమిలి ఎన్నికలకు సై అనడంతో , దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు సాధ్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అన్నీ అనుకున్నట్టు జరిగితే 2027లోనే జమిలి ఎన్నికలు నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. .

### రామ్‌నాథ్ కోవింద్ నివేదిక

దేశంలో జమిలి ఎన్నికలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రామ్‌నాథ్ కోవింద్.. 18,626 పేజీల సమగ్ర నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు సమర్పించింది. 2023 సెప్టెంబర్ 2వ తేదీన వన్ నేషన్ వన్ ఎలక్షన్‌కు సంబంధించిన నివేదికను ప్రారంభించారు. పలువురు నిపుణులు ఆధ్వర్యంలో 191 రోజుల సుదీర్ఘ కసరత్తు తర్వాత ఈ రిపోర్ట్‌ను పూర్తిచేశారు. ఇందులో భాగంగా మొదటి దశలో దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని.. ఆ తర్వాత 100 రోజుల్లో రెండో దశలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని కోవింద్ కమిటీ సిఫారసు చేసింది.


ఒకేసారి లోక్‌సభకు, శాసనసభకు ఎన్నిక జరిగితే ప్రజలు ఏదో ఒక పార్టీకి లేదా కూటమికే పట్టం కట్టే అవకాశాలు ఉంటాయన్నది ప్రాంతీయ పార్టీల భయం. వేర్వేరుగా జరిగితే ఒకే పార్టీని ఎన్నుకునే అవకాశం చాలా వరకూ తగ్గిపోతుందన్నది గతంలో ఓ సర్వేలో తేలిన వాస్తవం. ఎన్నికల ఖర్చు విషయంలోనూ జాతీయ పార్టీలతో ప్రాంతీయ పార్టీలు పోటీ పడవలసి రావచ్చు. దానివల్ల వాటిపై భారంపడే ప్రమాదం ఉంటుంది.

### ప్రధానంగా 6 రాజ్యాంగ సవరణలు




- లోక్‌సభ, రాజ్యసభల కాలపరిమితికి సంబంధించిన ఆర్టికల్ 83 సవరణ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఐదేళ్ల గడువును నిర్దేశించే ఆర్టికల్ 172(1)ని సవరించడం.
- అత్యయిక పరిస్థితుల సమయంలో సభా కాల పరిమితిని ఏడాదికి మించకుండా పార్లమెంటు చట్టం ద్వారా వీలు కల్పించే ఆర్టికల్ 83(2)ని సవరణ చేయడం.
- రాష్ట్రపతికి లోక్‌సభను రద్దు చేసే అధికారాలిచ్చే ఆర్టికల్ 85 (2) (బి)ని కూడా సవరణ చేయాల్సిన అసవరం ఉంది.
- రాష్ట్ర అసెంబ్లీల రద్దు అధికారం గవర్నర్‌కు దాఖలు పర్చే ఆర్టికల్ 174 ( 2) ( బి )కి సవరణలు.
- రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలనకు వీలు కల్పించే ఆర్టికల్ 356కి సవరణలు కూడా చేయాలి.
- ఎన్నికల కమిషన్‌కు సంబంధించిన ఆర్టికల్ 324ను సవరించాల్సి ఉంటుంది.

ఈ రాజ్యాంగ సవరణలను పార్లమెంటులో 2/3 మెజారిటీతో ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ప్రస్తుతం లోక్‌సభలో ఎన్డీఏకు 293 ఎంపీలు ఉన్నారు. జమిలి ఆమోదానికి 362 మంది మద్దతు అవసరం.. అలాగే, రాజ్యసభలో ఎన్డీయేకు 121 బలం ఉంది.. జమిలి ఆమోదానికి 164 మంది ఎంపీల సపోర్ట్ కావాల్సి ఉంటుంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యమే కాకుండా సమాఖ్య వ్యవస్థ కలిగి ఉంటడంతో దేశంలోని సగం రాష్ట్రాల అసెంబ్లీలు జమిలి ఎన్నికలకు ఒప్పకోవాల్సి ఉంటుంది. దాదాపు 14 రాష్ట్రాలకు పైగా జమిలికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పాడింది. ప్రస్తుతం బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ సొంతంగా 20 రాష్ట్రాల్లో అధికారంలో ఉండగా.. అందులో బీజేపీ సొంతంగా 13 రాష్ట్రాల్లో అధికారంలో కొనసాగుతుంది. మరోవైపు మోడీ సర్కార్ వచ్చే ఎన్నికల్లో ఒకేసారి మహిళా రిజర్వేషన్లు, లోక్‌సభ సీట్ల పెంపుతో పాటు జమిలి ఎన్నికల విధానాన్ని అమలు చేసే యోచనలో ఉందని సమాచారం. ఇవన్నీ ఎన్డీయే ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందనే దానిపై ఆసక్తి నెలకొంది.



### భారీ ఖర్చు

దేశవ్యాప్తంగా ప్రతి ఏటా ఎక్కడో ఒక చోట ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయి. వీటి ప్రభావం దేశ పురోగతిపై పడుతోంది. దీని నుంచి బయటపడాలంటే ఒకే దేశం ఒకే ఎన్నిక విధానమే శరణ్యమన్న ప్రధాని అభిప్రాయం వాస్తవమే అయినా, అమలులో ఎంతవరకూ సాధ్యమవుతుందన్నదే వెయ్యి డాలర్ల ప్రశ్న. పదే పదే ఎన్నికలు నిర్వహించడం వల్ల నిర్వహణ వ్యయం తడిసి మోపెడవుతోంది. ఉదాహరణకు 2009 లోక్‌సభ ఎన్నికలకు 1115 కోట్లు, 2014లో 3870 కోట్లు ఖర్చు కాగా 2019లో ఈ ఖర్చు పది వేల కోట్ల రూపాయలకు పెరిగినట్లు అంచనా. ఇక శాసనసభ ఎన్నికల నిర్వహణను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఒక్కొక్క రాష్ట్రానికి రూ. 250 కోట్లు ఖర్చవుతుందనుకుంటే, మొత్తం 28 రాష్ట్రాలకు ఎంత అవుతుందో లెక్క కడితే గుండెలు బేజారవకమానదు. కేవలం ఖర్చు మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా ఏడాది పొడుగునా ఎక్కడో ఒక చోట ఎన్నికలు జరుగుతూనే ఉండటం వల్ల ఎన్నికల కోడ్ కారణంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుకు విఘాతం కలుగుతోందన్న వాదనను కూడా తోసిపుచ్చలేం. జమిలి ఎన్నికల వల్ల ఓటర్లకు కూడా సౌకర్యవంతంగా ఉంటుంది. దీనివల్ల పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉంటుంది





# రోహిత్ శర్మ అధిక బరువు ఉన్నాడు.. ఫ్లాట్ వికెట్‌పైనే ఆడుతాడు

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ డారిల్ కల్లినన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మ ఫిట్‌గా లేడని, అధిక బరువుతో ఉన్నాడని విమర్శించాడు. టెస్ట్ క్రికెట్ ఆడే సామర్థ్యం హిట్ మ్యాన్‌కు లేదని అభిప్రాయపడ్డాడు. అంతేకాకుండా రోహిత్ శర్మ ఫ్లాట్ వికెట్‌పై మాత్రమే ఆడగలడని, బౌన్స్‌ను ఆడలేడని తెలిపాడు. ప్రస్తుతం రోహిత్ శర్మ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్‌లో దారుణంగా విఫలమైన రోహిత్.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోనూ అదే వైఫల్యాన్ని కొనసాగిస్తున్నాడు. వ్యక్తిగత కారణాలతో పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌కు దూరమైన రోహిత్.. అడిలైడ్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. ఈ పింక్ బాల్ మ్యాచ్‌లో రోహిత్ రెండు ఇన్నింగ్స్‌ల్లో సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. ఈ క్రమంలోనే రోహిత్ శర్మపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఓ స్పోర్ట్స్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రోహిత్ శర్మపై డారిల్ కల్లినన్ అనుచిత వ్యాఖ్యలు చేశాడు. 'ఒకసారి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీని గమనిస్తే ఇద్దరి మధ్య ఉన్న ఫిజికల్ కండిషన్ ఏంటో అర్థమవుతోంది. రోహిత్ శర్మ అధిక బరువుతో ఉన్నాడు. అతను ఏ మాత్రం లాంగ్ టర్మ్ క్రికెటర్ కాదు. నాలుగు, ఐదు రోజుల టెస్ట్ సిరీస్ ఆడేందుకు రోహిత్ సరైన ఫిజికల్ కండిషన్‌తో లేడు. భారత కండిషన్స్‌తో పాటు ఫ్లాట్ వికెట్స్ మాత్రమే రోహిత్ ఆడగలడు. బౌన్స్‌ను సమర్థవంతంగా ఎదుర్కోలేడు.'అని డారిల్ కల్లినన్ చెప్పుకొచ్చాడు.





# ఆస్ట్రేలియాతో అమీతుమీ

## టీమిండియా ఓపెనర్‌గా రోహిత్

ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా కీలక పోరుకు సిద్ధమైంది. గబ్బా వేదికగా శనివారం నుంచి ప్రారంభం కానున్న మూడో టెస్ట్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనుంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో సమష్టిగా రాణించి 295 పరుగుల భారీ తేడాతో గెలిచిన టీమిండియా.. అడిలైడ్ వేదికగా జరిగిన పింక్ బాల్ టెస్ట్‌లో మాత్రం 10 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. దాంతో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. ఈ నేపథ్యంలోనే గబ్బా వేదికగా జరిగే మూడో టెస్ట్ ఇరు జట్లకు కీలకమైంది. ఈ సిరీస్‌పై పట్టు బిగించాలంటే ఈ మ్యాచ్ గెలవడం టీమిండియాకు అత్యవసరం. ఈ క్రమంలోనే మూడో టెస్ట్ గెలవడానికి కావాల్సిన వ్యూహాలను టీమిండియా మేనేజ్‌మెంట్ రెడీ చేస్తోంది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను ఓపెనర్‌గానే ఆడించాలని టీమ్‌మేనేజ్‌మెంట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

వ్యక్తిగత కారణాలతో తొలి టెస్ట్‌కు దూరమైన రోహిత్ శర్మ.. రెండో టెస్ట్‌తో రీ ఎంట్రీ ఇచ్చాడు. కానీ ఓపెనర్‌గా కాకుండా మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేశాడు. తొలి టెస్ట్‌లో కేఎల్ రాహుల్ అద్భుతంగా బ్యాటింగ్ చేయడంతో రోహిత్‌ను మిడిలార్డర్‌లో ఆడించారు. కానీ రెండు ఇన్నింగ్స్‌ల్లో హిట్ మ్యాన్ సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. మరోవైపు రాహుల్ సైతం ఆశించిన రీతిలో రాణించలేకపోయాడు. దాంతో రోహిత్ శర్మను ఓపెనర్‌గానే కొనసాగించాలని టీమ్‌మేనేజ్‌మెంట్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. గురువారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో రోహిత్ శర్మ బ్యాటింగ్ చూస్తే ఈ విషయం అర్థమైంది. ఈ నెట్ సెషన్‌లో రోహిత్ కొత్త బంతితోనే ప్రాక్టీస్ చేశాడు.


జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్ బౌలింగ్‌లో కొత్త బంతిని ఎదుర్కొన్నాడు. ఇన్ స్వింగ్, ఔట్ స్వింగ్‌తో పాటు బౌన్సర్లను ప్రాక్టీస్ చేశాడు. స్టంప్ లైన్ డెలివరీలను కూడా ఆడాడు. ప్రస్తుతం రోహిత్ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. గత 12 టెస్ట్ ఇన్నింగ్స్‌ల్లో రోహిత్ రెండు సార్లు మాత్రమే 20 ప్లస్ రన్స్ చేశాడు. ఇందులో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ ఉండగా.. 8 సింగిల్ డిజిట్ స్కోర్లు ఉన్నాయి. రోహిత్ శర్మ ఓపెనర్‌గా ఆడితే.. రాహుల్ మిడిలార్డర్‌లో ఆడనున్నాడు.



# చరిత్ర సృష్టించిన గుకేశ్



భారత యువ గ్రాండ్‌మాస్టర్ దొమ్మ రాజు గుకేశ్ చరిత్ర సృష్టించాడు. వరల్డ్ చెస్ ఛాంపియన్ టైటిల్ గెలుచుకున్నాడు. గురువారం జరిగిన చివరి రౌండ్‌లో 18 ఏళ్ల దొమ్మ రాజు గుకేశ్.. డిఫెండింగ్ ఛాంపియన్, చైనా స్టార్ డింగ్ లిరెన్‌ను ఓడించాడు. నువ్వా-నేనా అన్నట్లు సాగిన 14వ రౌండ్‌లో విజయం భారత చెస్ ప్లేయర్‌నే వరించింది. ఈ రౌండ్‌లో గుకేశ్ ఒక పాయింట్ సాధించి విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. చెస్ క్రీడ చరిత్రలోనే వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచిన అతి పిన్నవయస్కుడిగా దొమ్మరాజ్ గుకేశ్ సరికొత్త చరిత్రను లిఖించాడు. భారత చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ తర్వాత వరల్డ్ చెస్ ఛాంపియన్ గెలిచి రెండో ఇండియన్ ప్లేయర్‌గా గుకేశ్ నిలిచాడు. బుధవారమే తేలాల్సిన ఈ ఫలితం.. ప్రత్యర్థులిద్దరి హోరాహోరీ పోరుతో ఈ రోజుకు వాయిదా పడింది. సుమారు 5 గంటల పాటు సాగిన 13వ రౌండ్‌లో ప్రత్యర్థులిద్దరూ చెరో పాయింట్‌ను పంచుకున్నారు. విజయం కోసం గుకేశ్ గట్టిగానే ప్రయత్నించినా.. 32 ఏళ్ల లిరెన్ ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. దాంతో 68 ఎత్తుల తర్వాత ఇద్దరు ఆటగాళ్లు ఫలితం తేలకుండానే గేమ్ ముగించేందుకు అంగీకరించారు.



# వరల్డ్ రికార్డుపై కన్నేసిన కోహ్లీ..

## 147 ఏళ్ల క్రికెట్ చరిత్రలో.!

అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఘనంగా ఆరంభించిన భారత్ రెండో టెస్టులో నిరాశపర్చింది. అడిలైడ్ వేదికగా జరిగిన డే/నైట్ టెస్టులో అన్ని విభాగాల్లో విఫలమై పది వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. సిరీస్‌లో ఆధిక్యాన్ని 1-1తో సమం చేసుకుంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమిండియా సంపూర్ణ ఆధిపత్యం చెలాయించి 295 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో భారత్ మరో సమరానికి సిద్ధమైంది. బ్రిస్బేన్‌లోని గబ్బా వేదికగా శనివారం నుంచి మూడో టెస్టు ప్రారంభం కానుంది.

భారత కాలమాన ప్రకారం ఉదయం 5.50 గంటలకు మ్యాచ్ మొదలుకానుంది. కాగా, గబ్బా టెస్టులో టీమిండియా స్టార్ బ్యాటర్ అరుదైన ప్రపంచ రికార్డులపై కన్నేశాడు. మూడో టెస్టులో కోహ్లీ సెంచరీ చేస్తే.. ఆస్ట్రేలియాలోని ప్రధాన అయిదు వేదికల్లో శతకాలు బాదిన మూడో పర్యాటక జట్టు ఆటగాడిగా చరిత్రకెక్కుతాడు. 147 ఏళ్ల క్రికెట్ చరిత్రలో ఈ రికార్డును ఇప్పటివరకు ఇద్దరు మాత్రమే సాధించారు. భారత దిగ్గజ ప్లేయర్ సునీల్ గవాస్కర్, ఇంగ్లండ్ మాజీ ఆటగాడు అలెస్టర్ కుక్ ఈ ఘనత అందుకున్నారు. 1977లో గవాస్కర్ బ్రిస్బేన్, పెర్త్, మెల్‌బోర్న్‌లతో సెంచరీ సాధించాడు. 1985లో అడిలైడ్, సిడ్నీలో శతకం బాది కంగారూల గడ్డపై అయిదు ప్రధాన నగరాల్లో మూడంకెల స్కోరు అందుకున్న తొలి విజిటింగ్ బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు. కుక్ 2006లో పెర్త్, 2010-11లో బ్రిస్బేన్, అడిలైడ్, సిడ్నీలోనూ 2017లో మెల్‌బోర్న్‌లో శతకాలు సాధించాడు. కాగా, విరాట్ కోహ్లీ అడిలైడ్‌లో ఏకంగా మూడు సెంచరీలు బాదాడు. 2012, 2014, 2024లో శతకాలు సాధించాడు.

2018, 2024లో పెర్త్ వేదికలోనూ 2014లో మెల్‌బోర్న్‌లోనూ 2015లో సిడ్నీ వేదికగా మూడంకెల స్కోరు అందుకున్నాడు. బ్రిస్బేన్ వేదికగా ఒక్క మ్యాచ్ మాత్రమే ఆడిన కోహ్లీ 19, 1 పరుగులే చేశాడు. కాగా, బ్రిస్బేన్ వేదికగా జరగనున్న మూడో టెస్టులో కోహ్లీ సాధిస్తే అరుదైన జాబితాలో చోటు సంపాదిస్తాడు. కాగా, ఈ ఆస్ట్రేలియా పర్యటనలో కోహ్లీ మరో సెంచరీ చేస్తే పలు రికార్డులు బద్దలవుతాయి. ఓ జట్టుపై అత్యధిక సెంచరీలు చేసిన పర్యాటక బ్యాటర్‌గా కోహ్లీ రికార్డు సాధిస్తాడు. ప్రస్తుతం ఈ రికార్డు బ్రాడ్‌మన్ పేరిట ఉంది. ఇంగ్లండ్‌పై ఆయన 11 సెంచరీలు చేశాడు. రెండో స్థానంలో ఉన్న కోహ్లీ ఆస్ట్రేలియాపై 10 శతకాలు బాదాడు. తర్వాతి స్థానాల్లో జేబీ హాబ్స్ (9 సెంచరీలు- ఆస్ట్రేలియాపై), సచిన్ (9 సెంచరీలు- శ్రీలంక) ఉన్నారు.

# ఫ్యాబ్-4 కాదు..

# హ్యారీ బ్రూక్ అత్యుత్తమ ప్లేయర్



దశాబ్దానికిపైగా సత్తాచాటిన విరాట్ కోహ్లీ, కేన్ విలియమ్సన్, జో రూట్, స్టీవ్ స్మిత్‌లను క్రికెట్ ప్రపంచం ఫ్యాబ్-4గా పిలుస్తుంటుంది. అత్యుత్తమ క్రికెటర్ అనే ప్రశ్నకు ఈ నలుగురిలో ఒక్కరి పేరే అత్యధికంగా జవాబుగా వినిపిస్తుంటుంది. అంతటి రీతిలో క్రికెట్ క్షేత్రంలో ఈ యోధులు సత్తాచాటారు. అయితే ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ రికీ పాంటింగ్ అత్యుత్తమ క్రికెటర్ అంటూ కుర్రాడు పేరు చెప్పాడు. ప్రస్తుతం టెస్టుల్లో అత్యుత్తమ క్రికెటర్ ఇంగ్లండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్ అని పాంటింగ్ పేర్కొన్నాడు. ఫ్యాబ్-4 కాకుండా తొలిసారి కొత్త పేరు తెరపైకి వచ్చింది. 25 ఏళ్ల ఇటీవల బ్రూక్ ఇటీవల టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి ఎగబాకాడు. జులై నుంచి టెస్టుల్లో నంబర్ వన్ బ్యాటర్‌గా కొనసాగుతున్న జో రూట్‌ను అధిగమించి ఒక్క పాయింట్ ఆధిక్యంతో బ్రూక్ అగ్రస్థానానికి చేరాడు. "ప్రస్తుత టెస్టు బ్యాటర్లలో హ్యారీ బ్రూక్ అత్యుత్తమ ప్లేయర్‌గా భావిస్తున్నా. అతను చక్కని ఇన్నింగ్స్‌లు ఆడుతున్నాడు. సొంతగడ్డతో పాటు విదేశాల్లో గొప్ప ప్రదర్శన చేస్తున్నాడు. అతను సాధించిన ఎనిమిది-తొమ్మిది సెంచరీల్లో విదేశాల్లో ఏడు శతకాలు విదేశాల్లోనే బాదడం విశేషం. అతను పరుగులు సాధించే విధానం, క్లాస్‌ను ఎంతో ఆస్వాదిస్తున్నాను. జనరేషనల్ ప్లేయర్ అయిన అతన్ని గత ఐపీఎల్ వేలంలో దక్కించుకున్నాను. ప్రస్తుత టెస్టు ఫార్మాట్‌లో సత్తాచాటుతున్న బ్రూక్ అన్ని ఫార్మాట్లలోనూ అదరగొట్టగలడు" అని రికీ పాంటింగ్ అన్నాడు. గత కొంతకాలంగా అద్భుత ఫామ్ కొనసాగిస్తున్న హ్యారీ బ్రూక్ శతకాలు సాధిస్తున్నాడు. 23 టెస్టులు ఆడిన బ్రూక్ 61.62 సగటుతో 2280 పరుగులు చేశాడు. ఎనిమిది సెంచరీలు, 10 హాఫ్ సెంచరీలు సాధించాడు. ఓ డబుల్ సెంచరీ కూడా బాదాడు. ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్ల నుంచి బ్రూక్ ప్రశంసలు అందుకుంటున్నాడు. గత ఐపీఎల్ వేలంలో బ్రూక్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ సొంతం చేసుకుంది. అప్పటి ఢిల్లీ కోచ్‌గా పాంటింగ్ ఉన్న సంగతి తెలిసిందే.

# కోహ్లీ.. సచిన్‌లా ఆలోచించు

● డబుల్ సెంచరీ గ్యారెంటీ: సునీల్ గవాస్కర్

అయిదు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా భారత్ మరో సమరానికి సిద్ధమైంది. బ్రిస్బేన్‌లోని గబ్బా వేదికగా శనివారం నుంచి మూడో టెస్టు ప్రారంభం కానుంది. భారత కాలమాన ప్రకారం ఉదయం 5.50 గంటలకు మ్యాచ్ మొదలుకానుంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమిండియా సంపూర్ణ ఆధిపత్యం చెలాయించిన విషయం తెలిసిందే. 295 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. కానీ అడిలైడ్ వేదికగా జరిగిన డే/నైట్ టెస్టులో ఘోర పరాజయాన్ని చవిచూసింది. అన్ని విభాగాల్లో విఫలమై పది వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. సిరీస్‌లో ఆధిక్యాన్ని 1-1తో సమం చేసుకుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో నిలవాలంటే బోర్డర్ గవాస్కర్ సిరీస్‌ను భారత్ తప్పనిసరిగా గెలవాలి. ఈ క్రమంలో గబ్బా టెస్టుపై అంచనాలు భారీగా పెరిగాయి. అయితే అందరి చూపు విరాట్ కోహ్లీపైనే ఉంది. తొలి టెస్టులో అజేయ సెంచరీ బాదిన కోహ్లీ రెండో టెస్టులో 7, 11 పరుగులకే పరిమితమయ్యాడు. తన బలహీనతతో కోహ్లీ మరోసారి పెవిలియన్‌కు చేరాడు. ఆఫ్ స్టంప్ అవతల వస్తున్న బంతుల్ని వెంటాడుతూ వికెట్‌ను చేజార్చుకుంటున్నాడు. అయితే ఈ క్రమంలో కోహ్లీకి దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ కీలక సూచనలు చేశాడు. క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ తరహాలో ఆడి బలహీనతను కోహ్లీ అధిగమించాలని చెప్పాడు. సచిన్ కూడా ఇలాంటి పరిస్థితే ఎదుర్కొన్న సందర్భంలో, ఆఫ్ సైడ్ ఒక్క షాట్ కూడా ఆడకుండా ఆస్ట్రేలియాలో డబుల్ సెంచరీ సాధించాడని గవాస్కర్ గుర్తు చేశాడు. "సిడ్నీ టెస్టులో సచిన్ టెండూల్కర్ చేసినట్లుగా ఆడాలి. ఆ మ్యాచ్‌కు ముందు మూడు టెస్టుల్లో సచిన్ ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ బంతులకు ఔటయ్యాడు. కవర్స్, స్లిప్స్‌లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. కానీ ఆ తర్వాత సిడ్నీ మ్యాచ్‌లో సచిన్ ఒక్క కవర్ డ్రైవ్ షాట్ కూడా ఆడలేదు. నేరుగా ఆడుతూ దాదాపు 250 పరుగులు సాధించాడు. కవర్ డ్రైవ్ ఆడకుండా నియంత్రించుకుంటూ స్కోరు చేశాడు. ఈ తరహాలోనే కోహ్లీ కూడా చేస్తే సచిన్ డబుల్ సెంచరీ చేసినట్లుగా రాణించగలడు" అని సునీల్ గవాస్కర్ పేర్కొన్నాడు.





# టీమిండియాకు గుడ్ న్యూస్

అయిదు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా భారత్ మరో సమరానికి సిద్ధమైంది. బ్రిస్బేన్‌లోని గబ్బా వేదికగా శనివారం నుంచి మూడో టెస్టు ప్రారంభం కానుంది. భారత కాలమాన ప్రకారం ఉదయం 5.50 గంటలకు మ్యాచ్ మొదలుకానుంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమిండియా సంపూర్ణ ఆధిపత్యం చెలాయించిన విషయం తెలిసిందే. 295 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. కానీ అడిలైడ్ వేదికగా జరిగిన డే/నైట్ టెస్టులో ఘోర పరాజయాన్ని చవిచూసింది. అన్ని విభాగాల్లో విఫలమై పది వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. సిరీస్‌లో ఆధిక్యాన్ని 1-1తో సమం చేసుకుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో నిలవాలంటే బోర్డర్ గవాస్కర్ సిరీస్‌ను భారత్ తప్పనిసరిగా గెలవాలి. అయితే స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్‌తో లేడని ఆరోపణలు వచ్చాయి. బుమ్రా గాయాన్ని టీమిండియా మేనేజ్మెంట్ దాచిపెడుతుందని ఆస్ట్రేలియా మాజీ ఫాస్ట్ బౌలర్ డామియన్ ఫ్లెమింగ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. అడిలైడ్ టెస్టులో తొలి ఇన్నింగ్స్ ముగిసిన అనంతరం బుమ్రా మైదానంలో ఇబ్బంది పడుతూ కనిపించాడు. ఫిజియో అతనికి చికిత్స చేశాడు. అయితే అది తిమ్మిరి మాత్రమే అని, సమస్య ఏమీ లేదని బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్ వివరించాడు. కానీ డామియన్ ఫ్లెమింగ్ మోర్కెల్ వివరణతో ఏకీభవించలేదు. బుమ్రా పరిస్థితిపై తీవ్రమైన అనుమానాలు ఉన్నాయన్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో వేసిన ఓవర్‌లో కాస్త వేగం తగ్గిందని, గాయం గురించి భారత మేనేజ్మెంట్ రహస్యంగా ఉంచుతుందని తెలిపింది. ఈ ఆరోపణలకు తోడుగా మంగళవారం బుమ్రా ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనకపోవడంతో టీమిండియా అభిమానుల్లో ఆందోళన పెరిగింది. అయితే గురువారం బుమ్రా తిరిగి ప్రాక్టీస్ మొదలుపెట్టాడు. అయితే సాధనలో వేగంగా బంతులు సంధించలేదు. ఆఫ్ బ్రేక్ బౌలింగ్ చేశాడు.

# ఆర్‌సీబీలోకి పృథ్వీ షా?



ఐపీఎల్ 2025 మెగా వేలంలో అన్‌సోల్డ్‌గా నిలిచిన టీమిండియా యువ ఓపెనర్ పృథ్వీ షాను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) కనికరించినట్లు తెలుస్తోంది. దేశవాళీ ప్రతిష్టాత్మక టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో పృథ్వీ షా మెరుగైన ప్రదర్శన చేయడంతో అతని కనీస రూ. 75 లక్షలకు ఆర్‌సీబీ తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో విదర్భతో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో పృథ్వీ షా (26 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 49) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. భారీ సిక్స్‌లతో విదర్భ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అజింక్య రహానే(45 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 84)తో కలిసి తొలి వికెట్‌కు 83 పరుగులు జోడించాడు. దాంతో ఈ మ్యాచ్‌లో ముంబై 6 వికెట్ల తేడాతో గెలిచి సెమీఫైనల్ చేరింది. ఈ ఇన్నింగ్స్‌తో పృథ్వీ షా పేరు మరోసారి వార్తల్లో నిలిచింది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో పృథ్వీ షా ఒక్క హాఫ్ సెంచరీ నమోదు చేయకపోయినా.. నిలకడగా బ్యాటింగ్ చేశాడు. 33, 0, 23, 40, 0, 34, 49 పరుగులతో రాణించాడు. ఈ క్రమంలోనే ఆర్‌సీబీ.. పృథ్వీ షాను తీసుకునేందుకు ఆసక్తి చూపించినట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో ఆర్‌సీబీ 22 మంది ఆటగాళ్లను మాత్రమే కొనుగోలు చేసింది. ఐపీఎల్ టీమ్స్.. గరిష్టంగా 25 ఆటగాళ్లను తీసుకోవచ్చు. ఇక ఆర్‌సీబీ పర్స్ వాల్యూలో సరిగ్గా రూ. 75 లక్షలే మిగిలి ఉన్నాయి. అంతేకాకుండా ఐపీఎల్ 2025 మెగా వేలం తర్వాత ఆర్‌సీబీ వద్ద మాత్రమే రూ. 75 లక్షల పర్స్ మనీ ఉంది. దాంతో పృథ్వీ షాను ఆర్‌సీబీ తీసుకుందనే వార్తలకు బలం చేకూరుతోంది. అయితే ఈ విషయంపై ఆర్‌సీబీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. పృథ్వీ షాను ఆర్‌సీబీ తీసుకుంటే ఆ జట్టుకు కలిసి రానుంది. ముఖ్యంగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలోని చిన్న బౌండరీలు పృథ్వీ షా హిట్టింగ్‌కు సరిగ్గా సరిపోతాయి.

పృథ్వీ షా, రహానే విధ్వంసం.. సెమీఫైనల్‌కు ముంబై!"పృథ్వీ షా, రహానే విధ్వంసం.. సెమీఫైనల్‌కు ముంబై!" నవంబర్‌లో సౌదీ అరేబియాలోని జడ్డా వేదికగా జరిగిన మెగా వేలంలో రూ. 75 లక్షల కనీస ధరతో పృథ్వీ షా అందుబాటులో ఉండగా.. అతన్ని తీసుకునేందుకు ఫ్రాంచైజీలు పెద్దగా ఆసక్తి చూపలేదు. ఒక్క టీమ్ కూడా పృథ్వీ షా కోసం బిడ్ వేయకపోవడంతో అన్‌సోల్డ్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. అధిక బరువు, ఫిట్‌నెస్ సమస్యలతో పాటు నిలకడలేమి ఆట, సరైన క్రమ శిక్షణ లేదనే కారణాలతో ఫ్రాంచైజీలు పృథ్వీ షాను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపలేదు. అండర్ 19 ప్రపంచకప్‌తో భారత్ క్రికెట్‌లోకి తారా జువ్వలా దూసుకొచ్చిన పృథ్వీ షా అంతే వేగంగా జట్టుకు దూరమయ్యాడు. భారత్ క్రికెట్‌ను ఏలాల్సినోడు ఐపీఎల్‌లో అన్‌సోల్డ్‌గా నిలవడం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. సెహ్వాగ్ తరహాలో ఫియర్‌లెస్ గేమ్ ఆడే పృథ్వీ షా .. మరో వినోద్ కాంబ్లీలా తయారయ్యాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. అతని సారథ్యంలో ఆడిన శుభ్‌మన్ గిల్ టీమిండియా కెప్టెన్సీ రేసులో ఉండగా.. అర్ష్‌దీప్ సింగ్ స్టార్ పేసర్ అయ్యాడు. అతనికి బౌలింగ్ చేయడం నా కల: ఆర్‌సీబీ యువ పేసర్"అతనికి బౌలింగ్ చేయడం నా కల: ఆర్‌సీబీ యువ పేసర్" రియాన్ పరాగ్, అభిషేక్ శర్మ అంతర్జాతీయ టీ20లు ఆడుతున్నారు. వీళ్లందరి కంటే ముందే భారత జట్టు తరఫున అవకాశాలు అందుకున్న పృథ్వీ షా మాత్రం అన్‌సోల్డ్‌గా నిలిచిపోయాడు.

# హర్షిత్ రాణాపై వేటు?

● మూడో పేసర్‌గా ఆకాశ్ దీప్‌కు చోటు?



ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగే మూడో టెస్ట్‌కు టీమిండియా యువ పేసర్ హర్షిత్ రాణా దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అతని విషయంలో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. హర్షిత్ రాణాపై వేటు వేసి ఆకాశ్ దీప్‌కు అవకాశం ఇవ్వాలనే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ సిరీస్‌లో ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలిచి 1-1తో సమంగా నిలిచాయి. దాంతో గబ్బా వేదికగా శనివారం నుంచి ప్రారంభమయ్యే మూడో టెస్ట్ కీలకంగా మారింది. ఈ మ్యాచ్ గెలిచిన జట్టుకు సిరీస్‌పై పట్టు చిక్కనుంది. దాంతో విజయమే లక్ష్యంగా ఇరు జట్లు వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో మెరుగ్గా రాణించిన హర్షిత్ రాణా.. పింక్ బాల్‌తో మాత్రం తేలిపోయాడు. పేలవ బౌలింగ్‌తో జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్‌లపై అనవసర ఒత్తిడిని తెచ్చాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 16 ఓవర్లు వేసిన హర్షిత్ రాణా 86 పరుగులిచ్చుకున్నాడు. వన్డే తరహా గణంకాలను టెస్ట్‌ల్లో నమోదు చేసి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు. పింక్ బాల్‌తో ఆడిన అనుభవం లేకపోవడంతోనే హర్షిత్ రాణా ఈ మ్యాచ్‌లో విఫలమయ్యాడు. ఈ క్రమంలోనే హర్షిత్ రాణాపై వేటు వేసి ఆకాశ్ దీప్‌ను తీసుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. టీమిండియా మేనేజ్‌మెంట్ కూడా ఆ దిశగా ఆలోచిస్తున్నట్లు అర్థమవుతోంది. గురువారం జరిగిన నెట్ సెషన్‌లో ఆకాశ్ దీప్ బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్ చేశాడు. దాంతో మూడో టెస్ట్‌లో అతను ఆడటం అతను ఖాయమని అర్థమవుతోంది. బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానం పిచ్ పేస్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. కొత్త బంతితో స్వింగ్ లభిస్తోంది. న్యూ బాల్‌తో స్వింగ్ చేయడంలో ఆకాశ్ దీప్ స్పెషలిస్ట్. ఆకాశ్ దీప్‌కు కొత్త బంతిని అందిస్తే.. సిరాజ్‌తో మిడిల్ ఓవర్లు వేయించేందుకు ఆస్కారం లభిస్తోంది.

# సూర్య సినిమా

## ఉపేంద్రను ప్రశంసించిన అమీర్‌ఖాన్

సూపర్ ఉపేంద్ర మచ్- ఎవైటెడ్ ఫ్యూచరిస్టిక్ ఎక్స్‌ట్రావగంజాUI ది మూవీతో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సెన్సేషనల్ ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేసిన ఈ చిత్రం, యు సర్టిఫికేట్ అందుకుని డిసెంబర్ 20 న విడుదల కావడానికి రెడీ అయ్యింది. UI The Movie కేవలం కన్నడ, తెలుగు సినీ వర్గాల్లోనే కాదు దేశమంతాట బజ్ క్రియేట్ చేస్తోంది. బాలీవుడ్ సూపర్‌స్టార్ అమీర్ ఖాన్ ఈ సినిమా ట్రైలర్‌ని చూసి ప్రశంసల జల్లు కురిపించారు. "నేను ఉపేంద్ర గారికి వీరాభిమానిని, UI ది మూవీ ట్రైలర్ నన్ను మెస్మరైజ్ చేసింది. సినిమా 20న విడుదలవుతోంది. ట్రైలర్ మనసును హత్తుకునేలా ఉంది. ఉపేంద్ర గారు అద్భుతంగా చేశారు. ఇది భారీ హిట్ అవుతుంది. హిందీ ప్రేక్షకులు కూడా ఆదరిస్తారు. ట్రైలర్ చూడగానే షాక్ అయ్యాను. సినిమా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను." అన్నారు అమీర్ ఖాన్. అమీర్ మాటలు ఫిల్మ్ మేకర్ గా ఉపేంద్ర అసాధారణ ప్రతిభకు నిదర్శనం మాత్రమే కాకుండా సినిమాను మరింత ఎత్తుకు తీసుకెళ్ళాయి.



## సితార కాంపౌండ్‌లో రవితేజ కూతురు



సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వాలంటే టాలెంట్ మాత్రమే కాదు, అనుభవం కూడా అవసరం. ప్రత్యేకించి, స్టార్ వారసులు తమ సొంత శైలిని రూపొందించుకోవాలంటే ముందుగా క్రాఫ్ట్‌పై అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఈ నేపథ్యంలో రవితేజ కూతురు మోక్షధ సైతం తన సినీ ప్రస్థానాన్ని సుస్థిరం చేసుకునేందుకు సిద్ధమవుతోంది. ఆమె నటనకు బదులుగా దర్శకత్వ శాఖపై ఆసక్తి చూపుతూ, ప్రస్తుతం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణంలో ఉన్న ఓ సినిమాలో సహాయ దర్శకురాలిగా పని చేస్తోందట. మోక్షధ ఈ దిశగా వేస్తున్న అడుగులు పరిశ్రమలో అందరిని ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం టాలీవు డ్‌లో, కొత్త తరానికి చెందిన వారసులు డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తూ తమకు అవసరమైన అనుభవాన్ని సంపాదించుకుంటున్నారు. ఇదే తరహాలో మోక్షధ కూడా పని చేస్తుండటంతో, ఆమెలోని ఆర్టిస్టిక్ సైడ్ మరింత బయటపడు తుందని భావిస్తున్నారు. నటనలో కాకుండా, తెర వెనుక ఓ విజయవంతమైన డైరెక్టర్‌గా ఎదగాలనే ఆమె ఆలోచన ప్రత్యేకం. ఇక రవితేజ తన పిల్ల లకు నేర్పిన గుణం స్పష్టంగా కనిపిస్తోంది. టాలీవుడ్ స్టార్ పిల్లలలో ఎక్కువగా విదేశాల్లో కోర్సులు చేసి వచ్చి డైరెక్షన్‌లో అడుగుపెడుతున్న పరిస్థితి ఉంది. కానీ రవితేజ పిల్లలు ఇండస్ట్రీలోనే మెళకు వలు నేర్చుకుంటూ, నేరుగా అనుభవం పొందుతున్నారు. మోక్షధకు ఇది కేవలం డైరెక్షన్ మాత్రమే కాదు, సినిమాకు సంబంధించిన అన్ని క్రాఫ్ట్స్‌పై అవగాహన పెంచుకునే అవకాశం. ఇక ఆమె సోదరుడు మహాధన్ కూడా ఈ దిశలో ముందుకు సాగుతున్నట్లు సమాచారం. మహాధన్ నటనతో పాటు డైరెక్షన్‌లో కూడా శిక్షణ తీసుకుంటున్నాడట. రాజా ది గ్రేట్‌లో చిన్నప్పటి రవితేజగా మహాధన్ నటించిన విషయం తెలిసిందే. ఇక టాలీవుడ్‌లో ఇప్పటికే చాలామంది యువ నటులు డైరెక్ట్‌గా కెమెరా ముందుకు రాకముందే సీనియర్ దర్శకుల వద్ద శిక్షణ పొందారు.

## 'దండోరా' మూవీ

నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం 'కలర్ ఫోటో'..బ్లాక్‌బస్టర్ మూవీ 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని మరో సినిమాకు శ్రీకారం చుట్టారు. ఈ నిర్మాణ సంస్థలో 'దండోరా' సినిమా రూపొందనుంది. మురళీ కాంత్ దర్శకత్వంలో తెరకెక్కబో తున్న ఈ మూవీ ఫిల్మ్ నగర్‌లోని రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలను లాంఛ నంగా పూర్తి చేసుకుంది. ఈ



కార్యక్రమానికి సినీ పరిశ్రమకు చెందిన పలువురు సెలబ్రిటీలు హాజరై చిత్ర యూనిట్‌ను ప్రత్యేకంగా అభినం దించారు. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత సాహు గారపాటి క్లాప్ కొట్టగా.. బేబీ నిర్మాత ఎస్ కే ఎన్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా.. యంగ్ సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ సూర్యదేవర నాగవంశీ గౌరవ దర్శకత్వం వహించారు.

తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో 'దండోరా' సినిమాను రూపొందించనున్నారు. మన పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమా తెరకెక్కనుంది. విలక్షణ నటుడు శివాజీతో పాటు నవదీప్, రాహుల్ రామకృష్ణ, రవికృష్ణ, మనీక చిక్కాల, అనూష తదితరులు ప్రధాన పాత్రలతో మెప్పించనున్నారు.

ప్రముఖ సంగీత దర్శకుడు మార్క్ కె.రాబిన్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు.

## మీ సినిమా అనుకుని "ఫియర్"ని చూడండి

### - డైరెక్టర్ డా.హరిత గోగినేని

హీరోయిన్ వేదిక లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా "ఫియర్". ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్స్ డా. వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మిస్తున్నారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తు న్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా. హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్ లో కనిపించనున్నారు. "ఫియర్" సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్‌లో 70కి పైగా అవార్డులను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్




చేసింది. ఈ సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "ఫియర్" మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డా. హరిత గోగినేని మాట్లాడుతూ - "ఫియర్" స్క్రీన్ ప్లే ఓరియెంటెడ్ మూవీ. ఒక కాన్సెప్ట్‌తో వెళ్తుంది. సరికొత్త స్క్రీన్ ప్లే ఉంది కాబట్టే 70 ఇంటర్నేషనల్ అవార్డ్స్ వచ్చాయి. "ఫియర్"లో వేదిక డ్యూయల్ రోల్ చేసిందనే విషయాన్ని ఈ ఈవెంట్‌లో రివీల్ చేస్తున్నాం. మా సినిమాకు యూఏ సర్టిఫికేషన్ వచ్చింది. ఫీమేల్ డైరెక్టర్స్ మనకు చాలా తక్కువ. మీ ఇంట్లో అమ్మాయి తీసిన సినిమా అనుకుని "ఫియర్" చూడండి అన్నారు.

## విజయ సేతుపతి, వెట్రీమారన్‌ల 'విడుదల-2'

### : నిర్మాత చింతపల్లి రామారావు

విజయ్ సేతుపతి, వెట్రీమారన్ కలయికలో రూపొందిన 'విడుదల -1' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్‌గా విజయ్‌సేతుపతి, వెట్రీమారన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'విడుదల-2'. డిసెంబరు 20న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.. ప్రముఖ నిర్మాత , శ్రీ వేధాక్షర మూవీస్ అధినేత చింతపల్లి రామారావు. ఈ చిత్ర తెలుగు హక్కులను దక్కించుకున్నారు. ఈ చిత్రం తెలుగు ట్రైలర్‌ను కథానాయకుడు విజయ్ సేతుపతి ఇటీవల చెన్నయ్‌లో విడుదల చేసిన సంగతి తెలిసిందే. కాగా బుధవారం ఈ చిత్రం విశేషాలను తెలియజేయడానికి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు నిర్మాత. ఈ సందర్భంగా నిర్మాత చింతపల్లి రామారావు మాట్లాడుతూ " ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రం పాటలకు, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. ట్రయిలర్‌తో పాటు పాటల్లో కూడా మంచి టెంపో ఉంది. ఈ చిత్ర కథాంశాన్ని చెప్పాలంటే.. " పరిపాలకుల అహంకారా నికి అణచివేయబడిన సామాన్యుల నుంచి ఉద్భవించిన ఒక అసామాన్యుడి వీర విప్లవ గాథే 'విడుదల-2'. ఈ చిత్రం తమిళ చిత్రం కాదు. తెలుగు రాష్ట్రాల్లోని సమస్యలు, ఇక్కడ జరిగిన సంఘటనలు ఆధారంగా తీసిన చిత్రమిది. ఈ చిత్రంలో పెరుమాళ్ పాత్రకు సేతుపతి నూటికి నూరు శాతం సరిపోయాడు. నక్సలైట్ పాత్రలో విజయ్ సేతుపతి నటన, పాత్రలోని ఎమోషన్ ఆయన పండించిన విధానం అద్భుతం. నటుడిగా విజయ్ సేతుపతి ప్రేక్షకుల్లో ఎంతో మంచి గుర్తింపు ఉంది. ఈ చిత్రం ఆయన పేరు మరింత పెరుగుతుంది. ఏడు సార్లు నేషనల్ అవార్డు అందుకున్న వెట్రీమారన్ దర్శకత్వ ప్రతిభ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.



## నిఖిల్ 'స్వయంభూ'లో సుందర వల్లి

నిఖిల్ మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ 'స్వయంభూ'. ట్యాలెంటెడ్ భరత్ కృష్ణమాచారి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నిఖిల్ 20వ మైల్ స్టోన్ మూవీగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో లెజండరీ వారియర్ గా కనిపించనున్నారు. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌పై భువన్, శ్రీకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హై బడ్జెట్, ఫస్ట్-క్లాస్ టెక్నికల్ స్టాండర్డ్స్‌తో భారీ కాన్వాస్‌పై పీరియాడిక్ వార్ బ్యాక్‌డ్రాప్ లో రూపొందుతున్న ఈ మూవీలో నిఖిల్ సరసన సంయుక్త, నభా నటేష్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. తాజాగా నభా నటేష్ కు బర్త్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె క్యారెక్టర్‌ని సుందర వల్లిగా పరిచయం చేస్తూ న్యూ పోస్టర్ ని రిలీజ్ చేశారు మేకర్స్. నభా నటేష్ న్యూ పోస్టర్ లో రాయల్ ట్రెడిషనల్ లుక్‌లో బ్యూటీఫుల్‌గా కనిపించారు. సుందర వల్లి పాత్రలో సాఫ్ట్ అండ్ ఛార్మింగ్ స్టైల్ తో ఆకట్టుకున్నారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.



## 'వారధి' కి సెన్సార్ పూర్తి

తెలుగు తెరపైకి మరో యూత్ ఫుల్ లవ్ స్టోరీ రాబోతుంది. రాధాకృష్ణ ఆర్ట్స్ బ్యానర్ పై, పెయ్యాల భారతి, ఎం.డి. యూనస్ నిర్మాతలుగా, అనిల్ అర్కా - విహారికా చౌదరి హీరో హీరోయిన్లుగా, శ్రీ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన మూవీ 'వారధి'. తాజాగా ఈ మూవీ సెన్సార్ కార్యక్ర మాలు పూర్తి చేసుకుంది. సెన్సర్ సభ్యులు ఈ సిని మాకు యు/ఎ సర్టిఫికెట్ జారీ చేసి చిత్ర యూనిట్ ను అభినందించారు. ఈ సందర్భంగా దర్శకుడు శ్రీ కృష్ణ మాట్లాడుతూ, "ఈ కథ యూత్‌ను ఎట్రాక్ట్ లవ్, రొమాన్స్, థ్రిల్లర్ ఉండటంతో అందరిని ఆకట్టుకుంటుందని, ప్రేక్షకులందరికీ నచ్చే కథను అందించామనే నమ్మకం ఉందని తెలిపారు. ఈ చిత్రాన్ని త్వరలోనే విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ సినిమా సాంకేతిక నిపుణుల కృషి, కథా కథనాల ప్రత్యేకత, నటీనటుల అభి నయం చిత్రానికి ప్రధాన బలంగా నిలుస్తాయని చిత్ర యూనిట్ పేర్కొంది.




## స్టైలిష్ లుక్‌లో కిరణ్‌అబ్బవరం

ఈ దీపావళికి "క" సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం. పీరియాడిక్ థ్రిల్లర్ గా రూపొందిన ఈ సినిమా తెలుగు రాష్ట్రాలతో పాటు మలయాళంలోనూ మంచి వసూళ్లు సాధించింది. "క" సినిమా ఘనవిజయం ఇచ్చిన ఉత్సాహంలో ఆయన తన కొత్త సినిమాకు సిద్ధమవుతున్నారు. "కేఏ 10" వర్కింగ్ టైటిల్ పెట్టుకున్న ఈ సినిమా వివరాలు త్వరలో మేకర్స్ వెల్లడించనున్నారు. కిరణ్ అబ్బవరం తన కొత్త సినిమా కోసం స్టైలిష్ మేకోవర్ లోకి మారిపోయారు. ఆయన కొత్త లుక్స్ తో ఉన్న ఫొటోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ట్రిమ్ హెయిర్ కట్ తో కళ్లద్దాలు పెట్టుకున్న కిరణ్ అబ్బవరం కొత్తగా కనిపిస్తున్నారు.



## షికావత్‌సార్‌తో త్రిప్తి రొమాన్స్

ఫహాద్ ఫాజిల్ ఇప్పుడు పరిచయం అవసరం లేని పేరు. మాలీవుడ్ లో ఎంతో పెద్ద స్టార్ అయినా? తన స్టార్ డమ్ రెట్టింపు అవ్వడానికి కారణం మాత్రం టాలీవుడ్ అన్నది వాస్తవం. 'పుష్ప' సినిమాలోకి పహాద్ ఎంటర్ అయిన తర్వాత నటుడిగా ఫహాద్ కెరీర్ కొత్త టర్నింగ్ తీసుకున్న సంగతి తెలిసిందే. ఆయన మలయాళంలో నటించిన సినిమాలు సౌత్ లో అన్ని భాషల్లోనూ అనువాదం అవ్వడం మొదలైంది. అప్పటి వరకూ ఆయన సినిమాలు కేవలం మాలీవుడ్ కే పరిమితమయ్యేవి. కానీ నేడు దక్షిణాదిన అన్ని భాషల్లో రిలీజ్ అవుతున్నాయి. 'పుష్ప ది రైజ్' రిలీజ్ అయిన నాటి నుంచి ఇప్పటి వరకూ మూడు నాలుగు సినిమాలొచ్చాయి. వాటికి ఇక్కడా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక 'పుష్ప-2' విజయంతో అన్ని భాషల్లోనూ తిరుగు లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో ఫహాద్ పాజిల్ బాలీవుడ్ లోకి ఎంటర్ అవుతున్నాడు. ఇంతియాజ్ అలీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. 'ఇడియట్స్ ఆఫ్ ఇస్తాంబుల్' అనే టైటిల్ తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇందులో ఫహాద్ కి జోడీగా యానిమల్ బ్యూటీ త్రిప్తీ డిమ్రీని హీరోయిన్ గా ఎంపిక చేయడం విశేషం. ఇదొక రొమాంటిక్ కామెడీ చిత్రం. హీరో-హీరోయిన్ మధ్య కొన్ని ఇంటిమేట్ సన్నివశాలు ఉన్నాయని అంటున్నారు. ప్రస్తుతం సినిమాకి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించాలని సన్నాహాలు చేస్తున్నారు.





**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**